బీసీ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా అనురాధ

పటమట (విజయవాడ తూర్పు): తనను ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఎంపిక చేసి నియామక పత్రం అందించారని వాసిరెడ్డి అనురాధ తెలిపారు. విజయవాడ పటమట ఆర్టీసీ కాలనీలోని సంస్థ కార్యాలయంలో ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాదులోని బీసీ భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తనకు నియామక పత్రం అందించారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘం భవనం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. బీసీ మహిళలను సంఘటితం చేసి, వారి హక్కుల కోసం పోరాడతామని చెప్పారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేస్తామన్నారు. దిశా చట్టం చట్టబద్ధతకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు ద్వారా బీసీ మహిళలకు అందుతున్న లబ్ధిపై రాష్ట్రమంతటా పర్యటించి విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా అవకాశం ఇచ్చినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేములు బేబీ రాణికి ఈ సందర్భంగా అనురాధ కృతజ్ఞతలు తెలిపారు.



కృష్ణయ్య నుంచి నియామక పత్రం అందుకుంటున్న వాసిరెడ్డి అనురాధ

వీడిన గుర్తుతెలియని మృతదేహం మిస్టరీ

ఉంగుటూరు (గన్నవరం): గన్నవరం మండలం బల్లిపర్రు చెరువు గట్టు వద్ద పాతిపెట్టిన గుర్తు తెలియని మృతదేహం కేసులో మిస్టరీ వీడింది. పోలీసుల కథనం ప్రకారం.. గన్నవరం మండలం బల్లిపర్రు చెరువు గట్టు వద్ద పాతిపెట్టిన మృతదేహం శుక్రవారం వెలుగు చూసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఆత్కూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించారు. అన్ని పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసులపై ఆరా తీశారు. తోట్లవల్లూరు మండలం భద్రిరాజుపాలెంనకు చెందిన పుచ్చకాయల శ్రీనివాసరెడ్డి (45) ఈ నెల 20వ తేదీ నుంచి కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని గుర్తించారు. తోట్లవల్లూరు పోలీసుల ద్వారా శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను గన్నవరం ప్రభుత్వాస్పత్రికి పిలిపించారు. మార్చురీలో మృతదేహంపై ఉన్న దుస్తులను పరిశీలించిన కుటుంబ సభ్యులు మృతుడిని పుచ్చకాయల శ్రీనివాసరెడ్డిగా గుర్తించారు. శ్రీనివాసరెడ్డి గతంలో ఓ హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి విడుదల య్యాడు. వివాహేతర సంబంధాలు, పాత కక్షల నేపథ్యంలో అతడిని హత్య చేసి ఉంటారనే కోణంలో ఆత్కూరు పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.



శ్రీనివాసరెడ్డి (ఫైల్)

అధికారంలో ఉంటే బాబుకు ఎన్టీఆర్ గుర్తురారు

- అధికారం కోల్పోతేనే ఎన్టీఆర్ జపం
- హెల్త్ వర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం సముచిత నిర్ణయం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): అధికారంలో ఉన్నన్ని రోజులు ఎన్టీఆర్ పేరుతో ఒక పథకం కూడా అమలు చేయని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అధికారం కోల్పోయిన తరువాత రాజకీయ ప్రయోజనాల కోసమే ఎన్టీఆర్ జపం చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అయోధ్యనగర్‌లో నూతన యూపీహెచ్‌సీ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్టీఆర్‌కు అత్యంత మానసిక క్షోభ మిగిల్చిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబేనన్నారు. అలాగే ఆయనకు శత్రువు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబేనని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగానికి ఏమీ చేయని చంద్రబాబు ఈ రోజు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు కుర్చీ లాగేసినప్పుడు ఎన్టీ రామారావు కంట తడి పెడితే ఆయన కుటుంబసభ్యులు ఎవరూ మాట్లాడలేదని, ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎన్టీఆర్‌పై చెప్పులు విసిరితే.. ఆ సమయంలో కుటుంబసభ్యుల పౌరుషం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగం అభివృద్ధికి, ప్రజలకు ఎంతో సేవలు చేసిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలను దేశానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఇవి ఇప్పుడు దేశ వ్యాప్తంగా అమలవుతున్నాయని తెలిపారు. ఇలాంటి గొప్ప నాయకుడి సేవలు భావి తరాలకు గుర్తుండాలనే ఉద్దేశంతోనే హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. ఎన్టీఆర్ అంటే వైఎస్సార్ సీపీకి, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎంతో గౌరవం ఉందన్నారు. కాబట్టే విజయవాడ జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కలెక్టర్ ఢిల్లీరావు, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని, చిత్రంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కలెక్టర్ ఢిల్లీరావు

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): ఒంటరిగా నివసిస్తున్న వృద్ధుడు ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపాలెంగట్టురోడ్డులో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గొల్లపాలెం గట్టు రోడ్డులోని ఆర్‌సీఎం స్కూల్ వెనుక వీధిలోని ఓ ఇంట్లో మేడిది శామ్యూల్ (60) అద్దెకు ఉంటున్నాడు. అతను పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. మద్యం తాగే అలవాటు ఉన్న శామ్యూల్ పనిలేని సమయంలో ఇంట్లోనే ఉండేవాడు. ఈ నెల 22వ తేదీ ఉదయం పనికి వెళ్లిన శామ్యూల్ కొంత సమయం తర్వాత తిరిగి ఇంటికి వచ్చేశాడు. శనివారం ఉదయం శామ్యూల్ గది నుంచి దుర్వాసన రావడంతో పక్క పోర్షన్‌లో అద్దెకు ఉంటున్న శాంతి ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. చుట్టు పక్కల వారి సాయంతో శామ్యూల్ గది తలుపు తెరిచి చూడగా మంచంపై శామ్యూల్ నోటి నుంచి నురుగు, రక్తం వచ్చి చనిపోయి కనిపించాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 185

ఆదివారం 25-9-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'



సిరీస్ 'భాగ్య'ం ఎవరిదో!

నేడు హైదరాబాద్‌లో చివరి టి20 మ్యాచ్. ఆస్ట్రేలియాతో అమీతుమీకి భారత్ సిద్ధం. గెలిచిన జట్టు ఖాతాలో సిరీస్. రాత్రి 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌-1లో ప్రత్యక్ష ప్రసారం.

- IVలో

TATA TEA

Chakra Gold

కొండపల్లి బొమ్మలతో నవరాత్రి సంబరాలు చేస్తోంది



బొమ్మల కొలువుగా పిలువబడే కళాత్మకమైన బొమ్మలను ఏర్పాటు చేసే సంప్రదాయం లేకుండా నవరాత్రి సంబరాలు పూర్తి కావు. ప్రకాశవంతమైన రంగులతో తయారైన ఈ చెక్క బొమ్మలను మన కళాకారులు మన నిత్య జీవితంలో కనిపించే దృశ్యాలకు చేతులతో సజీవ రూపకల్పన చేసారు. అయితే, మన కళాకారులు ఆర్థికపరమైన ఒత్తిడి మరియు ప్లాస్టిక్ బొమ్మల ప్రాబల్యం కారణంగా తమ జీవనోపాధిని కోల్పోతుండటం వలన ఈ వైభవోపేతమైన కళారూపం క్రమేణా అంతరించిపోతోంది.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి మరియు మనకు గర్వకారణంగా నిలిచిన బొమ్మని నేడే కొనండి-కొండపల్లి బొమ్మలు.

మీరు చేసే ప్రతి కొనుగోలు కోసం, ఈ కళారూపానికి సహాయపడటానికి టాటా టీ చక్ర గోల్డ్ రూ. 100* తోడ్పడుతుంది.

*ఇది కేవలం బ్రాండ్ పేరు మాత్రమే మరియు తన నిజమైన స్వభావాన్ని చూపించదు. చిత్రాలు కేవలం ఉదాహరణ కోసం మాత్రమే. *నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి.



రెండు రజత పతకాలు నెగ్గిన ఆకుల శ్రీజ

జాతీయ క్రీడల టేబుల్ టెన్నిస్ (టీటీ) ఈవెంట్‌లో తెలంగాణ క్రీడాకారిణి, జాతీయ చాంపియన్ ఆకుల శ్రీజ మెరిసింది. గుజరాత్‌లోని సూరత్‌లో శనివారం టీటీ ఈవెంట్ ముగిసింది. ఈ పోటీల్లో శ్రీజ మహిళల సింగిల్స్‌లో రజతం... మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకే చెందిన స్నేహిత్‌తో కలిసి రజతం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో శ్రీజ–స్నేహిత్ (తెలంగాణ) ద్వయం 8–11, 5–11, 6–11తో మనుష్ ఉత్పల్ షా–కృత్విక సిన్హా రాయ్ (గుజరాత్) జోడీ చేతిలో ఓడిపోయింది. అనంతరం జరిగిన సింగిల్స్ ఫైనల్లో శ్రీజ 8–11, 7–11, 8–11, 14–12, 9–11తో సుతీర్థ ముఖర్జీ (బెంగాల్) చేతిలో ఓటమి పాలైంది. జాతీయ క్రీడలు అధికారికంగా ఈనెల 29 నుంచి మొదలుకానున్నాయి. అయితే ప్రపంచ టీటీ చాంపియన్‌షిప్‌లో భారత జట్లు పాల్గొనాల్సి ఉండటంతో ముందుగానే టీటీ ఈవెంట్‌ను నిర్వహించారు.

ఫైనల్లో అర్జున్



న్యూయార్క్: జూలియస్ బేర్ జనరేషన్ కప్ అంతర్జాతీయ ఆన్‌లైన్ ర్యాపిడ్ చెస్ టోర్నీలో భారత యువ తార, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ జోరు కొనసాగుతోంది. వరంగల్ జిల్లాకు చెందిన 19 ఏళ్ల అర్జున్ ఈ టోర్నీలో ఫైనల్లోకి దూసుకెళ్లాడు. లియెమ్ క్వాంగ్ లీ (వియత్నాం)తో జరిగిన సెమీఫైనల్లో అర్జున్ 4–2తో గెలిచాడు. నిర్ణీత నాలుగు గేమ్‌ల తర్వాత ఇద్దరూ 2–2తో సమంగా నిలువడంతో రెండు టైబ్రేక్ గేమ్‌లు నిర్వహించారు. రెండు టైబ్రేక్ గేముల్లో అర్జున్ విజయం సాధించాడు. టైటిల్ కోసం ప్రపంచ చాంపియన్, ప్రపంచ నంబర్‌వన్ కార్ల్‌సన్ (నార్వే)తో అర్జున్ తలపడతాడు. వీరిద్దరి మధ్య రెండు రోజులపాటు నాలుగు గేమ్‌లతో కూడిన రెండు ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి.

ఓటమి దిశగా సౌత్‌జోన్

కోయంబత్తూర్: వెస్ట్‌జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్‌జోన్ ఓటమి దిశగా సాగుతోంది. 529 పరుగుల భారీ విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన సౌత్‌జోన్ జట్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. నేడు చివరిరోజు సౌత్‌జోన్ గెలవాలంటే మరో 375 పరుగులు చేయాలి. వెస్ట్‌జోన్ నెగ్గాలంటే మరో నాలుగు వికెట్లు తీయాలి. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 376/3తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన వెస్ట్‌జోన్ 4 వికెట్లకు 585 పరుగులవద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ (265; 30 ఫోర్లు, 4 సిక్స్‌లు) తన ఓవర్‌నైట్ స్కోరుకు మరో 56 పరుగులు జోడించి అవుటయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ (127 నాటౌట్; 11 ఫోర్లు, 2 సిక్స్) సెంచరీతో చెలరేగగా... హెట్ పటేల్ (51 నాటౌట్; 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో రాణించాడు.

బంగ్లాదేశ్, ఐర్లాండ్ అర్హత

దుబాయ్: వచ్చే ఏడాది జరిగే మహిళల టి20 ప్రపంచకప్ క్రికెట్ టోర్నీకి బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు అర్హత పొందాయి. క్వాలిఫయింగ్ టోర్నీలో ఈ రెండు జట్లు ఫైనల్‌చేరి బెర్త్‌లు ఖరారు చేసుకున్నాయి. సెమీఫైనల్స్‌లో బంగ్లాదేశ్ 11 పరుగులతో థాయ్‌లాండ్‌పై, ఐర్లాండ్ 4 పరుగుల తేడాతో జింబాబ్వేపై నెగ్గాయి.

సిరీస్ 'భాగ్య'ం ఎవరిదో!

- నేడు హైదరాబాద్‌లో చివరి టి20
- ఆసీస్‌తో అమీతుమీకి భారత్ సిద్ధం
- భారీ స్కోర్లకు అవకాశం
- రాత్రి 7 నుంచి స్టార్ స్పోర్ట్స్–1లో ప్రత్యక్ష ప్రసారం

సాక్షి, హైదరాబాద్: అగ్రశ్రేణి జట్లు భారత్, ఆస్ట్రేలియా మధ్య టి20 సిరీస్ క్లైమాక్స్‌కు చేరింది. పరుగుల వరద పారిన తొలి పోరులో ఆసీస్ పైచేయి సాధించగా, ఎనిమిది ఓవర్ల తర్వాతి మ్యాచ్‌లో భారత్ ఫటాఫట్ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సొంతగడ్డపై మరో సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని భారత్ భావిస్తుండగా, టి20 వరల్డ్ కప్ ఆతిథ్య జట్టు సిరీస్ నెగ్గి స్వదేశం చేరాలని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం సమరం మరింత ఆసక్తికరంగా మారింది. భాగ్యనగరంలో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో చూడాలి. హైదరాబాద్ పిచ్ అన్ని విధాలా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది కాబట్టి పరుగుల వరద ఖాయం. 2019 డిసెంబర్ 6న రాజీవ్‌గాంధీ స్టేడియంలో భారత్, వెస్టిండీస్ మధ్య ఆఖరిసారిగా జరిగిన అంతర్జాతీయ టి20లో మొత్తం 416 పరుగులు నమోదయ్యాయి.

మళ్లీ భువనేశ్వర్...

ఎనిమిది ఓవర్లకే పరిమితమైన గత మ్యాచ్‌లో భారత్ పూర్తి బలాబలాలు పరీక్షించలేకపోయింది. బ్యాటింగ్‌ను పటిష్టం చేసేందుకు పేసర్ భువనేశ్వర్ స్థానంలో జట్టులోకి పంత్‌ను తీసుకున్నా అతనికి బ్యాటింగ్ అవకాశమే రాలేదు. అయితే గరిష్టంగా ఒక బౌలర్ రెండు ఓవర్లే వేయడంతో ఐదో బౌలర్ విషయంలో సమస్య రాలేదు. కానీ పూర్తి స్థాయి మ్యాచ్‌లో అలా సాధ్యం కాదు కాబట్టి భువనేశ్వర్ మళ్లీ జట్టులోకి రావడం ఖాయం. బుమ్రా తన స్థాయికి తగినట్లుగా అద్భుతంగా బౌలింగ్ చేయడం సానుకూలాంశం కాగా, మ్యాచ్ మ్యాచ్‌కూ మెరుగవుతున్న అక్షర్ పటేల్ మరో చక్కటి ప్రదర్శన కనబర్చాడు. అయితే వరల్డ్‌కప్‌కు ముందు హర్షల్ పటేల్, చహల్ బౌలింగ్ భారత్‌ను ఆందోళన పెడుతోంది. చహల్ వికెట్లు తీయలేకపోగా, హర్షల్ ధారాళంగా పరుగులిస్తున్నాడు. రెండు మ్యాచ్‌లలోనూ విఫలమైన హర్షల్‌కు మరో అవకాశం ఇస్తారా లేక దీపక్ చహర్‌తో ప్రయత్నిస్తారా చూడాలి. బ్యాటింగ్‌కు సంబంధించి భారత్ మెరుగైన స్థితిలో ఉంది. నాగపూర్‌లో రోహిత్ ఆడిన షాట్లు చూస్తే అతను ఎంత ప్రమాదకర బ్యాటరో తెలుస్తుంది. రాహుల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ రాణించడం కీలకం. హార్దిక్ బ్యాటింగ్ మెరుపులు తొలి టి20లో కనిపించగా... కార్తీక్ మరోసారి తన ఫినిషర్ పాత్రకు గత మ్యాచ్‌లో న్యాయం చేకూర్చాడు.

బౌలింగ్ సమస్యలు...

పలువురు అగ్రశ్రేణి ఆటగాళ్లు లేకుండానే భారత్‌కు వచ్చిన ఆస్ట్రేలియా మెరుగైన ప్రదర్శన కనబర్చింది. బ్యాటింగ్‌లో కెప్టెన్ ఫించ్ ఫామ్‌లోకి రాగా, వేడ్ తన జోరును కొనసాగిస్తున్నాడు. రెండు మ్యాచ్‌లలోనూ విఫలమైన మ్యాక్స్‌వెల్ గాడిలో పడాలి. టిమ్ డేవిడ్ కూడా ధాటిగా ఆడితే ఆ జట్టు భారీ స్కోరు చేయడం ఖాయం. రెండో టి20లో ఒక అదనపు బౌలర్ కోసం బ్యాటర్‌ను తగ్గించిన ఆసీస్ మళ్లీ బ్యాటర్ వైపు మొగ్గు చూపితే ఇన్‌గ్లిస్ జట్టులోకి వస్తాడు. బ్యాటింగ్ కంటే కూడా బౌలింగ్ ఆశించిన స్థాయిలో లేకపోవడం కంగారూలకు ఇబ్బందికరంగా మారింది. ఇద్దరు టాప్ బౌలర్లలో హాజల్‌వుడ్ ఫర్వాలేదనిపించినా, కమిన్స్ ఘోరంగా విఫలమవుతున్నాడు. కమిన్స్ భారీగా పరుగులిస్తున్నా ఎలిస్, రిచర్డ్సన్ గాయపడి మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఆడించక తప్పడం లేదు. లెగ్ స్పిన్నర్ జంపా పదునైన బౌలింగ్ కంగారూలకు అదనపు బలం. అబాట్, స్యామ్స్‌లలో ఒకరికే చోటు జట్టులో చోటు ఉంటుంది.



కొన్ని చినుకులు...

వాతావరణ శాఖ అంచనా ప్రకారం హైదరాబాద్‌లో ఆదివారం మ్యాచ్‌కు ఇబ్బంది లేకుండా సాధారణ ఉష్ణోగ్రతలు ఉంటాయి. శనివారంలాగే ఆకాశం మేఘావృతమై ఉంటూ అప్పుడప్పుడు స్వల్ప చినుకులు కురిసినా ఆటకు అంతరాయం ఉండకపోవచ్చు.



భావోద్వేగ వీడ్కోలు

ఓటమితో కెరీర్‌ను ముగించిన స్విస్ స్టార్ ఫెడరర్

లండన్: సింగిల్స్‌లో తన చిరకాల ప్రత్యర్థి రాఫెల్ నాదల్‌తో కలిసి స్విట్జర్లాండ్ దిగ్గజం రోజర్ ఫెడరర్ చివరిసారి టెన్నిస్ కోర్టులో బరిలోకి దిగాడు. లేవర్ కప్‌లో భాగంగా ఈ ఇద్దరు దిగ్గజాలు జోడీగా టీమ్ యూరోప్ తరఫున డబుల్స్ మ్యాచ్ ఆడారు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ఫెడరర్–నాదల్ ద్వయం 6–4, 6–7 (2/7), 9–11తో ఫ్రాన్సెస్ టియాఫో–జాక్ సాక్ (వరల్డ్ టీమ్) జోడీ చేతిలో ఓడిపోయింది. మ్యాచ్ పూర్తి కాగానే కోర్టులో వాతావరణం ఉద్విగ్నంగా మారిపోయింది. సహచరుడు నాదల్‌ను ముందుగా ఆలింగనం చేసుకున్న ఫెడరర్ ఆ తర్వాత ప్రత్యర్థి జోడీ టియాఫో, జాక్ సాక్‌లను హత్తుకున్నాడు. ఆ తర్వాత ఫెడరర్ కన్నీళ్ల పర్యంతమయ్యాడు. ఫెడరర్‌తోపాటు నాదల్ కూడా తన భావోద్వేగాన్ని నియంత్రించుకోలేకపోయి ఏడ్చేశాడు. కొంతసేపయ్యాక ఫెడరర్ లేచి 'థ్యాంక్యూ' అని చెప్పగా... కోర్టులోని ప్రేక్షకులందరూ లేచి నిలబడి కరతాళ ధ్వనులతో ఫెడరర్‌పట్ల తన ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు. 41 ఏళ్ల ఫెడరర్ తన కెరీర్‌లో మొత్తం 20 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్స్ సాధించాడు.

జులన్‌కు క్లీన్‌స్వీప్ కానుక

చివరి మ్యాచ్‌లోనూ ఇంగ్లండ్‌పై నెగ్గిన భారత్

లండన్: అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, భారత సీనియర్ పేసర్ జులన్ గోస్వామి కెరీర్ విజయంతో ముగిసింది. ఇంగ్లండ్ జట్టుతో శనివారం జరిగిన చివరిదైన మూడో వన్డేలో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమిండియా 16 పరుగుల ఆధిక్యంతో గెలిచింది. ఈ విజయంతో భారత్ సిరీస్‌ను 3–0తో నెగ్గి కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడిన 39 ఏళ్ల జులన్ గోస్వామికి క్లీన్‌స్వీప్ కానుకగా ఇచ్చింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ 45.4 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌటైంది. స్మృతి మంధాన (50; 5 ఫోర్లు), దీప్తి శర్మ (68 నాటౌట్; 7 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేశారు. 29 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను స్మృతి, దీప్తి శర్మ ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు వీరిద్దరు 58 పరుగులు జత చేశారు. స్మృతి అవుటయ్యాక ఒకవైపు వికెట్లు పడుతుంటే మరోవైపు దీప్తి పట్టుదలతో ఆడి అర్ధ సెంచరీ పూర్తి చేసుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో కేటీ క్రాస్ (4/26), ఫ్రేయా కెంప్ (2/24), ఎకిల్‌స్టోన్ (2/27) రాణించారు. అనంతరం 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 43.3 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. ఇంగ్లండ్ చివరి వికెట్ వివాదాస్పదమైంది. దీప్తి శర్మ బంతి వేయకముందే నాన్‌స్ట్రయికర్ ఎండ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ చార్లీ డీన్ (47; 5 ఫోర్లు) క్రీజు దాటి ముందుకు వెళ్లింది. యాక్షన్ పూర్తి చేసిన దీప్తి వెంటనే వికెట్లను గిరాటేసింది. దాంతో చార్లీ డీన్‌ను రనౌట్‌గా ప్రకటించడంతో భారత విజయం ఖరారైంది. కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడిన జులన్ గోస్వామి బ్యాటింగ్‌లో 'డకౌట్'కాగా... బౌలింగ్‌లో 10 ఓవర్లలో మూడు మెయిడెన్లు వేసి 30 పరుగులిచ్చి 2 వికెట్లు తీసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రేణుక సింగ్ (4/29), స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ (2/38) కూడా ఇంగ్లండ్‌ను దెబ్బ తీశారు. మొత్తం 340 పరుగులు చేసి రెండు వికెట్లు తీసిన హర్మన్‌ప్రీత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.



355 జులన్ గోస్వామి మూడు ఫార్మాట్‌లలో కలిపి తీసిన వికెట్ల సంఖ్య. జులన్ 12 టెస్టుల్లో 44 వికెట్లు... 204 వన్డేల్లో 255 వికెట్లు... 68 టి20ల్లో 56 వికెట్లు పడగొట్టింది.





7 మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం భారత జట్టుకిది ఏడోసారి (బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా జట్లపై ఒకసారి... శ్రీలంకపై మూడుసార్లు). ఇంగ్లండ్‌పై తొలిసారి.

సినిమా



ప్రభాస్

స్టార్ హీరో... యంగ్ కెప్టెన్




రజనీకాంత్ · సిబి చక్రవర్తి



చిరంజీవి · వెంకీ



సందీప్



రామ్‌చరణ్



ధనుష్



ఎన్టీఆర్



నార్తన్



వెంకీ



బుచ్చిబాబు

స్టార్ హీరోలతో సినిమాలు చేయాలని ఏ దర్శకుడు అయినా అనుకుంటారు. ఈ సువర్ణావకాశం కోసం కొందరు దర్శకులు చాలాకాలం ఎదురుచూస్తుంటారు. కానీ కొందరు డైరెక్టర్లకు మాత్రం తక్కువ సమయంలోనే స్టార్ హీరోకి 'స్టార్ట్ యాక్షన్' చెప్పే చాన్స్ వస్తుంది. ఇప్పుడలాంటి కాంబినేషన్లు కొన్ని ఉన్నాయి. 'స్టార్ హీరో'లు 'యంగ్ కెప్టెన్' (డైరెక్టర్లను కెప్టెన్ ఆఫ్ ది షిప్ అంటారు)ల కాంబినేషన్‌లో సెట్ అయిన చిత్రాలపై ఓ లుక్కేద్దాం.

- సిల్వర్ స్క్రీన్‌పై రజనీకాంత్ క్రేజ్ ఏంటో ప్రేక్షకులకు తెలుసు. ఇంతటి స్టార్‌డమ్ ఉన్న హీరోతో సినిమా చేయాలని ఏ దర్శకుడు అయినా ఆశపడుతుంటారు. ఈ చాన్స్ కనీసం మూడు సినిమాలను కూడా తెరకెక్కించని ఓ దర్శకుడికి లభిస్తే అది కాస్త ఆశ్చర్యమే. తమిళ చిత్రం 'డాన్'తో దర్శకుడిగా పరిచయమైన సిబీ చక్రవర్తికి చాన్స్ ఇవ్వనున్నారు రజనీకాంత్. ఆల్రెడీ ఈ సూపర్ స్టార్‌ను కలిసి సిబీ చక్రవర్తి ఓ లైన్ వినిపించారు. పూర్తి కథను రెడీ చేసి, నరేషన్ ఇస్తే సినిమా చేస్తానని సిబీ చక్రవర్తికి మాట ఇచ్చారట రజనీ. ప్రస్తుతం రజనీకాంత్ 'జైలర్' అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రదర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా యువదర్శకుడే కావడం విశేషం. నెల్సన్ కెరీర్‌లో 'జైలర్' చిత్రం నాలుగోది.
- చిరంజీవి స్టార్‌డమ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ మెగాస్టార్ రీసెంట్‌గా యువదర్శకుడు వెంకీ కుడుములకు అవకాశం ఇచ్చారు. ఆల్రెడీ అధికారిక ప్రకటన వచ్చింది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఇప్పటికే 'ఛలో', 'భీష్మ' వంటి చిత్రాలతో మంచి హిట్స్ సాధించిన జోష్‌లో వెంకీ కుడుముల ఉన్నా రన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిరంజీవి 'వాల్తేరు వీరయ్య', 'భోళా శంకర్' చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాల షూటింగ్స్ ఓ కొలిక్కి వచ్చాక వెంకీ కుడుములతో చేసే సినిమా ఆరంభమయ్యే అవకాశం ఉంది.
- 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు హీరో ప్రభాస్. ఈ స్టార్ హీరో 25వ సినిమాకి దర్శకత్వం వహించే చాన్స్‌ను దక్కించుకున్నారు సందీప్‌రెడ్డి వంగా. 'స్పిరిట్' టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కనుంది. తొలి చిత్రం 'అర్జున్ రెడ్డి'తో దర్శకుడిగా హిట్ సాధించిన సందీప్ రెడ్డి వంగా ఇదే సినిమాను హిందీలో షాహిద్ కపూర్‌తో 'కబీర్ సింగ్'గా తీసి, అక్కడా హిట్ సాధించారు. ఆ తర్వాత ప్రభాస్‌తో 'స్పిరిట్' చాన్స్‌ను దక్కించుకున్నారు. ప్రస్తుతం రణ్‌బీర్ కపూర్‌తో 'యానిమల్' అనే సినిమా చేస్తున్నారు సందీప్.
- కెరీర్‌లో పాతిక సినిమాలు చేసి, అగ్ర హీరోల జాబితాలో కొనసాగుతున్నారు హీరో ఎన్టీఆర్. అయితే జస్ట్ ఒకే ఒక సినిమా 'ఉప్పెన'తో ఇండస్ట్రీ తనవైపు చూసేలా చేసుకున్న బుచ్చిబాబు సనకి అవకాశం ఇచ్చారు. రెండో సినిమానే యంగ్ టైగర్‌తో చేసే అవకాశం బుచ్చిబాబుకి లభించడం విశేషం. ప్రస్తుతం కొరటాల శివతో ఎన్టీఆర్ ఓ సినిమా కమిట్ అయ్యారు. ఈ సినిమా షూటింగ్ నవంబరులో ప్రారంభం అవుతుంది. ఆ సినిమా తర్వాత ప్రశాంత్ నీల్‌తో ఓ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ఎన్టీఆర్. ఈ రెండు సినిమాలు పూర్తయ్యాక ఎన్టీఆర్–బుచ్చిబాబు సినిమా సెట్స్‌కి పైకి వెళుతుందట.
- ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ ఖాతాలో ఓ భారీ సినిమానే ఉంది. ఈ సినిమాకి శంకర్ దర్శకుడు. ఈ చిత్రం తర్వాత చరణ్ నెక్ట్స్ మూవీ తెలుగులో 'మళ్ళీ రావా', 'జెర్సీ' వంటి హిట్ సినిమాలను తీసిన యువ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో తెరకెక్కాల్సి ఉంది. అయితే ఈ సినిమా కంటే ముందు రామ్‌చరణ్ మరో యువ దర్శకుడితో సినిమా చేయనున్నారనే టాక్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. కన్నడంలో 'మఫ్టీ' సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమై సూపర్ హిట్ సాధించిన నార్తన్‌యే ఈ దర్శకుడు. రామ్‌చరణ్ కోసం నార్తన్ ఓ కథను రెడీ చేశారట. ఇది చరణ్‌కు కూడా నచ్చిందట. దీంతో శంకర్ ప్రాజెక్ట్ తర్వాత రామ్‌చరణ్ హీరోగా చేయబోయేది నార్తన్ దర్శకత్వంలోనే అనే టాక్ వినిపిస్తోంది. అంతే కాదు.. కోలీవుడ్ యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కూడా రామ్‌చరణ్‌కు ఓ కథ వినిపించారు. అయితే ఈ సినిమాలకు సంబంధించిన అధికారిక ప్రకటనలు రావాల్సి ఉంది.
- దర్శకుడిగా రెండు సినిమాలే (తెలుగులో 'తొలిప్రేమ', 'రంగ్ దే') చేసిన వెంకీ అట్లూరి ప్రస్తుతం ధనుష్‌తో 'సార్' (తమిళంలో 'వాత్తి') అనే సినిమా చేస్తున్నారు. అలాగే తమిళంలో 2021లో వచ్చిన 'రాకీ' సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చారు అరుణ్ మాథేశ్వరన్. ఆ తర్వాత 'సాని కాయిదమ్' (తెలుగులో 'చిన్ని') అనే సినిమా చేశారు. ప్రస్తుతం మూడో సినిమానే ధనుష్‌తో చేసే అవకాశాన్ని దక్కించుకున్నారు అరుణ్. వీరిద్దరి కాంబినేషన్‌లో 'కెప్టెన్ మిల్లర్' అనే సినిమా తెరకెక్కుతోంది.
- వీరే కాదు.. తొలి చిత్రం 'జాతిరత్నాలు'తో దర్శకుడిగా బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన కేవీ అనుదీప్ ఇటీవల విక్టరీ వెంకటేశ్‌కు, 'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాల ఫేమ్ సుజీత్‌కి పవన్ కల్యాణ్‌తో సినిమా చేసే అవకాశం దక్కిందని టాక్. ఇంకా యువ దర్శకులతో సినిమాలు చేసే టాప్ హీరోల జాబితా పెరిగే అవకాశం ఉంది.

సంక్రాంతికే వారసుడు



విజయ్

విజయ్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వారిసు' (తెలుగులో 'వారసుడు'). ఇందులో రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్నారు. 'దిల్'రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ నేడు (ఆదివారం) ఆరంభం కానుంది. ''రెండు యాక్షన్ సీన్లు, రెండు పాటలు చిత్రీకరిస్తే సినిమా పూర్తవుతుంది. సంక్రాంతికే సినిమాను రిలీజ్ చేస్తాం'' అని శనివారం చిత్ర యూనిట్ ప్రకటించింది.

ఆయనతో రొమాంటిక్ మూవీ చేయాలని ఉంది

– సోనాల్ చౌహాన్

''యాక్షన్ మూవీ చేయాలనే నా ఆకాంక్ష 'ది ఘోస్ట్'తో నెరవేరింది'' అన్నారు సోనాల్ చౌహాన్. నాగార్జున, సోనాల్ చౌహాన్ జంటగా ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ది ఘోస్ట్'. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు, శరత్ మరార్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 5న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా సోనాల్ చౌహాన్ చెప్పిన విశేషాలు...

> మాది సంప్రదాయ రాజ్‌పుత్ కుటుంబం. మా కుటుంబంలో ఆడవాళ్లు ఇంటి నుండి బయటకు రావడమే పెద్ద విషయం. అలాంటిది నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చాను. సినిమా పరిశ్రమలో నాకు బ్యాక్‌గ్రౌండ్ లేదు. ఏ అవగాహన కూడా లేదు. అన్నీ ఇక్కడే నేర్చుకున్నాను. ఎత్తుపల్లాలను ఎలా తీసుకోవాలో సినిమా పరిశ్రమే నేర్పింది.

- ప్రవీణ్ సత్తారు 'ది ఘోస్ట్' కథ చెప్పినపుడు థ్రిల్ అయ్యాను. ఈ చిత్రంలో ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా చేశాను. ఇది సవాల్‌తో కూడుకున్న పాత్ర. అందుకే శిక్షణ తీసుకున్నాను. మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. అయితే ట్రైనింగ్ టైమ్‌లో రెండో రోజే కాలివేలు ఫ్రాక్చర్ అయ్యింది. డాక్టర్ సలహా మేరకు కొన్ని రోజులు రెస్ట్ తీసుకుని, మళ్లీ శిక్షణ తీసుకుని షూటింగ్‌కి ఎంటర్ అయ్యాను.
- ఇంటర్‌పోల్ ఆఫీసర్‌ని కాబట్టి కొన్ని రకాల తుపాకీలను హ్యాండిల్ చేయాల్సి వచ్చింది. అయితే మా నాన్న పోలీస్ కావడంతో గన్స్ పట్టుకోవడం తెలుసు. కానీ ఈ సినిమా కోసం ఏకే 47 లాంటి పెద్ద వెపన్స్‌ని హ్యాండిల్ చేయాల్సి రావడంతో శిక్షణ తీసుకున్నాను. గ్లామరస్ క్యారెక్టర్సే కాదు.. ఏ పాత్ర అయినా చేయగలనని ఈ సినిమా నిరూపిస్తుంది.
- నాగార్జునగారిని ఫస్ట్ టైమ్ కలిసినప్పుడు కాస్త నెర్వస్ అయ్యాను. అయితే పది నిమిషాలు మాట్లాడాక నా భయం పోయింది. నాగార్జునగారు కింగ్ అఫ్ రొమాన్స్. 'వేగం...' పాటలో మా కెమిస్ట్రీ బాగా కుదిరింది. నాగార్జునగారితో ఓ రొమాంటిక్ సినిమా చేయాలని ఉంది.



అందుకే స్వాతిముత్యం అని పెట్టాం

– లక్ష్మణ్

బెల్లంకొండ గణేష్ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'స్వాతిముత్యం'. ఇందులో వర్ష బొల్లమ్మ హీరోయిన్. లక్ష్మణ్ కె. కృష్ణ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ చిత్రం అక్టోబరు 5న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో లక్ష్మణ్ చెప్పిన విశేషాలు.



- సినిమాలంటే ఆసక్తితో ఇంజనీరింగ్ పూర్తి కాకుండానే ఇండస్ట్రీకి వచ్చేశాను. 'లాస్ట్ విష్', 'కృష్ణమూర్తిగారింట్లో..' అనే షార్ట్ ఫిల్మ్స్ చేశాను. 'కృష్ణమూర్తిగారింట్లో..'కి మంచి ఆదరణ లభించింది. దీంతో ఓ సినిమా అవకాశం వచ్చినా అది కార్యరూపం దాల్చలేదు. ఆ నెక్ట్స్ నేను 'సదా నీ ప్రేమలో..' అనే ఇండిపెండెంట్ ఫిల్మ్ చేశాను. ఆ తర్వాత ఓ మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ చేయాలనుకుని 'స్వాతిముత్యం' కథ రాశాను.
- 'స్వాతిముత్యం'లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన బాలమురళీ కృష్ణగా బెల్లంకొండ గణేష్ నటించారు. బాలమురళీ కృష్ణ ప్రభుత్వోద్యోగం సంపాదిస్తాడు. ఆ తర్వాత కుటుంబసభ్యులు అతనికి పెళ్లి చేయాలనుకుంటారు. ఈ క్రమంలో అతనికి ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి? అన్నదే కథ. మా చుట్టుపక్కల గ్రామాల్లోని ఘటనలను కూడా పొందుపరిచాను.
- ఈ సినిమాకు 'స్వాతిముత్యం' టైటిల్‌ను నిర్మాత చినబాబుగారు సూచించారు. ఎక్కువగా అమాయక పాత్రలు ఉన్నాయి కాబట్టి ఈ టైటిల్ అయితే బాగుంటుందని భావించారాయన.
- చిరంజీవిగారికి నేను వీరాభిమానిని. ఆయన 'గాడ్ ఫాదర్' విడుదలవుతున్న రోజునే నా దర్శకత్వంలోని సినిమా రిలీజ్ అవుతున్నందుకు హ్యాపీగా ఉంది. చిరంజీవి, నాగార్జున గార్ల వంటి స్టార్ హీరోల సినిమాలు విడుదలవుతున్న సమయంలో మా సినిమాను రిలీజ్ చేయడం అనేది నిర్మాతల నిర్ణయం. కానీ నాకు కాస్త భయంగానే ఉంది. మా సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సో.. ఫెస్టివల్‌కు రిలీజ్ అయితే బాగుంటుందని మేం భావించాం.


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 185

SUNDAY Special

ఆదివారం 25-9-2022



చైనాలో సైనిక కుట్ర?

చైనాలో సైనిక కుట్ర చోటు చేసుకుందంటూ వదంతులు జోరుగా షికారు చేశాయి. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై సైన్యం తిరుగుబాటు చేసిందని వార్తలు గుప్పుమన్నాయి. దీనిపై చైనా నుంచి అధికారికంగా ఎలాంటి ఖండన రాలేదు.

- వివరాలు 6లో



స్వరాల పుస్తకం

కన్నడనాట తన ప్రతిభతో ఎన్నో పురస్కారాలు అందుకుంటున్న తెలుగు గాయని శైలజా పంతులు.. సులభంగా సంగీతం నేర్చుకునేందుకు తోడ్పడే గ్రాఫో టెక్నాలజీకి రూపకల్పన చేశారు.

- వివరాలు IVలో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



దేశ వ్యతిరేక పనుల్లో పీఎఫ్ఐ

పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని, ఇందుకు ఆధారాలున్నాయని ఎన్ఐఏ తెలిపింది.

వివరాలు 6లో



చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో దాడులు

బాలలపై అసభ్యకర చిత్రాల నివారణకు చేపట్టిన ఆపరేషన్ 'మేఘ చక్ర'లో భాగంగా సీబీఐ దేశవ్యాప్తంగా సోదాలు జరిపింది.

వివరాలు 6లో



బీజేపీ ఓటమి ఖాయం

2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ అన్నారు.

వివరాలు 6లో



టచ్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు!

తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 21 మంది తనతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారని బీజేపీ నేత మిథున్ చక్రవర్తి చెప్పారు.

వివరాలు 6లో

ఏబీసీడీ.. మనమే మేటి

పూర్వ ప్రాథమిక విద్యలో ఆంధ్రప్రదేశ్ టాప్

- ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్‌పై సీబీజీఏ తాజా నివేదికలో వెల్లడి
- రాష్ట్రంతో పోలిస్తే కేంద్రం, ఇతర రాష్ట్రాల కేటాయింపులు స్వల్పం
- ఎన్ఈపీ నిర్దేశించిన ప్రకారం ఈసీఈపై ఖర్చు చేయాల్సిన నిధులు 1.4 శాతం
- కానీ, కేంద్రం వెచ్చించిన నిధులు కేవలం 0.1 శాతమే
- ఒక్కో పిల్లాడిపై కేంద్ర ప్రభుత్వం రూ.32,500 వెచ్చించాల్సి ఉండగా రూ.8,297 మాత్రమే ఖర్చు
- అదే ఏపీలో ఒక్కొక్కరిపై వెచ్చించిన మొత్తం రూ.34,758
- తర్వాత స్థానాల్లో హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు



బుడిబుడి నడకతో ముద్దులొలికే మాటలతో ముచ్చట గొలిపే చిన్నారులకు గ్రహణ శక్తి ఎక్కువే. ఒక్కసారి వారు ఏదైనా విన్నా, చూసినా ఇట్టే పట్టేస్తారు. చిట్టి మెదళ్లలో దానిని నిక్షిప్తం చేసుకుని అనుకరిస్తుంటారు. సరిగ్గా ఇలాంటి సమయంలో వారికి సరైన మార్గ నిర్దేశం చేస్తే గొప్ప భవిష్యత్ దిశగా అడుగులు వేస్తారు. ఈ విషయాన్ని గుర్తించిన వైఎస్ జగన్ సర్కారు.. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తోంది. నిధులు ఖర్చు చేయడం మాత్రమే కాకుండా వినూత్న రీతిలో ఆట పాటల ద్వారా చిన్నారుల మెదళ్లకు సాన పడుతోంది.

సాక్షి, అమరావతి: మూడు నుంచి ఆరేళ్ల వయసు గల పిల్లలకు బాల్య విద్యను అందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ (ఈసీఈ–బాల్య విద్య/పూర్వ ప్రాథమిక విద్య)అమలులో అగ్రస్థానంలో దూసుకుపోతోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే విద్యా రంగం అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలతో అతి తక్కువ కాలంలోనే రాష్ట్రం ఇతర రాష్ట్రాలను అధిగమించి దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుంది. జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం కూడా చేయని విధంగా రాష్ట్రంలో అత్యధికంగా నిధులను బాల్య విద్య కోసం కేటాయించి ఖర్చు చేస్తోంది. సెంటర్ ఫర్ బడ్జెట్ అండ్ గవర్నెన్స్ అకౌంటబిలిటీ (సీబీజీఏ), ఎన్జీఓ సంస్థ అయిన 'సేవ్ ది చిల్డ్రన్ ఫౌండేషన్' తాజాగా విడుదల చేసిన నివేదిక ఈ అంశాలను వెల్లడించింది. దేశంలో యూనివర్సలైజింగ్ ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ (ఈసీఈ) కోసం చేసిన బడ్జెట్ ఖర్చులను ఈ నివేదిక విశ్లేషించింది. బాల్య విద్య, పూర్వ ప్రాథమిక విద్య కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించి, ఖర్చు చేస్తున్నాయో వివరించింది. మూడు నుంచి ఆరేళ్ల వయసు గల

మిగతా 2వ పేజీలో ▶

వెన్నుపోటుదారులు ఎన్టీఆర్ భక్తులా?

- టీడీపీ వ్యవస్థాపకునిపై చెప్పులేసిన వారికి మాట్లాడే అర్హత ఎక్కడుంది?
- హెల్త్ వర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడాన్ని వారెలా తప్పుపడతారు?
- వెన్నుపోటు కుట్రలో భాగస్వామి బాలకృష్ణను ఎవరూ నమ్మరు
- మండిపడ్డ మంత్రులు


సాక్షి, అమరావతి: టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌పై చెప్పులేసిన వారు, వెన్నుపోటుదారులు ఆయన భక్తులమని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని పలువురు రాష్ట్ర మంత్రులు మండిపడ్డారు. హెల్త్ వర్సిటీకి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు పెట్టడాన్ని తప్పుపట్టే నైతిక అర్హత వారికి లేదన్నారు. ఈ మేరకు శనివారం ట్వీట్లు చేశారు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి, ఆయన మరణానికి కారకుడైన చంద్రబాబు, తండ్రిని పదవీచ్యుతుడిని

మిగతా 9వ పేజీలో ▶

టీటీడీ ఆస్తులపై ఏటా శ్వేతపత్రం

టీటీడీ వెబ్‌సైట్‌లో 7,123 ఎకరాల్లోని 960 ఆస్తుల తుది జాబితా

- వీటి మొత్తం విలువ సుమారు రూ.85,705 కోట్లు
- శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు.. గదులు లభించని భక్తులకు అక్కడక్కడ జర్మన్ షెడ్ల ఏర్పాటు
- బ్రహ్మోత్సవాల తర్వాత తిరుపతిలో సర్వదర్శనం టోకెన్లు.. సామాన్య భక్తుల కోసం బ్రేక్ దర్శన సమయంలో మార్పు
- తిరుమల గదులు తిరుపతిలోనే కేటాయింపు
- టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి



- వివరాలు 5లో

న్యూస్‌రీల్

రైతుల ముసుగులో టీడీపీ నేతల హల్‌చల్



అమరావతి రైతుల ముసుగులో టీడీపీ నేతలు రెచ్చిపోయారు. యాత్ర గుడివాడలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్దకు రాగానే కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. మహిళలు తొడలు కొడుతూ చిందులు తొక్కగా.. మాగంటి బాబు చెప్పు చూపిస్తూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టారు.

వివరాలు 9లో ▸

సమాజ సేవతోనే సంతృప్తి



జాతీయ సేవా పథకం రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవ వేడుక శనివారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో ఘనంగా జరిగింది. రాష్ట్రంలోని 36 వర్సిటీల పరిధిలోని కాలేజీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 32 మందికి సేవా అవార్డులు అందజేశారు.

వివరాలు 11లో ▸

29న స్కిల్ హబ్స్ ప్రారంభం



విద్యార్థులు, యువతలో నైపుణ్యాలను పెంచడం ద్వారా ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తొలి దశలో ఏర్పాటు చేసిన 66 స్కిల్ హబ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 29న ప్రారంభించనుంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 175 స్కిల్ హబ్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.

వివరాలు 9లో ▸

సర్టిఫికెట్ల జారీ సమయం తగ్గింపు?



- ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ 30 నుంచి ఎనిమిది రోజులకు కుదింపు
- ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ 15 నుంచి 10 రోజులకు తగ్గింపు
- లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్/డెత్ సర్టిఫికెట్లు 60 నుంచి 20 రోజులు
- చుక్కల భూములు, నిషేధిత భూముల దరఖాస్తులకు నిర్దిష్ట గడువు
- రెవెన్యూ సేవల సులభతరానికి ప్రయత్నాలు

2లో

పండ్ల తోటలకు ప్రభుత్వ తోడ్పాటు

- మూడేళ్లలో 1.75 లక్షల ఎకరాల్లో సాగు
- 1,18,842 మంది రైతులకు రూ.400 కోట్ల సాయం
- ఉపాధి హామీ పథకం ద్వారా సాగు ఖర్చులన్నీ ప్రభుత్వానివే
- మొక్కలు, గుంతలు, కలుపు, నీటి తడుల ఖర్చంతా సర్కారుదే
- ఎకరాకు మూడేళ్లలో విడతల వారీగా రూ.1.35 లక్షలు చెల్లింపు
- మొత్తం 13 రకాల పండ్ల తోటల పెంపకానికి చేయూత
- ఇందులో 33 శాతం మామిడి తోటల పెంపకమే

- వివరాలు 2లో ▸

క్లుప్తంగా

1 నుంచి విశాఖలో ఇన్ఫోసిస్ కార్యకలాపాలు

తొలుత 1,000 సీట్ల సామర్థ్యంతో ప్రారంభం



విశాఖలో ఇన్ఫోసిస్ కోసం సిద్ధమైన మహతి భవనం

సాక్షి, విశాఖపట్నం: ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ అక్టోబర్ 1 నుంచి విశాఖపట్నం కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించనుంది. మధురవాడ ఐటీ సెజ్‌లోని మహతి సొల్యూషన్స్ ప్రాంగణంలో ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. తొలుత 1,000 మంది ఉద్యోగుల సామర్థ్యంతో మొదలుపెట్టి.. క్రమంగా 3 వేల మంది ఉద్యోగులకు విస్తరించనున్నారు. మరో ప్రముఖ ఐటీ సంస్థ డల్లాస్ టెక్నాలజీస్ సెంటర్ కూడా తమ కార్యకలాపాలను విశాఖలో ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. 2.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మధురవాడ ఐటీ పార్క్‌లో చేపట్టిన నిర్మాణ పనులు 80 శాతం పూర్తయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది చివరిలోగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు డల్లాస్ టెక్నాలజీస్ వడివడిగా అడుగులు వేస్తోంది.

ఆ 'రెండు' ఇంటి పేర్లు ఉన్నవారికి బీసీ- ఈ సర్టిఫికెట్లు

జారీ చేయాలని ఏపీ స్టేట్ మైనార్టీస్ కమిషన్ ఆదేశం

సాక్షి, అమరావతి: సామాజికంగా, విద్యాపరంగా ముస్లింల్లో వెనుకబడిన తరగతులకు బీసీ–ఈ కేటగిరీ కింద సర్టిఫికెట్లు జారీ చేయాలని ఏపీ స్టేట్ మైనార్టీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్ శనివారం ఉత్తర్వులిచ్చారు. బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. వాటి ప్రకారం 'మొహమ్మద్', 'అబ్దుల్' అనే ఇంటి పేర్లు ఉన్న ముస్లింలకు బీసీ–ఈ సర్టిఫికెట్లు జారీ చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఆ మేరకు బీసీ సంక్షేమ శాఖ ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఆ రెండు ఇంటి పేర్లు ఉన్న ముస్లింలు బీసీ–ఈ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటే వెంటనే జారీ చేయాలని ఆదేశించారు.

పులివెందులకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు



పారిశుధ్య కార్మికురాలికి కేక్ తినిపిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్: వైఎస్సార్ జిల్లా పులివెందుల మునిసిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు లభించింది. రాష్ట్రం నుంచి తిరుపతి, సాలూరు, పుంగనూరు, విజయవాడ, వైజాగ్‌లతో పాటు ఈ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం రాత్రి అధికారిక సమాచారం అందింది. అవార్డు రావడంపై శనివారం మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అవార్డును అక్టోబర్ 2న రాష్ట్రపతి అందజేయనున్నారు. అవార్డు రావడంపై వైఎస్సార్‌సీపీ పులివెందుల మునిసిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సిబ్బందిని అభినందించారు. సంబరాల్లో పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పానికి రెండు రిజర్వాయర్లు

రూ.250 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

బి.కొత్తకోట: చిత్తూరు జిల్లా కుప్పం ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు రిజర్వాయర్లను నిర్మించబోతోంది. హంద్రీ–నీవా ప్రాజెక్టు రెండో దశలో భాగమైన కుప్పం ఉపకాలువ అంతర్గంగా వీటిని నిర్మించేలా ప్రాజెక్టు అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కుప్పం నియోజకవర్గం గుడిపల్లె మండలంలోని యామిగానిపల్లె వద్ద పెద్దనాయుని చెరువుంది. ఈ చెరువును యామిగానిపల్లె రిజర్వాయర్‌గా ఆధునీకరించి 0.7 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి పెంచుతారు. అలాగే శాంతిపురం మండలంలోని మాడినపల్లె సమీపంలోని పెద్దన్న చెరువు నిల్వ సామర్థ్యాన్ని 0.3 టీఎంసీలకు పెంచి.. మాడినపల్లె రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తారు. యామిగానిపల్లె, మాడినపల్లె రిజర్వాయర్లకు కుప్పం ఉపకాలువ నుంచి నీటిని మళ్లిస్తారు. వీటిలో యామిగానిపల్లె రిజర్వాయర్‌కు రూ.175 కోట్లు, మాడినపల్లె రిజర్వాయర్‌కు రూ.75 కోట్ల వ్యయ అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మదనపల్లె ఎస్‌ఈ సీఆర్.రాజగోపాల్ చెప్పారు.

ఐటీ ఆఫీసులకు పాత కళ..

- వర్క్ ఫ్రమ్ హోమ్ నుంచి ఆఫీసు బాట పడుతున్న ఉద్యోగులు
- 'మూన్ లైటింగ్'తో ఆఫీసులకు రావాలంటూ ఐటీ కంపెనీల ఒత్తిడి
- ఆఫీసులకు వచ్చే ఉద్యోగులకు క్లయింట్లు, యాజమాన్యాల తాయిలాలు
- డిసెంబర్ నాటికి ఐటీ రంగంలో 'హైబ్రిడ్ మోడల్'కు గుడ్ బై
- హాస్టళ్లు, కో వర్కింగ్ స్పేస్‌లకు తిరిగి పెరుగుతున్న డిమాండ్



సాక్షి, హైదరాబాద్: కరోనా మహమ్మారి కారణంగా సుమారు రెండున్నరేళ్లుగా బోసిపోయిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థల కార్యాలయాలు, ఐటీ కారిడార్లు మళ్లీ పాత కళను సంతరించుకుంటున్నాయి. కరోనా మూడో దశ ముగియడం, దేశంలో కరోనా కేసుల సంఖ్య కనిష్ట స్థాయికి చేరడంతో ఉద్యోగులను తిరిగి కార్యాలయాలకు రప్పించేందుకు ఐటీ సంస్థలు చర్యలు వేగవంతం చేశాయి. కరోనా తొలి కేసు నమోదు కావడంతో 2019 మార్చి మొదటి వారంలో హైదరాబాద్ ఐటీ సంస్థలు 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానానికి శ్రీకారం చుట్టగా, కొద్ది నెలలుగా వారంలో ఒకటి రెండు రోజులు ఆఫీసుకు వచ్చేలా 'హైబ్రిడ్' పద్ధతిని అవలంబిస్తున్నాయి. అయితే ఇప్పటికే చిన్న ఐటీ కంపెనీల ఉద్యోగులు పూర్తి స్థాయిలో ఆఫీసుల నుంచే విధులు నిర్వర్తిస్తుండగా, ప్రస్తుతం మధ్య తరహా, దిగ్గజ ఐటీ కంపెనీలు కూడా ఆఫీసులకు ఉద్యోగులను రప్పించడంపై దృష్టి కేంద్రీకరించాయి. యాపిల్, విప్రో, టీసీఎస్, మహీంద్రా, ఆర్‌పీజీ గ్రూప్ వంటి పెద్ద ఐటీ సంస్థలు తమ ఉద్యోగులను ఆఫీసుకు రావాల్సిందిగా హెచ్చరిస్తూ మెయిల్స్, మెసేజ్‌లు పంపిస్తున్నాయి. ప్రస్తుతం ఐటీ కంపెనీల్లో ఆఫీసులకు వస్తున్న ఉద్యోగుల సంఖ్య 70 శాతం మేర ఉండొచ్చని 'హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్'(హైసియా) అంచనా వేస్తోంది. ఐటీ కంపెనీల్లో వివిధ అంశాలపై తరచూ సర్వేలు నిర్వహించే హైసియా.. అక్టోబర్‌లో ఉద్యోగుల హాజరు శాతంపై తాజాగా సర్వే నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది.

ఐటీ కంపెనీలను వెన్నాడుతున్న 'మూన్ లైటింగ్'

'ఇంటి నుంచే పని' విధానంతో లభించిన వెసులుబాటువల్ల కొందరు ఉద్యోగులు ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగాల్లో కొనసాగుతున్నట్లు ఐటీ సంస్థలు అనుమానిస్తున్నాయి. 'మూన్ లైటింగ్'గా ప్రాచుర్యం పొందిన ఈ విధానంలో పనిచేస్తున్న 300 మంది ఉద్యోగులను విప్రో సంస్థ తొలగించడంతో ఐటీ ఉద్యోగుల్లో ఉలికిపాటు కనిపిస్తోంది. అయితే మధ్య, చిన్న తరహా ఐటీ సంస్థలు మూన్‌లైటింగ్ సమస్యను అధిగమించేందుకు ఉద్యోగులను ఆఫీసులకు రప్పించడమే పరిష్కారంగా భావిస్తున్నాయి. చిన్నా, పెద్ద సంస్థలు తమ ఉద్యోగుల్లో ప్రతీ రోజూ కనీసం 70 శాతం మందిని ఆఫీసుకు రప్పించేలా రోస్టర్‌ను తయారు చేసి అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగి వారంలో మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఆఫీసుకు వచ్చేలా రోస్టర్ ఉంటోందని ఉద్యోగులు చెపుతున్నారు. కాగా, డిసెంబర్ నాటికి వారానికి ఐదు రోజులు ఆఫీసు నుంచే పనిచేసే విధానం పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. రెండున్నరేళ్లుగా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి ఇప్పటి వరకు ఆఫీసు ముఖం చూసే అవకాశం, సహోద్యోగులతో కలసి పనిచేసే వీలు లభించక పోవడంతో వీరు ఆఫీసులకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు.

ఆఫీసుకు రప్పించేందుకు తాయిలాలు..

ఉద్యోగులను కార్యాలయాలకు రప్పించేందుకు పలు మధ్య, చిన్న తరహా ఐటీ కంపెనీలు, క్లయింట్ సంస్థలు తాయిలాలు ప్రకటిస్తున్నాయి. టీ షర్టులు, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయం, కెఫెటేరియాలు, క్యాంటీన్లలో సబ్సిడీల వంటివి వర్తింపచేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో 3,500 పైగా హాస్టళ్లు సుమారు రెండున్నర లక్షల మంది ఐటీ, అనుబంధ రంగాలకు చెందిన ఉద్యోగులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. కరోనా సమయంలో వీటిలో సుమారు 30 శాతం పూర్తిగా మూతపడగా, ఉద్యోగుల రాకతో మిగతా హాస్టళ్లు ఇప్పుడిప్పుడే జీవకళను సంతరించుకుంటున్నాయి. అయితే డ్రైవర్లు, హాస్టళ్లు, కెఫెటేరియాల్లో పనిచేసే ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉన్నట్లు ఐటీ వర్గాలు చెప్తున్నాయి. అలాగే కరోనా కారణంగా మూత పడిన లేదా ఆఫీసు స్పేస్ తగ్గించుకున్న 'కో వర్కింగ్ స్పేస్'లకు తిరిగి గిరాకీ ఏర్పడుతోంది.

ప్రకృతి సాగులో ఏపీ ఆదర్శం

- కేంద్ర ప్రభుత్వ ప్రకృతి వ్యవసాయ సలహాదారు ఏకే యాదవ్ కితాబు
- రాష్ట్రానికి నాలుగు జైవిక్ ఇండియా అవార్డులు
- ఆగ్రాలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం



జైవిక్ ఇండియా అవార్డులు అందుకుంటున్న ఏపీ రైతు సాధికార సంస్థ థీమెటిక్ లీడ్ ప్రభాకర్

సాక్షి, అమరావతి : ప్రకృతి సాగులో దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శమని కేంద్ర ప్రభుత్వ ప్రకృతి వ్యవసాయ సలహాదారు ఏకే యాదవ్ అన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున చేపట్టిన ప్రకృతి సాగును ఆదర్శంగా తీసుకుని మణిపాల్ సహా ఈశాన్య రాష్ట్రాలు ముందుకు వెళుతున్నాయని చెప్పారు. ఆర్గానిక్ ఫుడ్ ఇండియా పోటీల్లో రాష్ట్రానికి నాలుగు ప్రతిష్టాత్మక పాన్ ఇండియా (జైవిక్ ఇండియా) అవార్డులు దక్కాయి. ఆగ్రాలో శనివారం జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులను కర్ణాటక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి బీసీ పాటిల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి శివయోగి కాల్షద్‌తో కలిసి ఏకే యాదవ్ అందజేశారు. ఏపీ రైతు సాధికార సంస్థ తరఫున థీమెటిక్ లీడ్ ప్రభాకర్, మా భూమి సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నూకమ్ నాయుడు, నిట్టపుట్టు సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గంగరాజుతోపాటు వైఎస్సార్ జిల్లాకు చెందిన బండి ఓబులమ్మ ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఏకే యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రకృతి సాగు విస్తరణ దిశగా కేంద్రం తీసుకుంటున్న చర్యలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమే స్ఫూర్తి అని చెప్పారు. తమ రాష్ట్రంలో కూడా ప్రకృతి సాగును ప్రోత్సహించే దిశగా కృషి చేస్తున్నట్లు కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి బీసీ పాటిల్ పేర్కొన్నారు.

డిజిటల్ ఆరోగ్య సేవల్లో ఏపీ నంబర్ వన్

కోటికి చేరిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

సాక్షి, అమరావతి: డిజిటల్ ఆరోగ్య సేవల్లో ఏపీ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మరో ముందడుగు వేసింది. శుక్రవారానికి రాష్ట్రంలో కోటి హెల్త్ రికార్డులను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌కు అనుసంధానం చేసి, ఈ ఘనతను సాధించిన తొలి రాష్ట్రంగా నిలిచిందని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ జీఎస్ నవీన్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు వంటి క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతో 3.4 కోట్ల ఆయుష్మాన్ భారత్ హెల్త్ అథారిటీ రికార్డులను రాష్ట్ర ప్రజలకు అందజేశామని, ఇది కూడా మిగతా రాష్ట్రాలకంటే అధికమేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు డిజిటలైజేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రోగుల ఆరోగ్య నివేదికలను డిజిటలైజ్ చేసి భద్రపరచడంతో పాటు అవసరమైనప్పుడు వాటిని ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ఇందులో అర్బన్, రూరల్ హెల్త్ సెంటర్ల నుంచి బోధనా స్పత్రుల వరకు భాగస్వాములవుతాయన్నారు. ఈ కేంద్రాలన్నీ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ ఎకో సిస్టంలో భాగంగా మారాయని ఆయన వివరించారు.

సర్టిఫికెట్ల జారీ సమయం తగ్గింపు?

రెవెన్యూ సేవల సులభతరానికి ప్రయత్నాలు



సాక్షి, అమరావతి : రెవెన్యూ సర్వీసుల్లో ప్రధానమైన సర్టిఫికెట్ల జారీ సమయాన్ని తగ్గించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇంటిగ్రేటెడ్, ఇన్‌కమ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్/డెత్ సర్టిఫికెట్లను ఇంకా సులభంగా, తక్కువ సమయంలో జారీచేసేందుకు రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు సిద్ధంచేసింది. అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో ఇటీవల నిర్వహించిన ఒకరోజు సదస్సులో ఈ అంశంపై రెవెన్యూ మంత్రి, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాల వారీగా వస్తున్న దరఖాస్తులు, క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల ఆధారంగా ప్రతిపాదనలు తయారుచేసి వాటి జారీ సమయంపై ఒక అంచనాకు వచ్చారు.

- కమ్యూనిటీ, నేటివిటీ, డేట్ ఆఫ్ బర్త్‌లను కలిపి ఒకటిగా ఇచ్చే ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్‌ను ఇచ్చేందుకు ప్రస్తుతం 30 రోజుల గడువు ఉంది. దీన్ని ఎనిమిది రోజుల్లో జారీచేయాలని ప్రతిపాదించారు.
- గతంలో వీఆర్‌ఓ వెరిఫికేషన్‌కు ఉన్న ఏడురోజుల సమయాన్ని మూడ్రోజులకు, ఆర్‌ఐ వెరిఫికేషన్‌కు 10 రోజుల సమయాన్ని రెండ్రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ రెండు దశల వెరిఫికేషన్ల తర్వాత మూడో దశలో చివరిగా తహసీల్దార్ 13 రోజుల్లో సర్టిఫికెట్ జారీచేయాల్సి వుంది. కానీ, చివరి దశను డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించి సమయాన్ని మూడ్రోజులకు కుదించాలని భావిస్తున్నారు. గతంలో ఈ సర్టిఫికెట్ జారీ చేసి ఉంటే ఏ–కేటగిరీ కింద వెంటనే సర్టిఫికెట్ జారీచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.
- ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీకి సమయాన్ని 15 రోజుల నుంచి 10 రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. వీఆర్‌ఓ వెరిఫికేషన్ సమయాన్ని ఏడు నుంచి మూడ్రోజులకు, ఆర్‌ఐ వెరిఫికేషన్ సమయాన్ని ఐదు నుంచి రెండ్రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. చివరిగా తహసీల్దార్ వద్దకు వెళ్లాక ఆయన పరిశీలించి జారీచేసే సమయాన్ని మూడు నుంచి ఐదు రోజులకు పెంచారు. మొత్తంగా జారీ సమయం 5 రోజులు తగ్గించాలని చూస్తున్నారు.
- ఇక లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్/డెత్ సర్టిఫికెట్ల జారీని 60 నుంచి 20 రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. వీఆర్‌ఓ వెరిఫికేషన్ సమయాన్ని ఏడు నుంచి మూడ్రోజులకు, ఆర్‌ఐ వెరిఫికేషన్ 10 నుంచి మూడ్రోజులు, తహసీల్దార్ వెరిఫికేషన్ 10 నుంచి మూడ్రోజులు, చివరిగా ఆర్డీఓ/సబ్ కలెక్టర్ వెరిఫికేషన్ సమయాన్ని 33 నుంచి 11 రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు.
- అలాగే, ఆదాయ ధ్రువీకరణ (ఇన్‌కమ్) పత్రం జారీకి ప్రస్తుతం ఏడురోజుల గడువు వుండగా దాన్ని మాత్రం 10 రోజులకు పెంచాలని ప్రతిపాదించారు. వీఆర్‌ఓ వెరిఫికేషన్‌కు ప్రస్తుతం ఉన్న రెండ్రోజుల్ని మూడ్రోజులకు, డిప్యూటీ తహసీల్దార్ పరిశీలనకు ప్రస్తుతమున్న మూడ్రోజుల గడువుని ఐదు రోజులుగా ప్రతిపాదించారు. మధ్యలో ఆర్‌ఐ వెరిఫికేషన్‌కు రెండ్రోజుల సమయాన్ని కొనసాగించాలని భావిస్తున్నారు.
- భూమి సరిహద్దుల కొలతలు నిర్ధారించే ఎఫ్–లైన్ దరఖాస్తులు గతంలో మాదిరిగానే 30 రోజుల సమయాన్ని నిర్దేశించారు. పట్టా సబ్ డివిజన్‌కు ఉన్న 30 రోజులు, చుక్కల భూముల వినతులకు 180 రోజులు, నిషేధిత భూముల జాబితా 22 (ఎ) నుంచి తొలగించే దరఖాస్తుల పరిష్కారానికి ఉన్న 30 రోజుల సమయాన్ని అలాగే ఉంచాలని భావిస్తున్నారు.

వీలైనంత సులభంగా, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తుల్ని త్వరగా జారీచేయడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖ మార్పులు ప్రతిపాదించింది. త్వరలో ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాత వీటిని అమల్లోకి తేవాలని రెవెన్యూ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

ఏబీసీడీ.. మనమే మేటి



▶ మొదటి పేజీ తరువాయి

పిల్లలకు బాల్య విద్యను అందించడంలో 2020–21 ఏడాదికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడమే కాకుండా ఇతర రాష్ట్రాలేవీ అందుకోలేని స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది.

రాష్ట్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యకు నిధులు ఇలా..

లక్ష్య సాధన కోసం కేంద్రం చేస్తున్న ఖర్చు ఒక్కో విద్యార్థిపై రూ.8,297 కాగా.. ఏపీలో 2020–21లో ఒక్కో పిల్లాడిపై రూ.34,758 చొప్పున ఖర్చు చేసినట్లు నివేదిక వివరించింది. ఇతర రాష్ట్రాల్లో చూస్తే ఏపీ తరువాత స్థానంలో హిమాచల్‌ప్రదేశ్‌లో రూ.26,396, సిక్కిం రూ.24,026 చొప్పున ఖర్చు చేశాయి. అత్యల్పంగా మేఘాలయలో రూ.3,796, పశ్చిమ బెంగాల్‌లో రూ.5,346, ఉత్తరప్రదేశ్‌లో రూ.6,428 చొప్పున ఖర్చు చేశారు.

కేంద్రం వెచ్చిస్తోంది అత్యల్పం

దేశంలో 3–6 ఏళ్ల వయస్సుగల పిల్లల సంఖ్య 9.9 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. వీరి విద్య కోసం జీడీపీలో 1.4 శాతం నిధులు ఖర్చు చేయాలని నూతన జాతీయ విద్యా విధానం సిఫార్సు చేసింది. ఇతర దేశాల్లో బాల్య విద్యకోసం తమ జీడీపీలో 0.7 శాతం నిధులు ఖర్చుచేస్తుండగా అంతకన్నా ఎక్కువ మంది పిల్లలున్న దేశంలో ఖర్చు చేస్తున్న నిధులు చాలా తక్కువగా ఉన్నాయని నివేదిక విశ్లేషించింది. వాస్తవానికి ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పురోగతిని సాధించాలంటే అంగన్‌వాడీల్లోని ఒక్కో పిల్లాడిపై కేంద్రం రూ.32,500 చొప్పున, పూర్వ ప్రాథమిక విద్య కోసం ఒక్కొక్కరిపై రూ.46 వేల చొప్పున ఖర్చు చేయాల్సి ఉందని నివేదిక పేర్కొంది. అలా ఏటా ఖర్చు చేయగలిగితేనే 2030 నాటికి బాల్య విద్యలో ఇతర దేశాలతో సమానమైన స్థాయిలో పురోగతిని సాధించ గలుగుతామని తెలిపింది. కానీ, దేశంలో ఒక్కో అంగన్‌వాడీ పిల్లాడిపై కేంద్రం 2020–21లో వెచ్చించిన మొత్తం రూ.8,297 (0.1 శాతం) మాత్రమే. కేంద్రం బాల్య విద్య కోసం జీడీపీలో 1.5 శాతం నుంచి 2.2 శాతం నిధులు ఖర్చుచేస్తేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని నివేదిక స్పష్టం చేసింది. నూతన జాతీయ విద్యావిధాన పత్రంలో కూడా పూర్వ ప్రాథమిక విద్య కోసం జీడీపీలో 1.4 శాతం నిధులు ఖర్చు చేయాల్సి ఉందని పేర్కొన్నా కేంద్రం ఆ మేరకు నిధులు కేటాయించడం లేదు. 2020–21లో బాల్య విద్య కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు చూస్తే 0.39 శాతం నిధులేనని నివేదిక వివరించింది. అలాగే, బాల్య విద్యకు సంబంధించి 14 రకాల సంస్థలలో సీబీజీఏ, సేవ్ ద చిల్డ్రన్ సంస్థలు అధ్యయనం చేశాయి. వీటిల్లో ప్రస్తుతం వెచ్చిస్తున్న నిధులు, జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి ఇప్పుడు కేటాయించే నిధుల శాతాన్ని భారీగా పెంచాల్సి ఉంటుందని సీబీజీఏ స్పష్టం చేసింది.

ఫౌండేషన్ స్కూళ్లుగా అంగన్‌వాడీలు

ఇక అంగన్‌వాడీల ద్వారా మహిళలు, పిల్లల్లో సంపూర్ణ ఆరోగ్యం, పిల్లలు మేధోపరంగానే కాక శారీరకాభివృద్ధికి వీలుగా సంపూర్ణ పోషణ, పాఠశాలల అభివృద్ధికి నిర్దేశించిన నాడు–నేడు పథకాన్ని అంగన్‌వాడీలకు వర్తింపచేసి వాటిని ఫౌండేషన్ స్కూళ్లుగా తీర్చిదిద్దిస్తున్నారు. వీటిల్లోని పిల్లల కోసం ఏటా రూ.1,800 కోట్లకు పైగా ఖర్చు చేయిస్తున్నారు. అలాగే, బాలలు, వారి తల్లుల పౌష్టికతకోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలతో వారిని ఆదుకుంటున్నారు. ఇలా రాష్ట్రంలో దాదాపు 35 లక్షలకు పైగా గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం పోషకాహారాన్ని అందిస్తోంది. వారిలో రక్తహీనత, పోషకాహార లోపం నివారణతోపాటు ఆరోగ్య వంతమైన సమాజం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

కేంద్రం కన్నా ముందుగానే ఏపీలో..

ఏపీ సర్కారు మాత్రం మిగతా రాష్ట్రాలు, కేంద్రం కన్నా అత్యధిక నిధులను వెచ్చిస్తోంది. గతంలో ఎన్నడూలేని రీతిలో దేశంలోనే రికార్డుస్థాయిలో పిల్లల్లో పౌష్టికత పెంపు, పూర్వప్రాథమిక విద్యకు బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయిస్తోంది. ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ (పూర్వప్రాథమిక విద్య) విషయంలో కేంద్ర ప్రభుత్వం కన్నా ముందే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టడమే కాకుండా అందుకు తగ్గట్లుగా అత్యధిక నిధులను ఖర్చు చేయించారు. అలాగే, జాతీయ నూతన విద్యావిధానంలో ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని సూచించగా అంతకు ముందుగానే రాష్ట్రంలో దాన్ని సీఎం జగన్ అమల్లోకి తేవడం విశేషం. 3–8 ఏళ్లలోపు పిల్లల్లో మేధోవృద్ధి ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో వారికి చదువులకు సంబంధించిన పూర్వ ప్రాథమిక పరిజ్ఞానం అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రీప్రైమరీ విధానానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టించారు.

పండ్ల తోటలకు ప్రభుత్వ తోడ్పాటు



పిచ్చిరెడ్డి



బాలచెన్నయ్య

■ ఈ రైతు పేరు ఉడుముల పిచ్చిరెడ్డి. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం రాచకొండ స్వగ్రామం. 2019 వరకు తనకున్న రెండెకరాల్లో మిర్చి, పత్తి లాంటి వాణిజ్య పంటలు సాగు చేసేవాడు. నాటుకునే మొక్కలు మొదలు.. పండ్ల తోట ద్వారా ఫలసాయం వచ్చే దాకా వివిధ రూపాల్లో ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని తెలుసుకుని 2020లో తైవాన్ జామ పంట సాగు చేశాడు. మొక్కలు తెచ్చుకోవడానికి ప్రభుత్వమే డబ్బులిచ్చింది. నాటేటప్పుడు గుంతల ఖర్చు, తర్వాత కలుపు తీసేందుకు కూలి డబ్బులు, అవసరమైనప్పుడు నీళ్లకు డబ్బులిచ్చింది. మొక్కలు నాటిన ఏడు నెలల నుంచే ఫలసాయం రావడం మొదలైంది. కాయల కోత ఖర్చులు పోను ఏటా రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షల దాకా మిగులుతోంది. గతంలో మిర్చి, పత్తి పంటలు వేసినప్పటి కంటే ఇప్పుడే నికర ఆదాయం వస్తోందని పిచ్చిరెడ్డి ఆనందంగా చెబుతున్నాడు. ఇదే జిల్లా పీసీపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వీరపునేని బాలచెన్నయ్య తన పొలం, తన సోదరుడి పొలం.. మొత్తం రెండెకరాల్లో 2021 జూన్‌లో 800 తైవాన్ జామ మొక్కలు నాటాడు. గుంతలు తీసేందుకు ప్రభుత్వం రూ. 50 వేలు ఆర్థిక సాయం చేసింది. కాపలా, నీటి తడుల కోసం ఇప్పటి దాకా రూ.72 వేలు ఇచ్చింది. ప్రస్తుతం పంట తీరును బట్టి ఎకరాకు రూ.50 వేలకు పైగా నికర ఆదాయం వస్తుందని సంతోషంగా చెబుతున్నాడు.

- మూడేళ్లలో 1.75 లక్షల ఎకరాల్లో సాగు
- 1,18,842 మంది రైతులకు రూ.400 కోట్ల సాయం
- ఏటా రూ.1000 కోట్ల ఆదాయం
- ఈ ఏడాది కూడా అన్ని జిల్లాల్లో కొనసాగుతున్న రైతుల గుర్తింపు ప్రక్రియ



ప్రకాశం జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన వీరపునేని బాలచెన్నయ్య తైవాన్ జామ తోట

సాక్షి, అమరావతి : మెట్ట భూముల్లో వర్షాధారంగా కంది, పత్తి వంటి పంటలు పండించుకునే రైతులు 1,18,842 మందికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడేళ్లుగా పండ్ల తోటల పెంపకానికి పూర్తి స్థాయిలో ఆర్థిక తోడ్పాటును అందజేసింది. మొక్కలు నాటుకోవడానికి గుంతలు తవ్వడం మొదలు.. మొక్కల కొనుగోలు, నాటిన మొక్కలకు నీటి తడుల ఖర్చు, పెంపకంలో అవసరమయ్యే ఎరువు ఖర్చుల వంటి వాటన్నింటికీ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం చేసింది. మూడేళ్లలో రైతులకు ఎకరాకు రూ.1,35,141 దాకా లబ్ధి చేకూర్చింది. ప్రభుత్వం అందజేస్తోన్న ఆర్థిక సహాయంతో ఆగస్టు 2019 – 2022 మార్చి మధ్య 1,18,842 మంది రైతులు 1,75,493 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేశారు. ఇందుకోసం ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు రూ.400.28 కోట్లు ఆర్థిక సహాయం అందజేసిందని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది కూడా పండ్ల తోటల సాగుకు ముందుకొచ్చే రైతులను గుర్తించే ప్రక్రియ అన్ని జిల్లాల్లో కొనసాగుతుందని చెప్పారు.

మూడో వంతు మామిడి సాగే

మామిడి, జీడిమామిడి, బత్తాయి, నిమ్మ, జామ, సపోట, కొబ్బరి, దానిమ్మ, రేగు, సీతాఫలం, నేరేడు, ఆయిల్ పామ్, అంజూర వంటి పండ్ల మొక్కల పెంపకానికి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తోంది. పండ్ల తోట సాగు చేసేందుకు ముందుకొచ్చే రైతుకు తొలి ఏడాది రూ.65 వేల దాకా, రెండో ఏడాది మరో రూ.35 వేలు, మూడో ఏడాది రూ.33-34 వేల మధ్య ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని అధికారులు వెల్లడించారు. మూడేళ్లుగా ఈ పథకం ద్వారా 33 శాతం మంది రైతులు మామిడి తోటలనే సాగు చేశారని అధికారులు వెల్లడించారు. 2019లో 20,824 ఎకరాల్లో, 2020లో 22,147 ఎకరాల్లో మామిడి తోటలు సాగయ్యాయి.

ఏటా రూ.1000 కోట్ల ఆదాయం

మామిడి, జీడి, కొబ్బరి పంటలను సాగు చేసుకునే రైతులకు ఏటా ఎకరాకు రెండు లక్షల దాకా నికర ఆదాయం ఉంటుంది. మార్కెట్‌లో వివిధ రకాల పండ్లకు ఉన్న డిమాండ్ మేరకు పంట తక్కువ వచ్చే ఏడాది కూడా ఎకరాకు లక్ష ఆదాయం గ్యారంటీగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. పండ్ల తోటలు సాగు చేసిన వారిలో దాదాపు మూడో వంతు మంది రైతులు ఏటా నికర ఆదాయం పొందుతున్నారు. వీరి ఆదాయం ఏటా రూ.1,000 కోట్లకు తక్కువ లేదన్నది అంచనా అని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు వెల్లడించారు.

● తెలంగాణ

వ్యాపారం.. లాభాపేక్ష మాత్రమే కాకూడదు

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

హైదరాబాద్: వ్యాపారంలో లాభాపేక్ష మాత్రమే ప్రాధాన్యంకాకూడదని.. సమాజంలోని అసమానతలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో 'లీడర్‌షిప్ సమ్మిట్–2022'ను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వ్యాపార విద్య చదివే విద్యార్థులకు సైతం రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రాయోజిత వ్యాజ్యాలను నిలిపివేయాలని నిర్ణయించుకుంటే న్యాయవ్యవస్థలో సగం సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. 75 ఏళ్ల స్వాతంత్య్రం తర్వాత కూడా ఈ దేశంలో న్యాయపరమైన మౌలిక సదుపాయాల స్థితి ఇంకా కొనసాగుతోందన్నారు. పెండింగ్ కేసులు న్యాయవ్యవస్థకు ఎప్పుడూ ఒక సవాల్‌గానే ఉంటాయన్నారు. వాటిని తగ్గించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

వారిని ఆర్జిత సేవలకు అనుమతించండి

- టీటీడీకి హైకోర్టు ఆదేశం
- మూడు నెలల్లోగా వారికి సేవల భాగ్యం కలిగించాలని తీర్పు

సాక్షి, అమరావతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సేవ నిమిత్తం 14 ఏళ్ల క్రితమే ఆర్జిత సేవల టికెట్లు బుక్ చేసుకుని, కోవిడ్ వల్ల ఆ సేవలు పొందలేక పోయిన భక్తులకు మరో అవకాశం కల్పించకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఉభయ పక్షాలకు అనువైన తేదీన భక్తులు ఎంచుకున్న ఆర్జిత సేవల భాగ్యాన్ని కల్పించాలని, ఈ మొత్తం ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని టీటీడీని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల తీర్పు వెలువరించారు. విశాఖపట్నానికి చెందిన ఆర్.ప్రభాకరరావు శ్రీవారి 'మేల్‌చాట్' వస్త్రం సేవకు 2007లో టికెట్ బుక్ చేసుకున్నారు. ఆయనకు 2021 డిసెంబరు 17న ఈ సేవ పొందే అవకాశం దక్కింది. అయితే కోవిడ్ వల్ల ఈ సేవను టీటీడీ రద్దు చేసింది. దీని స్థానంలో బ్రేక్ దర్శనం కల్పిస్తామని లేదా డబ్బు వాపసు ఇస్తామని తెలిపింది. మరికొందరు భక్తులు కూడా పూరాభిషేకం, వస్త్రాలంకరణ తదితర సేవలకు టికెట్లు బుక్ చేసుకోగా, టీటీడీ వాటిని కోవిడ్ కారణంగా రద్దు చేసింది. దీంతో వారంతా హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు సీహెచ్ ధనుంజయ్, ఎం.విద్యాసాగర్ తదితరులు వాదనలు వినిపించగా, టీటీడీ తరఫున న్యాయవాది ఎ.సుమంత్ వాదనలు వినిపించారు. ఈ వ్యాజ్యాలన్నింటిపై ఉమ్మడిగా విచారణ జరిపిన జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తీర్పు వెలువరించారు. పిటిషనర్ల ఆర్జిత సేవల రద్దుకు టీటీడీ చెబుతున్న కారణాల్లో నిజాయితీ, సదుద్దేశం కనిపించడం లేదని న్యాయమూర్తి ఆ తీర్పులో పేర్కొన్నారు. గతంలో బుక్ చేసుకున్న టికెట్లను రద్దు చేసి వారికి ఆర్జిత సేవల అవకాశాన్ని తిరస్కరించిన టీటీడీ, మరోవైపు కొత్తగా భక్తులకు ఆర్జిత సేవా టికెట్లను విక్రయిస్తోందని, ఇది పిటిషనర్ల చట్టబద్ధమైన నిరీక్షణ హక్కును హరించడమే అవుతుందని తెలిపారు. పిటిషనర్ల ఆర్జిత సేవల టికెట్లను రద్దు చేస్తూ టీటీడీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు.

చైల్డ్ పోర్నోగ్రఫీ నియంత్రణ.. కృష్ణా, చిత్తూరు జిల్లాల్లో సీబీఐ దాడులు

సాక్షి, అమరావతి: బాలల నీలిచిత్రాల (చైల్డ్ పోర్నోగ్రఫీ)ను డౌన్‌లోడ్ చేసుకుంటున్న వారిపై సీబీఐ దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించింది. ఇందుకోసం రూపొందించిన ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ నీలిచిత్రాలను డౌన్‌లోడ్ చేసుకుంటున్న ఐపీ అడ్రస్‌లను గుర్తించి ఈ దాడులు చేసింది. ఇందులో భాగంగా ఏపీలో కూడా కృష్ణా, చిత్తూరు జిల్లాల్లో ఈ దాడులు చేపట్టింది. ఇటువంటి వీడియోలు డౌన్‌లోడ్‌చేసుకుంటున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించింది. దేశవ్యాప్తంగా రెండు కేసులు నమోదు చేసింది.

శ్రీశైలానికి తగ్గిన వరద

శ్రీశైలం ప్రాజెక్ట్/విజయపురిసౌత్(మాచర్ల): శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం తగ్గింది. జూరాల ప్రాజెక్టులో శుక్రవారం గేట్లను మూసివేసి, విద్యుత్ ఉత్పత్తి ద్వారా వచ్చిన నీటిని మాత్రమే శ్రీశైలానికి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు శనివారం సాయంత్రానికి జూరాల, సుంకేసుల నుంచి 50,933 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. రెండు విద్యుత్ కేంద్రాల్లో ఉత్పాదన కొనసాగుతోంది. శుక్రవారం నుంచి శనివారం వరకు కుడిగట్టు కేంద్రంలో 14.746 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు కేంద్రంలో 17.137 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ఉత్పాదన అనంతరం 66,999 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 13,250 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1,688 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కుల నీటిని వదిలారు. ప్రస్తుతం జలాశయంలో 213.4011 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, డ్యాం నీటిమట్టం 884.60 అడుగులకు చేరుకుంది. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయంలో 590 అడుగులకు నీటిమట్టం చేరడంతో నాలుగు రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 32,400 క్యూసెక్కులు కృష్ణానదిలోకి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం కుడి, ఎడమ గట్టు విద్యుత్ ఉత్పాదనతోపాటు ఉపనదులు, వాగులు, వంకల ద్వారా వచ్చే నీటితో కలిపి సాగర్ జలాశయానికి 86,648 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. విద్యుత్ ఉత్పాదన ద్వారా వచ్చిన 33,373 క్యూసెక్కులు నీటిని కూడా కృష్ణానదిలోకి విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ కాలువలతోపాటు ఏఎమ్మార్పీ వరద కాలువలకు 20,857 క్యూసెక్కులు వదిలారు.


సాగర్ వద్ద నాలుగు గేట్ల ద్వారా విడుదలవుతున్న వరదనీరు

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- ప్రజలకు మెరుగైన సేవలందించండి
- డాక్టర్లు, సిబ్బందికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆదేశం
- విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

లబ్బీపేట (విజయవాడతూర్పు): విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని డాక్టర్లు, సిబ్బందిని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని హెచ్చరించారు. పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలోని సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో శనివారం ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుతో కలిసి మంత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఓపీల వద్ద ఉన్న రోగులను వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా? అని రోగులను మంత్రి ప్రశ్నించారు. అలాంటిదేమీ లేదని రోగులు, వారి బంధువులు జవాబిచ్చారు. మందులు ఇస్తున్నారా.. అని మంత్రి ప్రశ్నించగా.. అన్నీ ఉచితంగానే ఇస్తున్నట్లు రోగులు తెలిపారు. అనంతరం ఎంఆర్ఐ స్కానింగ్, సూపర్ స్పెషాలిటీ సేవల విభాగాలతోపాటు పలు వార్డులను మంత్రి రజిని పరిశీలించారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులెవ్వరికీ మందులు, పరీక్షలు బయటకు రాయొద్దని.. ఆస్పత్రిలోనే ఉచితంగా ఇవ్వాలని సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మికి స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్ వైద్య, ఆరోగ్య రంగానికి ఏటా రూ.13 వేల కోట్లు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ స్థాయిలో గత పాలకులెవ్వరూ ప్రజల ఆరోగ్యం కోసం ఖర్చు చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ లక్ష్యానికి అనుగుణంగా.. రోగులకు మెరుగైన సేవలందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందన్నారు.


రోగులతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

లోన్ యాప్ కేసులో ప్రత్తిపాడు యువకులు

ప్రత్తిపాడు: లోన్ యాప్ కేసులో గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన ఇద్దరు యువకులను అనకాపల్లి జిల్లా పరవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువతి లోన్ యాప్ ద్వారా కొంత రుణం తీసుకుంది. సకాలంలో సొమ్ము చెల్లిస్తూ వస్తున్నప్పటికీ న్యూడ్ ఫోటోల పేరిట బెదిరిస్తూ తమకు డబ్బులు పంపాలంటూ లోన్ యాప్ కు చెందిన కొందరు యువతిని బెదిరిస్తున్నారు. దీంతో యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణలో లోన్ యాప్‌కు ప్రత్తిపాడుకు చెందిన ఓ యువకుడి బ్యాంక్ అకౌంట్ ఖాతా లింక్ అయ్యి ఉండటంతో పోలీసులు ప్రత్తిపాడుకి చెందిన ఇద్దరు యువకులను శనివారం అదుపులోకి తీసుకున్నారు.



యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము. పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము.

– క్రైస్తవ ధర్మం

సచిన్ పైలట్ (కాంగ్రెస్ ఎమ్మెల్యే)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

అశోక్ గెహ్లోత్ కొంతకాలంగా జైపూర్‌లోని సివిల్ లైన్స్ ఏరియాలో అస్థిమితంగా కారెక్కుతూ, కారు దిగుతూ కనిపిస్తున్నారు. తానొకవేళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గెలిచి, ఢిల్లీ వెళ్లవలసి వస్తే, నేనెక్కడ రాజస్థాన్‌కు సీఎంని అయిపోతానోనన్న కలవరం తప్ప ఆయన అస్థిమితానికి మరొక కారణం ఉంటుందని నేను అనుకోను.

సివిల్ లైన్స్ ఏరియాలోనే బంగళా నెంబర్ 8లో గెహ్లోత్ ఉంటారు. నెంబర్ 11లో నేనుంటాను. అక్కడే 49లో సీపీ జోషీ, 18లో రఘు శర్మ ఉంటారు. జోషీ, శర్మల్లో ఒకరిని సీఎంగా పెట్టి తను దేశ రాజధానికి వెళ్లిపోతే ఐదేళ్ల తర్వాత మళ్లీ 2028లో రాజస్థాన్‌కు తను సీఎంగా రావచ్చన్నది గెహ్లోత్ ఆలోచన అని.. నా బర్త్ డేకి గెహ్లోత్ కంట పడకుండా వచ్చినప్పుడు గిరిరాజ్ సింగ్ మలింగ అనడం నాకు జ్ఞప్తికి వచ్చింది.

జోషీ, శర్మ ఇద్దరూ గెహ్లోత్‌కి బాగా కావలసినవాళ్లు. జోషీ అయితే రాహుల్‌కి కూడా కావలసినవారు. 2008లో జోషీ కనుక ఒక్క ఓటుతో ఎమ్మెల్యేగా ఓడిపోకుండా ఉంటే రాహుల్ ఆయన్నే రాజస్థాన్ సీఎంని చేసి ఉండేవారు. జోషీ ఓడిపోయారు కనుక గెహ్లోత్ సీఎం



అయ్యారు. ఇప్పుడు గెహ్లోత్ రాజస్థాన్‌ని వీడిపోతున్నారు కనుక జోషీ సీఎం అవుతారు. ఇదీ గెహ్లోత్ లెక్క.

మలింగ నా బర్త్ డేకి గెహ్లోత్ కంట పడకుండా రావడం ఎందుకంటే మలింగ గెహ్లోత్ క్యాంప్ ఎమ్మెల్యే. రెండేళ్ల క్రితం నాపై గెహ్లోత్‌కు చెప్పిన మలింగ.. రెండేళ్ల తర్వాత ఇప్పుడు గెహ్లోత్‌పై నాకు చెప్పడానికి వచ్చారంటే నేను సీఎంని కాబోతున్నానని అనుకుని ఉండాలి. లేదంటే, గెహ్లోతే నా బర్త్‌డేకి ఎవరెవరు వచ్చారో చూసి రమ్మని ఆయన్ని పంపించి ఉండాలి.

భారత్ జోడో యాత్ర మొదలైన రోజే నా బర్త్ డే కూడా! గెహ్లోత్‌కి అది అపశకునంలా అనిపించి ఉండొచ్చు. ఆ రోజు నేను కన్యా కుమారిలో ఉండాలి కనుక ఎమ్మెల్యేలంతా ముందురోజే కేక్ కట్ చేయడానికి ఇంటికి వచ్చేశారు. సిల్వర్ లైన్ ఏరియాలోని సీఎం బంగళా, రాజ్‌భవన్, మంత్రుల ఇళ్లు అన్నీ ట్రాఫిక్‌తో బ్లాక్ అయిపోయాయి. గెహ్లోత్ ప్రభుత్వంలోని ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలలో ఒకరు ఆరోజు నాతోనే ఉన్నారు.

"మొత్తం 21 మంది ఎమ్మెల్యేలు సచిన్‌బాబూ!" అన్నారు నవ్వుతూ హేమారామ్ చౌదరి, బ్రిజేంద్ర సింగ్ ఓలా, మురారీలాల్ మీనా! ముగ్గురూ ప్రస్తుతం మంత్రివర్గంలో ఉన్న సీనియర్ లీడర్‌లు. గెహ్లోత్‌పై 2020 తిరుగుబాటులో నాతో ఉన్నవారు. నాతో కలిపి 19 మందిమి ఆ తిరుగుబాటులో ఉన్నాం. వారిలో 14 మంది నా బర్త్‌డేకి వచ్చారు.

రాని మిగతా నలుగురిలో భన్వర్‌లాల్ ఒకరు. ఆయన గెహ్లోత్ క్యాంప్‌లోకి వెళ్లిపోయారు. విశ్వేంద్ర సింగ్ తటస్థంగా ఉండిపోయారు. రమేశ్ మీనా ఏదో పనిలో పడిపోయారు. మరొకరు కరోనాతో ఈ లోకాన్నే వదిలి వెళ్లారు. వచ్చిన ఏడుగురు కొత్తవాళ్లలో మలింగతో కలిపి ఐదుగురు గెహ్లోత్ వర్గం. తక్కిన ఇద్దరు ఇండిపెండెంట్‌లు.

"ఇదొక సంకేతంలా ఉంది సచిన్ బాబూ.. ఇంతమంది రావడం.." అన్నారు బ్రిజేంద్ర సింగ్ ఓలా.. నవ్వుతూ.

"దేనికి సంకేతం అంటారూ.." అని మురారీలాల్ మీనా.

"కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా గెహ్లోత్ తిరుగులేని మెజారిటీతో గెలవబోతున్నారని.." అంటూ పెద్దగా నవ్వారు హేమారామ్ చౌదరి.

నామినేషన్‌లు మొదలయ్యాయి. గెహ్లోత్‌కి పోటీగా శశి థరూర్, దిగ్విజయ్ సింగ్, మనీశ్ తివారీ, కమల్‌నాథ్, పృథ్వీరాజ్ చవాన్, ముకుల్ వాస్నిక్, మల్లికార్జున్ ఖర్గే... ఎంతమంది దిగినా, తనకు తప్ప వారిలో ఎవరికైనా ఓటేయమని ఓటర్ల జాబితాలోని తొమ్మిదివేల మందికీ పేరు పేరునా గెహ్లోత్ ఫోన్ చేయించి చెప్పించినా చెప్పిస్తారు.

ఆయనకిప్పుడు ఓటమి ముఖ్యం!

కన్నీటి మడుగులో మొసళ్లు!

రాజీవ్‌గాంధీ మన దేశానికి ఐదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. టెలీకమ్యూనికేషన్స్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా వీస్తున్న కొత్త గాలులకు ఆయన కాలంలోనే భారత్ తెరచాప లెత్తింది. నూతన ఆర్థిక పంథా వైపు అప్పుడే దేశం అడుగులు వేసింది. ఆ తొలి అడుగులే తదనంతర కాలంలో సంస్కరణల ప్రస్థానంగా మారాయన్న సంగతిని అందరూ అంగీకరిస్తున్నారు. దురదృష్టవశాత్తు చిన్నవయసులోనే రాజీవ్ తీవ్రవాదుల రక్తదాహానికి బలయ్యారు. భారత క్రీడారంగంలో ఒక అత్యున్నత పురస్కారాన్ని రాజీవ్ పేరు మీద ఆయన జ్ఞాపకార్థం పీవీ నరసింహారావు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 'రాజీవ్ ఖేల్‌రత్న' పేరుతో క్రీడారంగ పురస్కారాలకు తలమానికంగా ముప్పయ్యేళ్లపాటు ఈ అవార్డు కొనసాగింది.

ఏడాది కింద నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులో రాజీవ్ పేరును తొలగించి ధ్యాన్‌చంద్ పేరును చేర్చింది. భారతదేశ క్రీడారంగ కీర్తి పతాకాన్ని దేశదేశాల్లో సమున్నతంగా ఎగరేసిన హాకీ ఎవరెస్ట్ ధ్యాన్‌చంద్. ఈ పేరు మార్పు వల్ల దేశంలో ఎక్కడా అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపడానికి, పోరాట పటిమను రగల్చడానికి ధ్యాన్‌చంద్ పేరే సరైనదని బుద్ధిజీవులందరూ భావించారు. ఈ పేరు మార్పు వల్ల రాజీవ్‌గాంధీకి అవమానం జరిగినట్టుగా ఎవరూ అనుకోలేరు. ఆయన ప్రతిష్ఠ మసకబారలేదు. ఆయన ఘనతలకు మకిలంటలేదు. రాజీవ్‌గాంధీ ప్రత్యేకతలూ, విజయాలు చెక్కుచెదరలేదు. క్రీడారంగ మకుటంపైకి మాత్రం చేరవలసిన రత్నమే చేరింది.



జనతంత్రం

వర్ధెల్లి మురళి

దాదాపుగా ఇటువంటి సన్నివేశమే ఈ వారం ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కృతమైంది. ఎన్టీఆర్ పేరు స్థానంలో రాష్ట్ర ఆరోగ్య విశ్వవిద్యాలయానికి వైఎస్సార్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును కూడా ఆమోదించింది. తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం అంతరాంతరాల్లో మాత్రం ఈ పరిణామం కొంత ఉపశమనాన్నీ, సాంత్వననూ కలిగించింది. ప్రవాహంలో కొట్టుకుపోయేవాడి చేతికి గడ్డిపరక దొరికితే కలిగే ఉపశమనం లాంటిది. ఆ పార్టీలో, దాని అనుబంధ ఎల్లో కూటమిలో సదరు గడ్డిపరక ఎన్నెన్నో భావాల్ని, ఊహల్ని ఎగదోసింది.

ఈ గడ్డిపరకే బ్రహ్మాస్త్రమై మండి రాష్ట్రం రావణకాష్ఠమై కాలుగాక! ధర్నాలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలతో జనజీవనం అట్టుడికిపోవుగాక! సప్త సముద్రాలు ఉప్పొంగి విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా పనికిరాకుండా చేయుగాక! జన సమ్మర్దం చెలరేగి తక్షణం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గద్దె దిగును గాక! మన చంద్రన్న అధికారం స్వీకరించాలనీ ఊరూవాడా ఏకమై అర్జీలు పెట్టుగాక! ఈ రకమైన మంత్రాలు పఠించి వారు గడ్డిపరకను ప్రయోగించారు. ఒకరో ఇద్దరో మంత్రాలు చదవడం కాదు... వేద పఠనం మాదిరిగా సామూహిక మంత్ర పఠనాలు చేయించారు. పత్రికా కార్యాలయాల్లో, టీవీ చర్చల్లో ఈ సామూహిక మంత్ర పఠన, విలేఖన కార్యక్రమాలు జరిగాయి. ఇతర రాజకీయ పార్టీలను సమీకరించి వారి చేతనూ పఠింపజేశారు. తటస్థుల పేరుతో ఇంకొందర్ని అద్దెకు తెచ్చి చదివింపులు చేయించారు.

మన సినిమాల్లో సతీసావిత్రి, సతీ సక్కుబాయి వంటి నాయికలు మంత్రతుల్యమగు ఇటువంటి శాపనార్థాలను పెట్టడంలో ప్రసిద్ధి చెందారు. ఈ మంత్ర శాపాలకు ముందు వారు విధిగా 'నేనే పతివ్రతను అగుదునేని' అంటూ తమ మహత్తును షరతుగా విధించేవారు. ఎల్లో కూటమి ఈ షరతును పెట్టలేదు. ఎందుకో జడుసుకున్నట్టుంది. మంత్రాలకు చింతకాయలే రాలవంటారు. ఇక గడ్డిపరకలు బ్రహ్మాస్త్రాలవుతాయా? అవలేదు. అక్కడక్కడా ఒక్కపూట ధర్నాలకే శక్తులుడిగిపోయాయి. ఇప్పుడు ఎన్టీఆర్‌ను నిజంగా అవమానించింది ఎవరు అనే చర్చ మొదలైంది. అదేదో సినిమాలో ఓ కామెడీ రౌడీ ఉంటాడు. ఆ ముఠా మీద హీరో కాల్పులు జరుపుతాడు. అందరూ పడిపోతారు. ఈ కామెడీ రౌడీ ఒక్కడే నిలబడి ఉంటాడు. 'అన్నియ్యా! అందర్నీ చంపేశావు, నన్నొక్కడినే వదిలేశావు ఎందుకన్నియ్యా?' అని అడుగుతాడు కామెడీ రౌడీ. 'ఒరేయ్! నీకు బాగా కొవ్వెక్కువై తెలియడం లేదు కానీ, నీకు బుల్లెట్ దిగి చాలాసేపైంద'ంటాడు హీరో. ఎన్టీఆర్‌కు అవమానం అనే విషయంలో బుల్లెట్ దిగింది తమకేనన్న విషయం రెండు రోజుల తర్వాత గానీ ఎల్లో కూటమికి అర్థం కాలేదు.

ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుపై శాసనసభలో సాక్షాత్తు ముఖ్యమంత్రే వివరణ ఇచ్చారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి స్వయంగా వైద్యుడు. రాజకీయాల్లోకి రాకముందు పేదల వైద్యుడిగా ప్రసిద్ధికెక్కారు. కేవలం ఒక్క రూపాయి ఫీజుతోనే రోగుల్ని పరీక్షించేవారు. అదీ ఇవ్వలేనివారిని ఉచితంగానే చూసేవారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత ఆరోగ్య రంగంలో అప్పటికి అనూహ్యమైనటువంటి మార్పుల్ని తీసుకొచ్చారు. ఈ మార్పుల వెనుకనున్న ఆలోచనలకు ఆయన చేసిన పాదయాత్ర పాదు చేసింది. వైద్యరంగం కార్పొరేటీకరణ జడలు విప్పిన రోజులవి. ప్రభుత్వం అనధికారికంగా ఆ రంగాన్ని వదిలివేస్తున్న సమయమది. పెద్ద రోగమొస్తే ఆస్తులమ్ముకోవడం, అవీ లేకుంటే చావు కోసం ఎదురు చూడటం తప్ప మరో దారీతెన్నూ లేని దయనీయమైన కాలం అది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పాడుకాలపు కృతికర్త మరెవరో కాదు... నారా చంద్రబాబు నాయుడు!



దైన్యాన్ని కళ్లారా చూసిన డాక్టర్ నాయకుని గుండెకు తట్టిన తక్షణ తరుణోపాయం – ఆరోగ్యశ్రీ. ప్రజారోగ్యానికి ఇది సంజీవని మూలికలా పనిచేసింది. తదనంతర కాలంలో యావత్తు భారతావనికే ఆదర్శంగా నిలబడిపోయిన పథకమిది. అలాగే 108, 104 ఎమర్జెన్సీ సర్వీసులు. ఇప్పుడు ప్రతి రాష్ట్రం ఏదో ఒక స్థాయిలో అమలుచేయక తప్పని పరిస్థితిని ఈ సర్వీసులు కల్పించాయి. ఈ కార్యక్రమాల అమలు ద్వారా డాక్టర్ రాజశేఖర రెడ్డి రోగుల పాలిటి ఆత్మబంధువుగా, పేదల

ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుపై శాసనసభలో సాక్షాత్తు ముఖ్యమంత్రే వివరణ ఇచ్చారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి స్వయంగా వైద్యుడు. రాజకీయాల్లోకి రాకముందు పేదల వైద్యుడిగా ప్రసిద్ధికెక్కారు. కేవలం ఒక్క రూపాయి ఫీజుతోనే రోగుల్ని పరీక్షించేవారు. అదీ ఇవ్వలేనివారిని ఉచితంగానే చూసే వారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత ఆరోగ్య రంగంలో అప్పటికి అనూహ్యమైనటువంటి మార్పుల్ని తీసు కొచ్చారు. ఈ మార్పుల వెనుకనున్న ఆలోచనలకు ఆయన చేసిన పాదయాత్ర పాదు చేసింది. వైద్య రంగం కార్పొరేటీకరణ జడలు విప్పిన రోజులవి. ప్రభుత్వం అనధికారికంగా ఆ రంగాన్ని వదిలివేస్తున్న సమయమది. పెద్ద రోగమొస్తే ఆస్తులమ్ము కోవడం, అవీ లేకుంటే చావు కోసం ఎదురు చూడటం తప్ప మరో దారీతెన్నూ లేని దయనీయమైన కాలం అది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ పాడుకాలపు కృతికర్త మరెవరో కాదు... నారా చంద్రబాబు నాయుడు!

దైన్యాన్ని కళ్లారా చూసిన డాక్టర్ నాయకుని గుండెకు తట్టిన తక్షణ తరుణోపాయం – ఆరోగ్యశ్రీ. ప్రజారోగ్యానికి ఇది సంజీవని మూలికలా పని చేసింది. తదనంతర కాలంలో యావత్తు భారతా వనికే ఆదర్శంగా నిలబడిపోయిన పథకమిది. అలాగే 108, 104 ఎమర్జెన్సీ సర్వీసులు. ఇప్పుడు ప్రతి రాష్ట్రం ఏదో ఒక స్థాయిలో అమలుచేయక తప్పని పరిస్థితిని ఈ సర్వీసులు కల్పించాయి. ఈ కార్యక్రమాల అమలు ద్వారా డాక్టర్ రాజశేఖర రెడ్డి రోగుల పాలిటి ఆత్మ బంధువుగా, పేదల పాలిటి పెన్నిధిగా అవతరించారు. అందువల్లనే ఆయన చనిపోయినప్పుడు తెలుగునాట ప్రతి ఇంటి గడపపై శోకదేవత భైఠాయించింది. అందుకే అన్ని వందల గుండెలు పగిలిపోయాయి.

పాలిటి పెన్నిధిగా అవతరించారు. అందువల్లనే ఆయన చనిపోయినప్పుడు తెలుగునాట ప్రతి ఇంటి గడపపై శోకదేవత భైఠాయించింది. అందుకే అన్ని వందల గుండెలు పగిలిపోయాయి.

ప్రజారోగ్య రంగానికి డాక్టర్ వైఎస్సార్ చేసిన సేవలు వాటికవే చాలు... హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడానికి! కానీ, అంతమాత్రం చేతనే మార్చలేదు. కథ చాలా ఉన్నది. వైఎస్సార్ పేరుతో ఏర్పడిన రాజకీయ పార్టీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నది. ఆయన కుమారుడు ముఖ్యమంత్రిగా, రాష్ట్రంలో తిరుగులేని నేతగా ఉన్నారు. ఆయన ఇప్పుడున్న సమాజాన్ని సమూలంగా విప్లవీకరించి సమున్నతంగా నిలబెట్టడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకోసం వివిధ కీలక రంగాలతోపాటు ప్రజారోగ్య వైద్య వ్యవస్థలో కూడా ఒక మహోద్యమానికి శ్రీకారం చుట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బయ్యేళ్లలో రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటైతే ఇప్పుడు ఒకేసారి 17 కాలేజీలను జగన్ ప్రారంభించారు. 16 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి 'నాడు–నేడు' పేరుతో ప్రజారోగ్య వ్యవస్థను ప్రజలకు చేరువ చేశారు. గ్రామాల్లో కొత్తగా 1032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌ను ఏర్పాటు చేశారు. అక్కడ ఒక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్ నిరంతరం అందుబాటులో ఉంటారు. 14 రకాల వైద్య పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉండాలని నిర్దేశించారు.

రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నవీకరించారు. ఆ కేంద్రాల్లో గతంలో 'డాక్టర్ వస్తాడో రాడో' అనే పరిస్థితి. 'నర్సు ఉంటుందో ఉండదో' తెలియని అనిశ్చిత వాతావరణం ఉండేది. అందువల్ల ఖర్చయినా సరే, చిన్న రోగాలకు సైతం జనం ప్రైవేట్ బాట పట్టేవారు. ఇప్పుడు నిర్దేశించిన కార్యక్రమం ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇద్దరు డాక్టర్లు, నర్సులు సహా పన్నెండుమంది సిబ్బంది ఉంటారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలను ఇద్దరు డాక్టర్ల మధ్య విభజిస్తారు. ఒక డాక్టర్ కేంద్రంలో ఓపీని చూస్తుంటే, మరో డాక్టర్ 104 మొబైల్ సిబ్బందితో కలిసి తనకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తారు. పెద్ద రోగాలతో బాధపడుతున్న వారి గృహాలకు స్వయంగా వెళతారు. మిగిలిన వారిని మొబైల్ దగ్గర పరీక్షించి అవసరమైన మందులు, సలహాలు ఇస్తారు. కొంతకాలం గడిచేసరికి వారికి కేటాయించిన గ్రామాల్లోని రోగులకు సంబంధించిన సమస్త వివరాలు ఆ డాక్టర్‌కు తెలిసిపోతాయి. రోగుల హెల్త్ ప్రొఫైల్ కూడా తయారవుతుంది. ఆచరణలో ఈ ప్రజలందరికీ ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులోకి వచ్చినట్టవుతుంది.

ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటే చాలా ప్రమాదకరమైన జబ్బులను మొగ్గదశలోనే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుంది. ప్రజలకు వ్యయ ప్రయాసల భారం తగ్గుతుంది. ఇప్పుడు పట్టణాలు, నగరాల్లో సైతం ఎగువ మధ్యతరగతి ప్రజలకు కూడా ఒక మంచి ఫిజీషియన్ అపాయింట్‌మెంట్ దొరకడమే కష్టంగా మారింది. ముక్కు నొప్పి వస్తే ముక్కు డాక్టర్ దగ్గరికీ, మోకాళ్లు నొప్పిచేస్తే... చిప్పలు మార్చివేయాలని సలహాలిచ్చే ఆర్థోల దగ్గరికీ, గ్యాస్ట్రబుల్‌తో వెళితే ఇరవై రెండు పరీక్షలు చేసి గుండు గొరిగే పెద్దాసుపత్రుల దగ్గరికీ పరుగెత్తక తప్పడం లేదు. వ్యక్తి ఆరోగ్యాన్ని సమగ్ర దృష్టితో పరీక్షించే ఫిజీషియన్లే దొరకనప్పుడు ఇక ఫ్యామిలీ డాక్టర్ అనే వ్యక్తి ఒక గగన కుసుమం. ఆ గగన కుసుమాన్ని ఇప్పుడు ప్రతి మారుమూల పల్లెలో, నిరుపేదల ఇంటి ముంగిట్లో పూయించడం కోసం ఒక బృహత్తరమైన ఉద్యమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపైకి ఎత్తుకున్నది. ఈ తరహా ప్రజారోగ్య ఉద్యమం భారతదేశంలో న భూతో! ఏ కార్యక్రమమైనా ఉద్యమ రూపు దాలిస్తేనే ప్రజలకు చేరువవుతుంది. ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతుంది. ఉద్యమ రూపు దాల్చాలంటే ఆ కార్యక్రమంలోని పాత్రధారులను ఉత్తేజపరిచే అంశాలు అందుబాటులో ఉండాలి. ఏ ఉద్యమానికైనా తనవైన కొన్ని ప్రతీకలుండాలి. తనదైన కొంత పదజాలం ఏర్పడాలి. తనవైన కొన్ని పేర్లుండాలి. ఉద్యమంలో స్ఫూర్తి నింపగల మూర్తిమత్వం ఉండాలి. ప్రజారోగ్య రంగానికి సంబంధించిన వరకు ఆ మూర్తిమత్వం ఎన్టీఆర్‌లో దొరకదు. వైఎస్సార్‌లో దొరుకుతుంది. అందుకు కారణం ఈ నేపథ్యమంతా!

ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసినంతమాత్రాన ఆయనను అవమానించినట్టు కాదు, ఆయనకు అసలైన అవమానం జీవించి ఉన్నప్పుడే జరిగింది. ఆయన కళారంగంలో ఒక ధ్రువతార. మహానటుడు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడని ఆయన అభిమానులు పిలుచుకుంటారు. అది నిజమే! ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. రాజకీయ రంగంలో కూడా ఆయన తనదైన ముద్ర వేశారు. పేదల సంక్షేమంలో, పాలనా సంస్కరణల్లో తన కాలానికి ఆయన ముందంజలో ఉన్నారు. ఆయన చనిపోయి 26 సంవత్సరాలవుతున్నది. ఇందులో 14 సంవత్సరాలపాటు ఆయన స్థాపించిన పార్టీయే అధికారంలో ఉన్నది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన విశేషంగా ప్రభావితం చేసిన రంగాల్లో ఏదైనా సంస్థకో, పథకానికో తెలుగుదేశం పార్టీ ఆయన పేరు పెట్టి ఉండవలసింది. ఆ పని చేయలేదు. ఎమ్‌జీ రామచంద్రన్‌కు లభించిన 'భారతరత్న' పురస్కారం ఎన్టీఆర్‌కు కూడా రావాలని ఆయన అభిమానుల ఆకాంక్ష. చంద్రబాబు రాష్ట్రపతులనూ, ప్రధానమంత్రులనూ నియమించగల స్థితిలో ఉన్నప్పుడు (ఆయనే చెప్పుకున్నట్టు) ఎన్టీఆర్‌కు 'భారతరత్న' ఇప్పించగలిగేవారు. కానీ ఎందుకు ఇప్పించలేదో

ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసి నంతమాత్రాన ఆయనను అవమానించినట్టు కాదు. ఆయనకు అసలైన అవమానం జీవించి ఉన్నప్పుడే జరిగింది. ఆయన కళారంగంలో ఒక ధ్రువతార. మహానటుడు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడని ఆయన అభిమానులు పిలుచుకుంటారు. అది నిజమే! ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. రాజకీయ రంగంలో కూడా ఆయన తనదైన ముద్ర వేశారు. పేదల సంక్షేమంలో, పాలనా సంస్కరణల్లో తన కాలానికి ఆయన ముందంజలో ఉన్నారు. ఆయన చనిపోయి 26 సంవత్సరాలవుతున్నది. ఇందులో 14 సంవత్సరాల పాటు ఆయన స్థాపించిన పార్టీయే అధికారంలో ఉన్నది. ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆయన విశేషంగా ప్రభావితం చేసిన రంగాల్లో ఏదైనా సంస్థకో, పథకానికో తెలుగుదేశం పార్టీ ఆయన పేరు పెట్టి ఉండవలసింది. ఆ పని చేయలేదు. ఎమ్‌జీ రామ చంద్రన్‌కు లభించిన 'భారతరత్న' పురస్కారం ఎన్టీఆర్‌కు కూడా రావాలని ఆయన అభిమానుల ఆకాంక్ష. చంద్రబాబు రాష్ట్రపతులనూ, ప్రధానమంత్రులనూ నియమించగల స్థితిలో ఉన్నప్పుడు (ఆయనే చెప్పుకున్నట్టు) ఎన్టీఆర్‌కు 'భారత రత్న' ఇప్పించగలిగేవారు. కానీ ఎందుకు ఇప్పించలేదో ఇంతవరకూ ఆయన సంజాయిషీ ఇవ్వలేదు. ప్రజారోగ్య రంగంలో ఎన్టీఆర్ చేసిన కృషి స్వల్పం. హెల్త్ యూని వర్సిటీ మకుటంపైకి ఇప్పుడు అర్హమైన రత్నమే చేరింది. ఒక జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టి ఇప్పటికే ప్రస్తుత ప్రభుత్వం గౌరవించింది. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం 14 ఏళ్లలో ఆ పని కూడా చేయలేకపోయింది.

ఇంతవరకూ ఆయన సంజాయిషీ ఇవ్వలేదు. ప్రజారోగ్య రంగంలో ఎన్టీఆర్ చేసిన కృషి స్వల్పం. హెల్త్ యూనివర్సిటీ మకుటంపైకి ఇప్పుడు అర్హమైన రత్నమే చేరింది. ఒక జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టి ఇప్పటికే ప్రస్తుత ప్రభుత్వం గౌరవించింది. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం 14 ఏళ్లలో ఆ పని కూడా చేయలేకపోయింది.

ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీ నుంచి తొలగించడంపై యాగీ చేసి లబ్ధి పొందాలనుకున్న తెలుగుదేశం ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిందెవరు? ఆయన చావుకు కారకులెవరు? ఆయన పార్టీని అక్రమంగా లాక్కున్నదెవరు? ఆయన జెండానూ, బ్యాంకులో ఉన్న నిధులనూ స్వాధీనం చేసుకున్నదెవరు? ఆయనపై చెప్పులు వేయించిందెవరు? ఎన్టీఆర్‌కు నీతి నియమాలు లేవని 'ఇండియా టుడే'కు ఇంటర్వ్యూలు ఇచ్చింది చంద్రబాబు కాదా? ఎన్టీఆర్ పరువుప్రతిష్ఠలు దిగజార్చేలా నగ్న కార్టూన్లు వేసి దూషణలతో కూడిన రాతలు రాయించింది రామోజీరావు కాదా? దుర్మార్గులు, కపటులు, మోసగాళ్లని చంద్రబాబు, రామోజీలను ఎన్టీఆర్ విమర్శించలేదా? చంద్రబాబు ఒక మీడియా అధిపతితో మాట్లాడుతూ ఎన్టీఆర్‌ను ఉద్దేశించి 'వాడు వీడు' అని అవాకులు చెవాకులు పేలిన వీడియో బయటకు రాలేదా? ఆ వీడియోపై ఇప్పటివరకు వివరణ ఇవ్వలేదెందుకు? ఈ రకమైన ప్రశ్నలతో, నాటి పేపర్ల క్లిప్పింగులతో సోషల్ మీడియా నేడు హోరెత్తుతున్నది. ఎన్టీఆర్ పేరుతో బతికి బట్టకడదామనుకున్న ఎల్లో కూటమికి అడుగడుగునా ప్రతిఘటన ఎదురవుతున్నది. ఎన్టీఆర్ పేరు మార్పుపై సరిగ్గా స్పందించలేదని జూనియర్ ఎన్టీఆర్, లక్ష్మీపార్వతులపై దాడికి దిగబోయిన ఎల్లో కూటమి బొక్కబోర్లా పడింది. వారిని అడుగడుగునా అవమానించిన ఎల్లో కూటమి, జూనియర్ సినిమాలను దొంగ రివ్యూలతో, తప్పుడు ప్రచారాలతో దెబ్బతీయడానికి ప్రయత్నించిన ఎల్లో కూటమి ధర్మపన్నాలను జనం అసహ్యించుకుంటున్నారు. సినీనటుడు బాలకృష్ణ ట్వీట్‌తో నెటిజన్లు ఆడుకుంటున్నారు. 'పండిత పుత్రః పరమ శుంఠః' అనే నానుడి మరోమారు రుజువైందని చెప్పుకుంటున్నారు. ఎల్లో కూటమి ఎన్టీఆర్ పేరును జపించినంతకాలం... ఆయన ఆత్మ ఆ కూటమిని శపిస్తూనే ఉంటుంది!

vardhelli1959@gmail.com

దళిత సాహిత్య కృషికి దక్కిన గౌరవం

పురస్కారం



డా॥ కాకాని సుధాకర్

మహాకవి 'జాషువా కళా పీఠం' ప్రతి సంవత్సరం జాషువా జయంతి వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతిష్ఠాత్మక 'జాషువా సాహితీ పురస్కారా'న్ని ప్రదానం చేస్తున్నారు. ఇప్పటివరకూ కొలకలూరి ఇనాక్, పాపినేని శివశంకర్, ఎండ్లూరి సుధాకర్, ఆ తరువాత 'పడమటి గాలి' నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు ఈ అవార్డును స్వీకరించారు. ఈ సంవత్సరం ప్రముఖ కవి, సాహితీ విమర్శకులు జి. లక్ష్మీ నరసయ్య (ఎల్ఎన్)కు దీనిని ప్రదానం చేస్తున్నారు.

రెండు దశాబ్దాలకు పైగా సాహిత్య విమర్శకునిగా, కవిగా, ఉపన్యాసకునిగా, సిద్ధాంత సమన్వయకర్తగా దళిత బహుజన సాహిత్య సమాజాన్ని చైతన్య పరుస్తున్నాడు ఎల్ఎన్. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో 1995లో జి. లక్ష్మీనరసయ్య, త్రిపురనేని శ్రీనివాస్ సంపాదకత్వంలో వచ్చిన 'చిక్కనవుతున్న పాట' కవితా సంకలనం ఒక పెను సంచలనం. తెలుగు సాహిత్య చరిత్ర 'చిక్కనవుతున్న పాట'కు ముందు, తరువాత అన్నంతగా ఆ సంకలనం చరిత్ర సృష్టించింది. ఈ పుస్తకం ప్రేరణతో అనేకమంది యువ కవులు కవిత్వం రాయడం మొదలుపెట్టారు.

తాను అప్పట్లో 'వరదయ్య' పేరుతో కవిత్వం రాసేవాడు. దాదాపు అన్ని ప్రముఖ పత్రికలలో ప్రతి సోమవారం 'సాహిత్య పేజీ'లో, 'ఆదివారం అనుబంధం' పేజీలలో తాను కవిత్వం రాస్తూ, ఇతరుల కవిత్వాన్ని సమీక్షిస్తూ, 'కవితా నిర్మాణ పద్ధతుల'ను తెలియజేస్తూ, సాహిత్య సమాజం, పరిశోధకులు, సాధారణ పాఠకులు... 'ఈరోజు ఏ కవిత వస్తుంది, ఏ అంశంపై వ్యాసం వస్తుంద'ని ఎదురుచూసేట్లుగా దళిత సాహిత్య పంటను పండించిన కృషీవలుడు లక్ష్మీనరసయ్య.



జి. లక్ష్మీ నరసయ్య

'చిక్కనవుతున్న పాట' దళిత ఉద్యమానికే దారి చూపే భూమికగా పదునెక్కాక, 1996లో 'పదునెక్కిన పాట' అనే పేరుతో మరో దళిత కవితా సంకలనాన్ని సహచర దళిత కవుల సంపాదకవర్గంతో కలిసి తీసుకు వచ్చారు. దళిత సాహిత్యానికి 'అంబేడ్కరిజ'మే అంతిమ మార్గమనే స్పష్టమైన అవగాహనతో, దళిత స్త్రీవాద రచయిత్రులు రాసిన పదునైన కవితలు, 'దండోరా' ఉద్యమాన్ని స్వాగతిస్తూ వచ్చిన కవితలతో వచ్చిన ఈ పుస్తకం ఇది. సంకలనాలే కాకుండా ఎల్ఎన్ స్వయంగా 'దళిత సాహిత్యం – తాత్విక దృక్పథం', 'ద ఎసెన్స్ ఆఫ్ దళిత్ పొయెట్రీ : ఎ సోషియో ఫిలసాఫిక్ స్టడీ'గ్రంథాలనూ; కవిత్వం ఎలా రాయాలో చెప్పే 'కవితా నిర్మాణ పద్ధతులు', సాహిత్య విమర్శను తెలియ చెప్పే 'సామాజిక కళా విమర్శ'నూ రాశారు. అలాగే 'అస్తిత్వ ఉద్యమాల ఆది గురువు మహాత్మా జ్యోతిబాపూలే' గ్రంథాన్నీ, ఎంతో చర్చకు కారణమైన 'అంబేడ్కర్ తాత్వికుడు కాదా?', 'అంబేడ్కర్ అంటే ఏమిటి?' వంటి వందలాది వ్యాసాలు రాశాడు. ప్రస్తుతం 'కవి సంగమం', 'సారంగ' లాంటి అంతర్జాల పత్రికలలోనూ విరివిగా రాస్తున్నారు. 'కవిత్వం–చర్చనీయాంశాలు' పుస్తకం 'కవి సంగమం'లో వచ్చిన వ్యాసాల సంకలనమే.

అగ్రవర్ణ కథానాయకులను తిరస్కరించి దళిత కథానాయకుణ్ణి సాహిత్యానికి పరిచయం చేసినవాడు జాషువా. అగ్రవర్ణ సాహిత్యాన్ని తిరస్కరించి దళిత సాహిత్యాన్ని తెలుగు ప్రపంచంలో పాదుకొల్పినవాడు లక్ష్మీనరసయ్య. జాషువా అందమైన పద్యం రాస్తే, ఎల్ఎన్ ఆ పద్యాన్ని ఆర్ద్రతతో ఆలపిస్తాడు. పదునైన కవిత్వం రాస్తూ, నిబద్ధమైన విమర్శ చేస్తూ, సిద్ధాంతాన్ని ఉపన్యాసంగా మారుస్తూ జాషువా పద్యాన్ని అద్భుతంగా తన కంఠంతో ప్రచారం చేస్తున్నందుకుగానూ... ప్రస్తుత ఎమ్మెల్సీ, సాహితీ పోషకులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నారు. ఈ అవార్డు ఎల్ఎన్ సాహితీ కృషికి దక్కిన గౌరవం మాత్రమే కాదు, దళిత సాహితీ ప్రపంచానికి దక్కిన గౌరవం.

వ్యాసకర్త కవి । 94401 84788

(నేడు జి. లక్ష్మీనరసయ్యకు జాషువా పురస్కార ప్రదానం)

సూత్రధారి ఫార్మసిస్టే!

ప్రపంచానికి ఆరోగ్యాన్ని అందించడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం. పరిశోధన, ఉత్పత్తి, వితరణ, సేవా రంగాల్లో అలుపెరుగని ప్రయత్నం చేసే అల్పాదాయ జీవులు ఫార్మసిస్టులు. నిజానికి ఔషధం లేకుండా చికిత్స లేదు. ఔషధ సృష్టికర్తలు ఫార్మసిస్టులే అన్నది గుర్తుంచుకోవాలి. అనేక రకాల వ్యాక్సిన్లు కనుగొనడంలో కీలకపాత్ర పోషించిందీ, పోషిస్తున్నదీ ఫార్మసిస్టులే. వారి అమూల్యమైన సేవలను గుర్తు చేయడానికి 'ఇండియన్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్' సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం నిర్వహిస్తోంది.

అసలు ఫార్మసిస్టే తెరవెనుక వైద్యుడు. ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర పరిస్థితుల్లో వైద్యాధికారులు అందుబాటులో లేనప్పుడు చికిత్స అందించే బాధ్యత ఫార్మసిస్టుల భుజాలపైనే ఉంటుంది. 'శంకర్రావు చవాన్ పార్లమెంటరీ సబ్ కమిటీ' దీన్ని అధికారికంగా ధృవీకరించింది. కేంద్ర ఆరోగ్యశాఖ 'జాతీయ ఆరోగ్యవిధానం–2017'లో ఫార్మసిస్ట్ విశిష్టతను గుర్తించింది. సామాజిక ఆరోగ్యంపై శిక్షణ ఇచ్చి వారి సేవలను క్షేత్రస్థాయిలో వినియోగించుకోవాలని సూచించింది. కానీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. కనీసం ఇలాంటి సందర్భాల్లోనైనా ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఫార్మసిస్టుల ప్రాధాన్యతను గుర్తించాలి.

– ఎమ్‌డీ ఉస్మాన్ ఖాన్, కెమిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(నేడు ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం)

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, భాద్రపద మాసం, **తిథి:** అమావాస్య రా.3.09 వరకు, తదుపరి ఆశ్వయుజ శు.పాడ్యమి, **నక్షత్రం:** ఉత్తర ఫల్గుని (24గంటలు), **వర్జ్యం:** ప.1.20 నుండి 2.58 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.17 నుండి 5.05 వరకు **అమృతఘడియలు:** రా.11.22 నుండి 1.02 వరకు, **మహాలయ అమావాస్య.** **సూర్యోదయం:** 5.52 ; **సూర్యాస్తమయం :** 5.53 ; **రాహుకాలం :** సా.4.30 నుంచి 6.00 వరకు; **యమగండం :** ప.12.00 నుంచి 1.30 వరకు.

క్లుప్తంగా

శ్రీవారి దర్శనానికి 16 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. 29 కంపార్ట్‌మెంట్లు నిండి ఉన్నాయి. సర్వ దర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 65,158 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 28,416 మంది తలనీలాలు సమర్పించారు. హుండీలో రూ.4.44 కోట్లు వేశారు.

శ్రీవారికి రూ.2.65 కోట్ల అపార్ట్‌మెంట్ విరాళం


అపార్ట్‌మెంట్ పత్రాలను చైర్మన్‌కు అందజేస్తున్న చలపతి

తిరుమల: తిరుమల శ్రీవారికి టీటీడీ మాజీ డిప్యూటీ ఈవో చలపతి బాబు తన అపార్ట్‌మెంట్‌ను విరాళంగా అందజేశారు. శనివారం ఆయన శ్రీ వేంకటేశ్వర స్వామి మీద భక్తితో నగరంలోని రూ.2.65 కోట్ల విలువైన అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పత్రాలను టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి విరాళంగా అందించారు.

పలు రైళ్లు రద్దు



రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా ఆదివారం పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఇక్కడి రైల్వే అధికారులు శనివారం ప్రకటించారు. రద్దు చేసిన రైళ్లలో విజయవాడ-గుంటూరు(17783), గుంటూరు-మాచర్ల (07779), మాచర్ల-నడికుడి (07580/07579), మాచర్ల-విజయవాడ (07782), డోర్నకల్లు-విజయవాడ (07755), భద్రాచలం రోడ్డు-విజయవాడ (07278/07979) ఉన్నాయి.

పలు రూట్లలో ప్రత్యేక రైళ్లు

సాక్షి, హైదరాబాద్: దసరా సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్-తిరుపతి (07469/07470) స్పెషల్ ట్రైన్ ఈనెల 25న సాయంత్రం 5.50 గంటలకి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.20 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 26న రాత్రి 8.15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8.20కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్-యశ్వంత్‌పూర్ (07233/07234) స్పెషల్ ట్రైన్ ఈనెల 25, 27 తేదీల్లో రాత్రి 9.05 గంటలకు బయల్దేరి మలిరోజు ఉదయం 10.50కి యశ్వంత్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 26, 28 తేదీల్లో మధ్యాహ్నం 3.50 గంటలకి యశ్వంత్‌పూర్ నుంచి బయల్దేరి తర్వాత రోజు ఉదయం 5 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ఉత్తరాంధ్రలో అల్లర్లు సృష్టించేందుకే అమరావతి యాత్ర

నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్



నర్సీపట్నం: ప్రజలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించేందుకే టీడీపీ నేత చంద్రబాబు అమరావతి యాత్ర చేయిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ మండిపడ్డారు. రైతుల పేరుతో అమరావతి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉత్తరాంధ్రలో అల్లర్లు సృష్టించేందుకు వస్తున్నారని చెప్పారు. దీనికి అయ్యన్నపాత్రుడు మద్దతుగా నిలవడం సిగ్గుచేటన్నారు. శనివారం ఆయన నర్సీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేత అయ్యన్నపాత్రుడికి ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు, అయ్యన్న చరిత్ర హీనులన్నారు. దమ్ముంటే సొంతంగా పార్టీ పెట్టి గెలవాలని సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర ప్రజల భిక్షతో అనేక పదవులు అనుభవించిన అయ్యన్న.. ఇప్పుడు అమరావతి పాదయాత్రకు అండగా ఉంటానని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. రైతుల పేరుతో విధ్వంసం సృష్టించేందుకు వస్తున్న పాదయాత్రను ఉత్తరాంధ్రలోకి ప్రవేశించకుండా అడ్డుకొని తీరుతామన్నారు.





దసరా నవరాత్రుల సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారి ఆలయం విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబైంది. భక్త జనులను ఆకర్షించేలా రంగురంగుల విద్యుత్ కాంతులతో దీపాలను అమర్చారు. గోపురాలకు, ఆలయ ప్రహరీకి అలంకరించిన విద్యుత్ దీపాలు కాంతులు విరజిమ్ముతున్నాయి. మరో వైపు, శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల వేంకటేశ్వర స్వామి వారి ఆలయం విద్యుత్ వెలుగులతో భక్తులను కనువిందు చేస్తోంది. - విజయవాడ, తిరుమల

టీటీడీ ఆస్తులపై ఏటా శ్వేతపత్రం

- సామాన్య భక్తుల కోసం బ్రేక్ దర్శన సమయంలో మార్పు
- టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి


పాలకమండలి సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి చెందిన 7,123 ఎకరాల్లోని 960 ఆస్తుల తుది జాబితాను టీటీడీ వెబ్‌సైట్‌లో ఉంచుతున్నట్లు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. వీటి విలువ సుమారు రూ.85,705 కోట్లు అన్నారు. ఇకపై ఇలా ప్రతియేటా టీటీడీ ఆస్తులపై శ్వేతపత్రం సమర్పిస్తామని ఆయన చెప్పారు. అలాగే.. కరోనా కారణంగా మాడ వీధుల్లో నిర్వహించలేకపోయిన బ్రహ్మోత్సవ వాహన సేవలను రెండేళ్ల తర్వాత ఈ ఏడాది నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 5 వరకు ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని.. పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, సనత్ కుమార్‌రెడ్డి, జేఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం.. సమావేశ నిర్ణయాలను వైవీ సుబ్బారెడ్డి మీడియాకు వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం ప్రభుత్వానికి రూ.60 కోట్లు చెల్లించి 300 ఎకరాలు కొనుగోలు చేశాం. భవిష్యత్ అవసరాలకు ఈ స్థలం పక్కనే ఉన్న మరో 132 ఎకరాల స్థలాన్ని రూ.25 కోట్లతో కొనుగోలు చేయాలని నిర్ణయించాం.
- శ్రీవారి బ్రహ్మోత్సవాల తరువాత తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డి) కౌంటర్లు ప్రారంభిస్తాం. 20వేల వరకు టోకెన్లు జారీచేస్తాం.
- శ్రీవారి దర్శనార్థం కంపార్ట్‌మెంట్లలో రాత్రి వేళ వేచి ఉండే సామాన్య భక్తులకు ఉదయం త్వరగా దర్శనం కల్పించేందుకు వీలుగా ఉదయం ఉన్న వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని ఉ.10 గంటలకు మార్చాలని నిర్ణయం. బ్రహ్మోత్సవాల తరువాత దీనిని ప్రయోగాత్మకంగా అమలుచేస్తాం.
- తిరుమలలో ఉన్న గదుల కేటాయింపు వ్యవస్థను తిరుపతిలో చేపట్టాలని నిర్ణయించాం. తద్వారా తిరుమలలో గదులు దొరకని భక్తులు తిరుపతిలోనే వసతి పొందే అవకాశం ఉంటుంది. బ్రహ్మోత్సవాల తరువాత ఈ విధానాన్ని కూడా ప్రయోగాత్మకంగా మొదలుపెడతాం.
- తిరుమలలో గదుల కొరత ఉన్న కారణంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గదులు లభించని భక్తుల కోసం అక్కడక్కడా జర్మన్ షెడ్లు ఏర్పాటుచేశాం.
- భక్తులకు అందించే శ్రీవారి నైవేద్య ప్రసాదాల తయారీకి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12 రకాల ఉత్పత్తులను ఏపీ మార్క్‌ఫెడ్, రైతు సాధికార సంస్థ ద్వారా కొనుగోలుకు అంగీకరించాం. భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు టెండర్ల ద్వారా కొనుగోలుకు నిర్ణయించాం.
- తిరుమలలోని గోవర్ధన సత్రాల వెనుక భాగంలో పీఏసీ-5 నిర్మాణానికి రూ.98 కోట్లతో రివైజ్డ్ టెండర్లకు ఆమోదించాం. తద్వారా మరింత మంది భక్తుల వసతికి అవకాశం కలుగుతుంది.
- వకుళమాత ఆలయం నుంచి పుదిపట్ల జూపార్క్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు. చెన్నై, బెంగళూరు నగరాల నుంచి వచ్చే భక్తులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.. ఇందుకోసం స్థలం సేకరించి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాం.
- తిరుమల నందకం విశ్రాంతి గృహంలో ఉన్న 340 గదుల్లో నూతన ఫర్నిచర్ ఏర్పాటు నిమిత్తం రూ.2.45 కోట్లు మంజూరు.
- తిరుమలలో సామాన్య భక్తుల కోసం గదుల ఆధునీకరణ పనుల్లో భాగంగా గీజర్ల ఏర్పాటు. వీటి కోసం అదనపు లోడు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రూ.7.20 కోట్లతో టెండర్లకు ఆమోదం.
- నెల్లూరులో రెండు ఎకరాల స్థలంలో ఉన్న టీటీడీ కల్యాణమండపం ఆధునీకరణ, శీతలీకరణ, చిన్న ఆలయ నిర్మాణ పనులకు రూ.3 కోట్లు మంజూరు చేయాలని నిర్ణయించాం.
- టీటీడీలోని క్లాస్-4 ఉద్యోగులకు నగదు బదులుగా యూనిఫాం క్లాత్ కొనుగోలుకు రూ.2.50 కోట్లు మంజూరు చేస్తున్నాం.
- ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో అదనంగా తరగతి గదులు, హాస్టల్ గదుల నిర్మాణానికి రూ.6.37 కోట్లు మంజూరుకు నిర్ణయించాం.

ఏయూలో జియోలాజికల్ ఎగ్జిబిషన్

ఆకట్టుకున్న శిలలు, ఖనిజాల ప్రదర్శన


ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

ఏయూ క్యాంపస్: విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ జియాలజీ విభాగంలో ఏయూ, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) విశాఖ ప్రాంతీయ కేంద్రం సంయుక్తంగా శనివారం ఏర్పాటు చేసిన జియోలాజికల్ ఎగ్జిబిషన్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో అరుదైన శిలాజాలను సేకరించే అలవాటు కలిగిన కందుల వెంకటేష్ కోట్ల సంవత్సరాల చరిత్ర ఉన్న చేప శిలాజం, నత్త గుల్లలు, శంఖాలను, డైనోసార్ల శిలాజాలను, కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన జీవుల శిలాజాలను, అంతరిక్షం నుంచి భూమిని ఢీకొట్టిన ఉల్క శకలం, భూమి లోపల సహజ సిద్ధంగా ఏర్పడిన అరుదైన, అందమైన ఖనిజాలను ప్రదర్శించారు. ప్రముఖ ఛాయాచిత్ర గ్రాహకుడు బీకే అగర్వాల్ విశాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రముఖ జియో డైవర్సిటీ కలిగిన ప్రాంతాల చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే విధంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన విద్యార్థుల్లో ఉత్సుకతను కలిగిస్తుందన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఈ ఎగ్జిబిషన్‌లో అరుదైన మినరల్స్, శిలలు ప్రదర్శనలో ఉంచినట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా లభించే అరుదైన శిలలు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం విద్యార్థులకు ఏర్పడిందన్నారు. ఇంటాక్ విశాఖ కన్వీనర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. యునెస్కో అక్టోబర్ 6 ను ఇంటర్నేషనల్ జియో డైవర్సిటీ డేగా ప్రకటించిందని వెల్లడించారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనను తిలకించారు.

384 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు కర్ణాటక వాసుల అరెస్టు


నిందితులతో అరకు సీఐ జి.దేముడుబాబు, ఇతర అధికారులు

అరకులోయ (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి అరకులోయ మీదుగా కర్ణాటక ప్రాంతానికి తరలిస్తోన్న 384 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జి.దేముడుబాబు తెలిపారు. అరకులోయ ఎన్టీఆర్ మైదానం జంక్షన్ వద్ద శనివారం ఎస్ఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో వచ్చిన కారులో వ్యక్తులు పారిపోతుండగా పట్టుకున్నామని, కారును సోదా చేయగా గంజాయి బయటపడిందని, దీని విలువ మార్కెట్‌లో రూ.7.68 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. కర్ణాటకలోని గాయత్రీపురానికి చెందిన డ్రైవర్ సయిద్ రిజ్వాన్ ఉల్లా(46), బెంగళూరుకు చెందిన ఇబ్రహీం ఆలీఖాన్ (21)లను అరెస్టు చేసినట్లు చెప్పారు. వాహనాన్ని సీజ్ చేశామన్నారు. గంజాయి రవాణాను అడ్డుకున్న ఎస్ఐ సంతోష్‌కుమార్, హెచ్‌సీ ఆర్.శ్రీనివాసరావు, పీసీ వి.రాంసింగ్‌లను అభినందించి వారికి క్యాష్ రివార్డు అందజేసినట్లు సీఐ తెలిపారు.

మహిళా హక్కులను కాపాడాలి

ఐద్వా జాతీయ అధ్యక్షురాలు మాలిని భట్టాచార్య


ఇటీవల మరణించిన నేతలకు సంతాపం ప్రకటిస్తున్న ఐద్వా ప్రతినిధులు

నెల్లూరు(వేదాయపాళెం): మహిళల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు మాలిని భట్టాచార్య కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 15వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఐద్వా జెండాను మాలిని భట్టాచార్య ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మరణించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు మల్లు స్వరాజ్యం, ఐద్వా జాతీయ నేత మైథిలి శివరామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కరోనా సమయంలో మరణించిన ప్రజాతంత్ర ఉద్యమ నేతలకు సంతాపం ప్రకటించారు. మాలిని భట్టాచార్య మాట్లాడుతూ.. కేరళలోని త్రివేండ్రంలో వచ్చే జనవరిలో నిర్వహించే ఐద్వా ఆల్ ఇండియా మహాసభల్లో మహిళల సమస్యలు పరిష్కరించే విధంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. మహాసభలకు అధ్యక్షవర్గంగా బలివాడ ప్రభావతి, అలివేలు, శివకుమారి, జ్యోతి, మున్వర్ వ్యవహరించారు. ప్రజా నాట్యమండలి మహిళలు విప్లవ గేయాలు ఆలపించారు. ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌ను క్షోభ పెట్టింది చంద్రబాబే

- మేము ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టాం
- హెల్త్ వర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం సముచితమే
- వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్



నరసన్నపేట: మెడికల్ యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం వంద శాతం సముచితమని శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. ఆయన శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం దూకులపాడులో విలేకరులతో మాట్లాడారు. ఎన్టీఆర్‌ను క్షోభపెట్టింది చంద్రబాబేనని చెప్పారు. ఎన్టీఆర్‌ను మానసికంగా హింసించిన చంద్రబాబు చివరకు ఆయన చావుకు కారణమయ్యారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ అంటే తమకు కూడా గౌరవం ఉందని, అందుకే ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టామని అన్నారు. టీడీపీ 14 ఏళ్ల పాలనలో ఎందుకు ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టలేకపోయారని ప్రశ్నించారు. వైఎస్సార్ హయాంలో పలు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని, వైద్యానికి రాష్ట్రాన్ని హబ్‌గా తీర్చిదిద్దారని, 108, 104, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని, యూనివర్సిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం అభినందనీయమని చెప్పారు. కుప్పంలో శుక్రవారం ముఖ్యమంత్రి జగన్ సభకు అధికంగా ప్రజలు తరలివచ్చారని, అక్కడ 40 ఇయర్స్ ఇండస్ట్రీ నాయకుడికి పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. అక్కడి ప్రజలు చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

అమరావతికి ఎన్టీఆర్ పేరును ఎందుకు పెట్టలేదు

చంద్రబాబుకు బహుజన పరిరక్షణ సమితి ప్రశ్న


దీక్షలో పాల్గొన్న సమితి నాయకులు

తాడికొండ: ఎన్టీఆర్‌పై చంద్రబాబుకు అంత ప్రేమే ఉంటే అమరావతికి ఆయన పేరు ఎందుకు పెట్టలేదని బహుజన పరిరక్షణ సమితి నేతలు ప్రశ్నించారు. గుంటూరు జిల్లా తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 727వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ..నాడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు, ఎల్లో మీడియా నేడు ఆ మహానుభావుడి పేరుతో రాజకీయాలకు తెరలేపడం సిగ్గుచేటన్నారు. తన అవినీతిని కాపాడుకునేందుకు చంద్రబాబు కులవాదాన్ని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. అంబేడ్కర్ ఆశయ సాధనలో భాగంగా తాము చేస్తోన్న ఉద్యమం సఫలీకృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. సమితి నేతలు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, ఈపూరి ఆదాం, పులి దాసు, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రపై విషం చిమ్మితే సహించం

- టీడీపీ సహా విపక్షాలకు జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ హెచ్చరిక
- విశాఖపై ఎందుకంత కక్ష అని ప్రశ్న



డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): విశాఖపట్నం కేంద్రంగా పరిపాలన రాజధాని ఏర్పాటుపై విషం కక్కడాన్ని ఎంత మాత్రం సహించబోమని రాజకీయ పార్టీలను జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వీవీ వామనరావు హెచ్చరించారు. శనివారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతి రైతుల పేరుతో టీడీపీ సహా పలు రాజకీయ పార్టీలు కృత్రిమ ఉద్యమం సృష్టించి ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రపై ఎందుకంత కక్ష అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మీ ప్రాంతమే అభివృద్ధి చెందాలా? మిగిలిన ప్రాంతాలన్నీ ఏమైపోయినా పర్వాలేదా? అని నిలదీశారు. ఉత్తరాంధ్రతో పాటు తూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబడే ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి సీఎం జగన్ విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తామంటే.. మీకెందుకు ఈర్ష్య అని టీడీపీ నేతలను ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు పెట్టాలంటున్న బీజేపీ నేతలు.. విశాఖలో పరిపాలన రాజధాని ఎందుకు వద్దంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి యాత్రకు వ్యతిరేకంగా నల్ల జెండాలు ప్రదర్శిస్తామన్నారు.

ఫార్ములా-ఈ కార్లు వచ్చేశాయ్

● తెలంగాణ

- నేడు ట్యాంక్‌బండ్, దుర్గం చెరువు వద్ద ప్రదర్శన
- 2023 ఫిబ్రవరి 11న నెక్లెస్‌రోడ్డు మార్గంలో పోటీలు
- ఈవీ సాంకేతికతతో తయారైన సింగిల్ సీటర్స్



సాక్షి, హైదరాబాద్: వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న భాగ్యనగరంలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న అంతర్జాతీయ ఫార్ములా-ఈ ప్రిక్స్ పోటీల్లో దూసుకెళ్లబోయే కార్లను నగర ప్రజలకు పరిచయం చేసే చర్యల్లో భాగంగా 'జెన్-2' రకానికి చెందిన రెండు ఎలక్ట్రిక్ కార్లను ఆదివారం ట్యాంక్‌బండ్, దుర్గం చెరువు వద్ద ప్రదర్శనకు ఉంచనున్నారు. దేశంలో ఫార్ములా-ఈ పోటీలను నిర్వహించడం తొలిసారి కానుండటంతో హైదరాబాద్‌తోపాటు ముంబై ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తదితర ప్రధాన నగరాల్లోనూ ఈ కార్లను కొన్ని వారాలపాటు ప్రదర్శించనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు శనివారం పేర్కొన్నారు. ఫార్ములా వన్ కార్ల తరహాలోనే నేలను తాకినట్టుగా ఉండే ఆకృతి, ఓపెన్ కాక్‌పిట్, సింగిల్ సీట్‌గల ఈ కార్లు 'ఈవీ టెక్నాలజీ' (ఎలక్ట్రికల్ వెహికల్ సాంకేతికత) ఆధారంగా పనిచేస్తాయి. హైదరాబాద్‌లో జరిగే పోటీలో జెన్-3 రకం ఈవీ కార్లను తొలిసారిగా ప్రవేశపెట్టనున్నారు. జెన్-2 ఈవీ కార్లు సున్నా నుంచి 62 కి.మీ. వేగాన్ని కేవలం 3 సెకన్లలో అందుకుంటే జెన్-3 రకం ఈవీ కార్లు సున్నా నుంచి 100 కి.మీ. వేగాన్ని 2.8 సెకన్లలోనే అందుకుంటాయి. జెన్-2 ఈవీ కార్లు గరిష్టంగా 280 కి.మీ. వేగాన్ని అందుకుంటే జెన్-3 ఈవీ కార్లు గరిష్టంగా 300 కి.మీ. వేగంతో దూసుకెళ్తాయి. ఫార్ములా వన్ రేసుల్లాగా వీటికి ప్రత్యేక ట్రాక్‌లు నిర్మించాల్సిన అవసరం లేదు. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో ఉన్న 2.8 కి.మీ. మార్గం ఫార్ములా-ఈ ప్రిక్స్ పోటీలకు అనుకూలంగా ఉండటంతో భాగ్యనగరాన్ని నిర్వాహకులు ఇందుకు ఎంపిక చేశారు. వచ్చే ఏడాది జనవరి - జూలై మధ్య ప్రపంచవ్యాప్తంగా 12 నగరాల్లో జరగనున్న 18 ఫార్ములా-ఈ ప్రిక్స్ రేసుల్లో నాలుగో రేసు హైదరాబాద్‌లో జరగనుంది.

రంపపు పళ్లు.. పాము ఆకారం!

- 117 ఏళ్ల తర్వాత స్వదేశానికి నిజాం ఖడ్గం
- సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రదర్శించే అవకాశం



హైదరాబాద్ సంస్థానాన్ని ఏలిన నిజాంలకు చెందిన అరుదైన, పాము ఆకార ఖడ్గం ఇది. ఇండో-పర్షియన్ డిజైన్, రంపపు పళ్ల తరహాలో రెండు వైపులా ఉన్న పదునైన మొనలు, బంగారు పూత పూసిన ఏనుగు, పులి బొమ్మలతో కూడిన ఈ ఖడ్గం 117 ఏళ్ల తర్వాత యూకే నుంచి తిరిగి భారత్‌కు చేరుకుంది. త్వరలోనే మన భాగ్యనగరానికి చేరుకోనుంది. ఈ నేపథ్యంలో దీని చరిత్ర, విదేశాలకు ఎలా తరలి వెళ్లింది..? ఇప్పుడు ఎలా స్వదేశం చేరుకుంటోంది వంటి వివరాలను తెలుసుకుందాం.

అధికార దర్పానికి చిహ్నంగా...

క్రీస్తు శకం 1,350లో తయారైన ఈ కరవాలాన్ని 1896 నుంచి 1911 మధ్య హైదరాబాద్ సంస్థానాన్ని పాలించిన ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ తన అధికార దర్పానికి, సైనిక శక్తిసామర్థ్యాలకు చిహ్నంగా పలు వేడుకల్లో ప్రదర్శించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. 1903లో భారత్‌ను పాలించే బ్రిటిష్ చక్రవర్తిగా కింగ్ ఎడ్వర్డ్-7, క్వీన్ అలెగ్జాండ్రల పట్టాభిషేక మహోత్సవం ఢిల్లీ దర్బార్‌లో అట్టహాసంగా జరిగిందని, ఈ వేడుకలో పాల్గొన్న సందర్భంగా మీర్ మహబూబ్ అలీఖాన్ ఈ ఖడ్గాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు.

చోరీయా లేక విక్రయమా..

మీర్ మహమూబ్ అలీఖాన్ పాలనలోనే ఈ ఖడ్గం మాయమైందని చరిత్రకారులు పేర్కొనగా ఈ ఖడ్గం సహా మరి కొన్ని విలువైన వస్తువులను చోరీకి గురైన వస్తువులుగా ప్రభుత్వం పేర్కొంటూ వచ్చింది. బ్రిటిషర్ల వాదన మరోలా ఉంది. 1905లో నాటి బ్రిటిష్ సైన్యంలోని బాంబే కమాండ్‌కు చెందిన కమాండర్ ఇన్ చీఫ్ సర్ హంటర్ దీన్ని హైదరాబాద్ సంస్థాన ప్రధాని బహదూర్ నుంచి కొనుగోలు చేశారని, 1978లో ఆయన మేనల్లుడు ఈ ఖడ్గాన్ని స్కాట్లాండ్‌లోని గ్లాస్గో లైఫ్ మ్యూజియంకు దానం చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఈ ఖడ్గం ఆరో నిజాం నుంచి నాటి ప్రధాని వద్దకు ఎలా వచ్చిందన్నది తెలియరాలేదు.


తిరిగి స్వదేశానికి.. భారత్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా భారత్‌కు చెందిన 7 చారిత్రక వస్తువులను స్కాట్లాండ్ గత నెలలో తిరిగి అప్పగించింది. ఆ ఏడు వస్తువుల్లో నిజాం కాలంనాటి పాము ఆకార ఖడ్గం, 10వ శతాబ్దానికి చెందిన సూర్యదేవుని విగ్రహం మొదలైనవి ఉన్నాయి. పాము ఆకార ఖడ్గం నిజాంలకు చెందినది కాబట్టి కేంద్రం దాన్ని హైదరాబాద్‌కు పంపే అవకాశం ఉందని సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ నాగేందర్‌రెడ్డి తెలిపారు. - సాక్షి సెంట్రల్ డెస్క్

‘గ్రీన్‌కార్డు’ సిఫార్సుల్లో కీలక కదలిక



వాషింగ్టన్: గ్రీన్ కార్డ్ దరఖాస్తుల ప్రాసెసింగ్, కేటాయింపు సమయాన్ని ఆర్నెల్లకు కుదించడంతో పాటు పెండింగ్ దరఖాస్తులన్నింటినీ 2023 ఏప్రిల్ కల్లా క్లియర్ చేయాలన్న సిఫార్సులపై అమెరికా దృష్టి నిశితంగా సారించింది. ఇవి ప్రస్తుతం డొమెస్టిక్ పాలసీ కౌన్సిల్ పరిశీలనలో ఉన్నాయి. అక్కడ ఆమోదం పొందితే తుది నిర్ణయం కోసం అధ్యక్షుడు జో బైడెన్ వద్దకు వెళ్తాయి. ఈ సిఫార్సులు అమలుకు నోచుకుంటే వేలాదిమంది భారతీయులకు లబ్ధి చేకూరనుంది. ఆసియా అమెరికన్లు తదితరులకు సంబంధించిన సలహా కమిషన్ గత మే నెలలో ఈ కీలక సిఫార్సులు చేయడం తెలిసిందే. భారతీయ మూలాలున్న పారిశ్రామికవేత్త అజయ్ జైన్ భుటోరియా కమిషన్ తొలి భేటీలో ఈ ప్రతిపాదనలు చేయగా ఏకగ్రీవ ఆమోదం లభించింది. బైడెన్‌కు భుటోరియా తొలినుంచీ గట్టి మద్దతుదారు.

క్లుప్తంగా...

జేఈఈ టాపర్స్ దృష్టి... ఐఐటీ బాంబే వైపే

న్యూఢిల్లీ: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), బాంబే హవా కొనసాగుతోంది. ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్-2022లో టాప్-100 ర్యాంకర్లలో 93 మంది ఐఐటీ బాంబేను మొదటి ప్రాథామ్యంగా ఎంపిక చేసుకున్నారు. వీరిలో 69 మంది బాంబే ఐఐటీలో సీటు సాధించారు. ఇందులో 68 మంది మొదటి విడత కౌన్సిలింగ్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సును ప్రథమ ప్రాథామ్యంగా ఎంపిక చేసుకోగా ఒక్కరు ఇంజినీరింగ్ ఫిజిక్స్‌ను తీసుకున్నారు. టాప్-100 ర్యాంకర్లలో 28 మంది ఐఐటీ ఢిల్లీలోనూ ముగ్గురు ఐఐటీ మద్రాస్‌లోనూ జాయినయ్యారు. జాయింట్ సీట్ ఎలొకేషన్ అథారిటీ ఈ వివరాలను అందించింది. గత ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో టాప్-100 ర్యాంకర్లలో 62 మంది, 2020లో 58 ఐఐటీ బాంబేలో ప్రవేశం పొందగా 2019లో టాప్-100 ర్యాంకర్లలో 62 మంది, 2018లో 59 మంది ఇక్కడే సీటు సాధించారు. టాప్-500 ర్యాంకర్లకూ బాంబే ఐఐటీనే మొదటి ప్రాథామ్యంగా ఉంది. టాప్-500 ర్యాంకర్లలో 173 మంది ఇక్కడ, 127 మంది ఢిల్లీ ఐఐటీలో స్థానం సంపాదించారు. టాప్-500 ర్యాంకర్లలో మద్రాస్, ఖరగ్‌పూర్, కాన్పూర్ ఐఐటీల్లో సీట్లు సాధించిన వారి సంఖ్య 50 మంది లోపే.

చైల్డ్ పోర్నోగ్రఫీ కేసు.. 59 చోట్ల సీబీఐ దాడులు

న్యూఢిల్లీ: ఆపరేషన్ ‘మేఘ చక్ర’లో భాగంగా సీబీఐ శనివారం దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 59 చోట్ల సోదాలు జరిపింది. చిన్నారులపై లైంగిక వేధింపుల మెటీరియల్ (సీఎస్ఏఎం)పై నమోదైన రెండు కేసుల దర్యాప్తు భాగంగా ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. గత ఏడాది చేపట్టిన ఆపరేషన్ ‘కార్బన్’ ద్వారా సేకరించిన సమాచారం, సింగపూర్‌లోని ఇంటర్‌పోల్ కార్యాలయం అందించిన వివరాల మేరకు సీఎస్ఏఎం పంపిణీ దారుల క్లౌడ్ స్టోరేజీ కేంద్రాల్లో సోదాలు చేపట్టింది. ఈ పంపిణీదారులు బాలలపై అసభ్యకరంగా చిత్రీకరించిన వీడియోలను ఆన్‌లైన్‌లో ఉంచి డబ్బు సంపాదిస్తున్నట్లు సీబీఐ వర్గాలు పేర్కొన్నాయి. అనుమానితుల నుంచి స్వాధీనం చేసుకున్న అశ్లీల వీడియోలున్న ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వివరాలు తెలుసుకుని బాధితులు, బాధ్యులను గుర్తిస్తామని అధికార వర్గాలు తెలిపాయి.

భారత సంతతి యూకే మంత్రి సుయెల్లాకు క్వీన్ అవార్డు

లండన్: భారత సంతతికి చెందిన బ్రిటన్ హోం మంత్రి సుయెల్లా బ్రేవర్‌మాన్ (42) మొట్టమొదటి క్వీన్ ఎలిజబెత్-2 ఉమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకున్నారు. లండన్‌లో శనివారం జరిగిన 20వ ఆసియన్ అఛీవర్స్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు అవార్డును అందుకున్నారు. బ్రేవర్‌మన్ తల్లి తమిళ మూలాలున్న ఉమ, తండ్రి గోవాకు చెందిన క్రిస్టీ ఫెర్నాండెజ్. సుయెల్లా లండన్‌లో జన్మించారు. బ్రిటన్‌లో పలు రంగాల్లో విజయాలు సాధించిన దక్షిణాసియాకు చెందిన వారిని ఈ అవార్డులకు ఎంపిక చేస్తుంటారు.

30న థరూర్ నామినేషన్!

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ఎంపీ శశి థరూర్ సెప్టెంబర్ 30న నామినేషన్ వేసే అవకాశముంది. శనివారం ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను థరూర్ ప్రతినిధి స్వీకరించారు. ఆయన దేశవ్యాప్తంగా తనకు మద్దతుగా సంతకాలు సేకరిస్తారని సమాచారం. రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లాట్‌తో థరూర్ తలపడనున్నారు.


21 మంది టీఎంసీ ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో: మిథున్

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో తన సత్సంబంధాలు కొనసాగుతున్నాయని బీజేపీ నేత, బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి శనివారం స్పష్టం చేశారు. ‘‘జూలైలో చెప్పిన మాటే మళ్లీ చెబుతున్నా. పశ్చిమబెంగాల్‌లో 38 మంది అధికార టీఎంసీ ఎమ్మెల్యేలు విపక్ష బీజేపీతో టచ్‌లో ఉన్నారు. వారిలో 21 మంది నేరుగా నాతో సంప్రదింపులు కొనసాగిస్తారు. త్వరలో మీకు పూర్తి వివరాలు తెలుస్తాయి’’ అని మిథున్ అన్నారు. వీటిని తృణమూల్ తిప్పికొట్టింది. తమ ఎమ్మెల్యేలెవరూ అమ్ముడానికి లేరని పేర్కొంది.

రేపు అంతరిక్షంలో... ఆర్మగెడాన్!

గ్రహశకలాన్ని ఢీకొట్టనున్న ఉపగ్రహం!

- అంతరిక్ష రక్షణ పరీక్షల్లో భాగంగా నాసా ప్రయోగం
- భూమికి అలాంటి ముప్పును తప్పించడమే ఉద్దేశం



1998లో వచ్చిన సూపర్‌హిట్ హాలీవుడ్ మూవీ ఆర్మగెడాన్ గుర్తుందా? భూమిని ఢీకొట్టేందుకు శరవేగంగా దూసుకొచ్చే గ్రహశకలం బారి నుంచి మానవాళిని కాపాడే ఇతివృత్తంతో రూపొందింది. అంతరిక్షంలో సోమవారం అచ్చంగా అలాంటి ప్రమాదమే ఒకటి జరగనుంది. కాకపోతే రివర్సులో! ఏడాది క్రితం నాసా ప్రయోగించిన ఉపగ్రహం ఒకటి గంటకు ఏకంగా 24 వేల కిలోమీటర్ల వేగంతో ఓ గ్రహశకలాన్ని ఢీకొట్టనుంది! కాకపోతే, భూమికి 108 కోట్ల కిలోమీటర్ల దూరంలో జరగనున్న ఈ ప్రమాదం యాదృచ్ఛికం కాదు. నాసా ఉద్దేశపూర్వకంగా చేస్తున్నదే! అంతరిక్ష రక్షణ పరీక్షల్లో భాగంగా డబుల్ ఆస్టిరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్ (డార్ట్) పేరుతో నాసా తొలిసారిగా ఇలాంటి ప్రయోగానికి తెర తీసింది. ఈ ప్రయోగం అనుకున్నట్టుగా సఫలమైతే ఎప్పుడైనా గ్రహశకలాలు భూమిని ఢీకొట్టే ముప్పు ఎదురైతే దాన్ని తప్పించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని నాసా భావిస్తోంది.

32.5 కోట్ల డాలర్ల ఖర్చుతో దాదాపు ఏడాది క్రితం నాసా ఈ డార్ట్ ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో భాగంగా గత నవంబర్లో డార్ట్‌క్రాఫ్ట్ పేరుతో ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. అది సోమవారం (భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున 4.44 గంటలకు) డైమోర్ఫస్ అనే ఓ బుల్లి గ్రహశకలాన్ని ఢీకొట్టనుంది. ఇది తన కన్నా పెద్దదైన డిడిమోస్ అనే గ్రహశకలం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఈ రెండు శకలాలూ సోమవారం భూమికి అత్యంత సమీపానికి, అంటే 108 కోట్ల కిలోమీటర్ల దూరంలోకి రానున్నాయి. అందుకే ఈ ముహూర్తాన్ని నాసా ఎంచుకుంది. ఈ ప్రయోగాన్ని నాసా యూట్యూబ్ చానళ్లో లైవ్‌లో చూడొచ్చు కూడా. అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే ఉపగ్రహం ఢీకొన్నాక గ్రహశకలం కాంతిలో వచ్చే మార్పులను స్పష్టంగా చూడొచ్చని అంతరిక్ష శాస్త్రవేత్తలు చెబుతున్నారు. - సాక్షి, నేషనల్‌డెస్క్

ఏం జరగనుంది?

- డైమోర్ఫస్ కేవలం 525 అడుగుల వెడల్పున్న బుల్లి గ్రహశకలం.
- డార్ట్‌క్రాఫ్ట్ గంటకు 24 వేల కి.మీ. బ్రహ్మాండమైన వేగంతో వెళ్లి దాన్ని ఢీకొంటుంది.
- తద్వారా డైమోర్ఫస్ తాలూకు వేగాన్ని కాస్త తగ్గించి దాని కక్ష్యలో కొద్దిగా మార్చడం ఈ ప్రయోగం ప్రధానోద్దేశం!
- డైమోర్ఫస్ కక్ష్యలో చోటుచేసుకునే మార్పును శక్తిమంతమైన టెలిస్కోపుల ద్వారా పరిశీలిస్తారు.
- డైమోర్ఫస్ ప్రస్తుతం డిడిమోస్ గ్రహశకలం చుట్టూ 11 గంటల 55 సెకన్లకు ఒకసారి చొప్పున తిరుగుతోంది.
- డార్ట్‌క్రాఫ్ట్ ఢీకొట్టి ఆ వేగంలో కనీసం 73 సెకన్ల మార్పయినా వస్తే ప్రయోగం సక్సెస్ అయినట్టు.

లాభమేమిటి?

- భూమిని ఢీకొట్టగల గ్రహశకలాల వంటి వాటిని ముందే గుర్తించే పరిజ్ఞానం ఇప్పటికే మనకు అందుబాటులో ఉంది. ఈ ప్రయోగం గనుక విజయవంతమైతే అలాంటి వాటిని ముందే ఏ డార్ట్‌క్రాఫ్ట్‌తోనో ఢీకొట్టించడం ద్వారా వాటి ప్రయాణ మార్గాన్ని మార్చవచ్చు. తద్వారా భూమి అంతరించిపోగల పెను ప్రమాదాన్ని తప్పించవచ్చు.
- నాసా నిర్వచనం ప్రకారం 460 అడుగుల కంటే పెద్దదైన అంతరిక్ష శకలం ఏదైనా భూమికి 46 లక్షల మైళ్ల కంటే సమీపానికి వస్తే దానితో భూమికి డేంజరని భావిస్తారు.
- భూమికి సమీపంలో ఇప్పటిదాకా 27 వేలకు పైగా గ్రహశకలాలను గుర్తించారు. కానీ ప్రస్తుతానికైతే వీటిలో మనకు ప్రమాదకరమైనవి లేవు.
- చివరగా, ఈ ప్రయోగంతో భూమికి వచ్చిన ముప్పేమీ లేదని నాసా భరోసా ఇస్తోంది!

ప్రభుత్వ విధానాలపై... పీఎఫ్ఐ కుట్ర: ఎన్ఐఏ

కొచ్చి: ‘‘భారతదేశంపై ద్వేషం పెంచుకునేలా, కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో తప్పుడు అభిప్రాయం బలపడేలా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కుట్రలు పన్నుతోంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోంది. ఇందుకు ఆధారాలను సంపాదించాం’’ అని జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రెండ్రోజుల క్రితం దేశవ్యాప్తంగా పీఎఫ్ఐ, అనుబంధ సంస్థల కార్యాలయాల్లో జరిపిన ఆకస్మిక సోదాల్లో సంబంధిత డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొంది. ఈ మేరకు కొచ్చి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో నివేదిక సమర్పించింది. ‘‘నిందితులైన పదిమందిని మాకు అప్పగించండి. కుట్ర విస్తృతిని తెల్సుకునేందుకు వారిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉంది’’ అని కోరింది. ‘‘లష్కరే తోయిబా, ఇస్లామిక్ స్టేట్, అల్-ఖైదా ఉగ్రసంస్థల్లో చేరేలా యువతను పీఎఫ్ఐ ప్రోత్సహిస్తోంది. జిహాద్ పేరిట ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతూ భారత్‌లోనూ ఇస్లామిక్ పాలనను తెచ్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. ఒక వర్గం నేతలను లక్ష్యంగా చేసుకుంటూ, సమాజంలో అరాచకం పెచ్చరిల్లేలా చేసే పథక రచనలు ఉన్న డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నాం’’ అని కోర్టుకు ఎన్ఐఏ తెలిపింది.

చైనాలో సైనిక కుట్ర?


గృహనిర్బంధంలో జిన్‌పింగ్ అంటూ వదంతులు

- సైన్యం గుప్పెట్లో బీజింగ్ అంటూ సోషల్ మీడియాలో ప్రచారం
- మౌనమే చైనా సమాధానం

బీజింగ్: చైనాలో పెను సంచలనమే చోటుచేసుకుందా? కరడుగట్టిన క్రమశిక్షణకు మారుపేరైన ఆ దేశ సైన్యం ఏకంగా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పైనే తిరుగుబాటు చేసిందా? అత్యంత శక్తిమంతమైన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సారథ్యం నుంచి పింగ్‌ను తప్పించారా? ఆయనను గృహనిర్బంధంలో ఉంచారా? పింగ్‌ను పూర్తిగా తెరమరుగు చేసేలా కమ్యూనిస్టు పార్టీలోని ప్రత్యర్థులు ప్రణాళిక రచించారా? ఆయన ఎస్‌సీఓ సదస్సు కోసం ఉజ్బెకిస్తాన్‌లో ఉండగానే దాన్ని పకడ్బందీగా అమలు చేశారా? సెప్టెంబర్ 16న సదస్సు నుంచి తిరిగి రాగానే బీజింగ్ విమానాశ్రయంలోనే పింగ్‌ను అదుపులోకి తీసుకున్నారా? ఆయన స్థానంలో సైనిక జనరల్ లీ కియావో మింగ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారా? శనివారమంతా సోషల్ మీడియాలో ప్రపంచవ్యాప్తంగా ఇవే వదంతులు జోరుగా షికారు చేశాయి. రాజకీయ నాయకులతో సహా పలు రంగాల ప్రముఖులంతా వీటిని ట్వీట్, రీ ట్వీట్ చేస్తూ పోవడం పెను కలకలానికి దారితీసింది. పలువురు చైనీయులు సోషల్ మీడియాలో ఈ మేరకు జోరుగా పోస్టులు పెట్టారు. రాజధాని బీజింగ్‌ను సైన్యం గురువారం అన్నివైపుల నుంచీ చుట్టుముట్టిందంటూ అమెరికాలో ఉంటున్న చైనా మానవ హక్కుల కార్యకర్త జెన్నిఫర్ జెంగ్ ట్వీట్ చేశారు. శివార్లలోని హువాన్‌లై కౌంటీ నుంచి హెబెయ్ ప్రావిన్స్‌లోని జాంగ్‌జియాకు సిటీ దాకా 80 కిలోమీటర్ల పొడవునా సైన్యం కవాతు చేసిందని చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బీజేపీ నేత సుబ్రమణ్యస్వామితో పాటు పలువురు భారత కమ్యూనిస్టు నాయకులు ఈ వదంతులను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేశారు. అయితే చైనా నుంచి మాత్రం దీనిపై అధికారికంగా ఇప్పటిదాకా ఎలాంటి సమాచారం గానీ, ఖండన గానీ రాలేదు.

ఉన్నట్టుండి ఎందుకిలా...?

జిన్‌పింగ్‌కు ఉద్వాసన పలికారంటూ ఉన్నట్టుండి ఇలా వదంతులు ఎందుకు ప్రబలుతున్నాయన్న చర్చ కూడా జోరుగా జరుగుతోంది. కమ్యూనిస్టు నేతలు, ఉన్నతాధికారుల అవినీతిపై కొద్దిరోజులుగా పింగ్ ఉక్కుపాదం మోపుతున్నారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సోదాలు, అరెస్టులు, విచారణలు జరుగుతున్నాయి. తాజాగా ఇద్దరు మాజీ మంత్రులకు మరణశిక్ష విధించారు. మరో నలుగురు అత్యున్నత స్థాయి అధికారులకు జీవిత ఖైదు పడింది. ఈ ఆరుగురూ పాలక చైనా కమ్యూనిస్టు పార్టీలో జిన్‌పింగ్ ప్రత్యర్థి వర్గంలోని వారని చెబుతున్నారు. అవినీతిపై పోరు ముసుగులో ఆయన తెలివిగా వారిని అడ్డు తొలగించుకుంటున్నట్టు భావిస్తున్నారు. దీన్ని ఎలాగైనా అడ్డుకోకుంటే తామందరికీ ఇదే గతి తప్పదని పింగ్ ప్రత్యర్థి వర్గంలో వణుకు మొదలైందట. ఈ తిరుగుబాటు దాని ఫలితమేనన్నది ఓ వాదన. శుక్రవారం అధికారులకు జీవితఖైదు నిర్ణయాలు వెలువడగానే ఏ కారణమూ చెప్పకుండా దేశవ్యాప్తంగా ఏకంగా 60 శాతం విమాన సర్వీసులు రద్దయ్యాయన్న వార్తలు వదంతులకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఆ వెంటనే బీజింగ్‌పైకి సైనిక కవాతు మొదలైందని కూడా చెబుతున్నారు. కవాతు దారిలో విపరీతంగా పొగ వెలువడుతూ కన్పించిందంటూ అమెరికాలో స్థిరపడ్డ చైనా రచయిత గార్డన్ చాంగ్ ట్వీట్ చేశారు. చైనా అస్థిరత గుప్పెట్లోకి వెళ్లిదంటూ ముక్తాయించారు. శనివారం నాటికి చైనాకు విదేశీ విమాన సర్వీసులు దాదాపుగా నిలిచిపోయాయంటున్నారు. బీజింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నిజంగానే శుక్రవారం దాదాపుగా స్తంభించిపోయింది. నగరానికి బయటి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయినట్టు కూడా చెబుతున్నారు. షాంఘై వంటి నగరాలకు మాత్రం విమాన సర్వీసులు సాధారణంగానే కొనసాగాయంటున్నారు.



ఇవీ వదంతులు...

జిన్‌పింగ్‌ను తప్పించేలా కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు సాంగ్ పింగ్‌తో కలిసి మాజీ అధ్యక్షుడు హూ జింటావో, మాజీ ప్రధాని వెన్ జియబావో పథక రచన చేసినట్టు న్యూస్ హైలాండ్ విజన్ చెప్పుకొచ్చింది. ‘‘అందులో భాగంగానే పార్టీ సీనియర్ సభ్యుల రక్షణ వ్యవహారాలు చూసే ప్రత్యేక విభాగమైన సెంట్రల్ గార్డ్ బ్యూరో (సీజీబీ) నియంత్రణను పింగ్ నుంచి తమ చేతుల్లోకి తీసుకున్నారు. ఆ వెంటనే పింగ్ సైనికాధికారాలకు కూడా కత్తెర వేశారు’’ అని పేర్కొంది. ‘‘ఇదంతా పింగ్ ఉజ్బెకిస్తాన్‌లో ఉండగానే జరిగిపోయింది. విషయం తెలుస్తూనే పింగ్ హుటాహుటిన సెప్టెంబర్ 16న బీజింగ్ చేరుకున్నారు. ఆ వెంటనే ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని జోంగ్‌నాహై ప్రాంతంలో గృహనిర్బంధంలో ఉంచారు’’ అని తెలిపింది. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యాలయంతో పాటు ముఖ్య విభాగాలన్నీ ఉన్నది అక్కడే కావడం విశేషం. ప్రస్తుతం జింటావోనే పూర్తిగా చక్రం తిప్పుతున్నట్టు సమాచారం. జాతీయ భద్రత, సైనిక సంస్కరణలపై బుధవారం బీజింగ్‌లో జరిగిన అత్యున్నత స్థాయిలో భేటీలోనూ జిన్‌పింగ్ లేరని చెబుతున్నారు.

‘ప్రత్యేక సేవల’కు నిరాకరించినందుకే...

రిసెప్షనిస్టును చంపేశారు

ఉత్తరాఖండ్ రిసార్ట్ కేసును ఛేదించిన పోలీసులు

- మాజీ మంత్రి ఆర్య కొడుకే సూత్రధారి
- పార్టీ నుంచి సస్పెండ్ చేసిన బీజేపీ



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో సంచలనం సృష్టించిన రిసార్ట్ మహిళా రిసెప్షనిస్టు (19) హత్య కేసును పోలీసులు ఛేదించారు. అతిథులకు ‘ప్రత్యేక సేవలు’ అందించడానికి నిరాకరించినందుకే సదరు యువతిని హత్య చేశారని రాష్ట్ర డీజీపీ అశోక్ కుమార్ చెప్పారు. ఈ హత్యకు సూత్రధారి రిసార్ట్ యజమానేనని వెల్లడించారు. ఉత్తరాఖండ్ బీజేపీ నాయకుడు, గతంలో రాష్ట్ర మంత్రి హోదాలో ఉత్తరాఖండ్ మాటీ బోర్డు చైర్మన్‌గా చేసిన వినోద్ ఆర్య కుమారుడు పులకిత్ ఆర్యకు చెందిన రిసార్ట్‌లో బాధితురాలు రిసెప్షనిస్టుగా పనిచేసేది. గత సోమవారం ఉదయం నుంచి కనిపించకుండా పోయింది. ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫేస్‌బుక్ స్నేహితురాలు పోలీసులను ఆశ్రయించింది. రిసార్ట్‌లో అతిథులతో సన్నిహితంగా గడపాలంటూ యజమాని వేధిస్తున్నాడంటూ తనతో గోడు వెళ్లబోసుకుందని వివరించింది. ఈ దిశగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రిసార్ట్ మేనేజర్ సౌరభ్ భాస్కర్, అసిస్టెంట్ మేనేజర్ అంకిత్ గుప్తాతో కలిసి యువతిని పులకిత్ హత్య చేసినట్లు గుర్తించారు. వారిని శుక్రవారం అరెస్టు చేసి, కోర్టులో ప్రవేశపెట్టారు. అనంతరం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. రిసార్ట్‌ను అక్రమంగా నిర్మించినట్లు తేల్చి కూల్చివేత ప్రారంభించారు. బాధితురాలి మృతదేహాన్ని చీలా కెనాల్ నుంచి శనివారం వెలికితీశారు. రిసార్ట్‌కు సమీపంలోనే పులకిత్ ఆర్యకు చెందిన పచ్చళ్ల ఫ్యాక్టరీకి మంటలు అంటుకోవడం చర్చనీయాంశంగా మారింది. సాక్ష్యాధారాలను మాయం చేయడానికి ఈ పని చేయించినట్లు చెప్తున్నారు. దీనిపై సిట్ దర్యాప్తుకు సీఎం పుష్కర్‌సింగ్ ధామీ ఆదేశించారు. పులకిత్ ఆర్యను, ఆయన తండ్రి వినోద్ ఆర్యను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఉత్తరాఖండ్ బీజేపీ ఇన్‌చార్జి మానవీర్ చౌహాన్ శనివారం ప్రకటించారు.

దారుణాలపై రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ: రిసెప్షనిస్టు హత్య, యూపీలోని మొరాదాబాద్‌లో ఓ మహిళ నగ్నంగా నడుచుకుంటూ వస్తున్న ఉదంతంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సంఘటనలు అందరినీ కలిచివేస్తున్నాయంటూ శనివారం ఆయన ట్వీట్ చేశారు. మహిళలు భద్రంగా ఉంటేనే భారత్ అభివృద్ధి చెందుతుందని తేల్చిచెప్పారు. మొరాదాబాద్ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మళ్లీ బీజేపీ వైపే హిమాచల్ ఓటర్లు

బీజేవైఎం ర్యాలీలో ప్రధాని మోదీ



మండి: ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌ల్లో మాదిరిగా మళ్లీ బీజేపీకే అధికారమివ్వాలని హిమాచల్ ఓటర్లు నిశ్చయించుకున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మండికి చెందిన బీజేపీ యువజన విభాగం కార్యకర్తలనుద్దేశించి ప్రధాని శనివారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. అననుకూల వాతావరణం కారణంగా మండిలోని పడ్డల్ మైదాన్‌లో భారతీయ జనతా యువమోర్చా ఏర్పాటు చేసిన ‘యువ విజయ్ సంకల్ప్ ర్యాలీ’కి హెలికాప్టర్ ద్వారా చేరుకోవడం సాధ్యం కాకపోవడంతో ఆయన ఆన్‌లైన్‌లోనే ప్రసంగించారు. ఐదేళ్లకోసారి అధికార పార్టీని మార్చాలన్న సంప్రదాయాన్ని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఓటర్లు పక్కనబెట్టారని ఆయన చెప్పారు. అదేవిధంగా, బీజేపీ పాలన, అభివృద్ధి పనులను చూసి హిమాచల్ ఓటర్లు, యువత కూడా మరోసారి బీజేపీయే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. బీజేపీ యువత ప్రాతినిధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. హిమాచల్ ప్రదేశ్ ఫార్మా హబ్‌గా రూపుదాలుస్తోందని, డ్రోన్ విధానం రూపకల్పనలో ముందుందని చెప్పారు.

8 నిమిషాల్లోనే గుండె వైఫల్యం నిర్ధారణ

కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేసిన ఈస్ట్ ఆంగ్లియా వర్సిటీ పరిశోధకులు



లండన్: సంప్రదాయ మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) పరీక్ష ద్వారా గుండె వైఫల్యాన్ని గుర్తించేందుకు 20 నిమిషాలకుపైగా సమయం పడుతుంది. కానీ, కేవలం 8 నిమిషాల్లోనే గుర్తించే అత్యాధునిక సాంకేతికతను బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ ఆంగ్లియా పరిశోధకులు అభివృద్ధి చేశారు. అంటే ఎంఆర్ఐ పరీక్షతో పోలిస్తే సగం కంటే తక్కువ సమయంలోనే గుండె వైఫల్యాన్ని నిర్ధారించవచ్చు. దీనివల్ల సమస్యను 8 నిమిషాల్లోనే గుర్తించి, రోగులకు ప్రభావవంతమైన చికిత్స అందించవచ్చని పరిశోధకులు చెప్పారు. ఎంఆర్ఐతో సవివరమైన 4డీ ఫ్లో చిత్రాలను అభివృద్ధి చేసి, గుండె పనితీరును తెలుసుకోవచ్చని అన్నారు. ఈ టెక్నాలజీకి ‘4డీ ఫ్లో ఎంఆర్ఐ’ అని పేరు పెట్టారు. ఇందులో గుండె కవాటాలు, గుండె లోపలికి రక్తప్రవాహాన్ని స్పష్టం చూడవచ్చు. వీటిని బట్టి రోగులకు ఎలాంటి చికిత్స అందించాలన్నది వైద్యులు నిర్ణయించుకోవచ్చు. ఈ పరిశోధన వివరాలను యూరోపియన్ రేడియాలజీ ఎక్స్‌పరిమెంటల్ పత్రికలో ప్రచురించారు. హార్ట్ ఫెయిల్యూర్‌ను గుర్తించే విషయంలో ఇది విప్లవాత్మకమైన టెక్నాలజీ అని పరిశోధకులు వెల్లడించారు.

బీజేపీ ఓటమి ఖాయం: లాలూ

నేడు ఢిల్లీలో సోనియా, నితీశ్‌లతో భేటీ



పాట్నా: కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు బుద్ధి లేదంటూ ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ శనివారం విరుచుకుపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని జోస్యం చెప్పారు. బిహార్‌లో జంగిల్‌రాజ్ అంటూ అమిత్ షా పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. వాస్తవానికి గుజరాత్‌లో అమిత్ షా ఉన్నప్పుడే జంగిల్‌రాజ్ రాజ్యమేలిందని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలన్నీ చేతులు కలపాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రతిపక్షాల ఐక్యత కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. లాలూప్రసాద్ బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో కలిసి ఆదివారం సాయంత్రం ఢిల్లీలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో ‘ప్రతిపక్షాల ఐక్యతే’ ప్రధాన అజెండా అని లాలూ తెలిపారు. ఆయన శనివారం సాయంత్రం పాట్నా నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మరోవైపు హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓంప్రకాశ్ చౌతాలా ఆధ్వర్యంలో ఆదివారం జరిగే ర్యాలీకి బిహార్ సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ హాజరయ్యే అవకాశం ఉంది. మరికొందరు ప్రతిక్ష నేతలు ఈ ర్యాలీలో పాలుపంచుకోనున్నట్లు తెలుస్తోంది.

● నింగి నుంచి నీళ్లలోకి...!



దక్షిణ ఫ్రాన్స్‌లోని మోంట్‌పిల్లర్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండయ్యాక రన్‌వే దాటి దూసుకెళ్లి సరస్సులోకి ఒరిగిన సరకు రవాణా విమానం. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు

ప్రధాన సమస్యల నుంచి పక్కదారి

ఇదే బీజేపీ నైజం: రాహుల్ మండిపాటు

త్రిసూర్(కేరళ): విపరీతంగా పెరిగిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల ధాటికి ఆగ్రహావేశాలతో ఉన్న ప్రజలను సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు బీజేపీ సర్కార్ శతథా ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎగసిన ధరల అంశాలను గాలికొదిలేసి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ద్వయం సమాజంలో విద్వేషాన్ని పెంచి హింసకు తావు కల్పిస్తున్నాయని రాహుల్ మండిపడ్డారు. భారత్ జోడో యాత్రను శనివారం ఆయన త్రిసూర్ దగ్గర్లోని పెరంబ్రలో ప్రారంభించారు. త్రిసూర్‌లో భారీ జనసందోహానుద్దేశించి రాహుల్ ప్రసంగించారు. ‘‘గత ఏడు దశాబ్దాల్లో కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ఏం చేసిందని తరచూ ప్రధాని మోదీ అడుగుతుంటారు. అయితే, మోదీ జీ, మేం ఎన్నడూ దేశంలో నిరుద్యోగిత ఇంతటి గరిష్ట స్థాయికి తేలేదు. నిత్యావసరాల ధరలూ ఈ స్థాయికి పెరగలేదు. మా యూపీఏ హయాంలో వంటగ్యాస్ కోసం రూ.400 సరిపోయేవి. ఆ ధరే ఎక్కువ అన్నట్లు ఆనాడు మీరు మాట్లాడారు. కానీ, ఇప్పుడు రూ.1,000 దాటేసింది. ఇప్పుడు ఒక్క ముక్క కూడా మాట్లాడరేం?’’ అని ప్రశ్నించారు.



యాత్రలో అభిమానులతో రాహుల్

‘‘ఇంధన ధరలు విపరీతంగా పెంచేసి సామాన్యుల సొమ్మును అన్యాయంగా లాక్కుంటున్నారు. కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తల బోషాణంలో పోస్తున్నారు. హింస, విద్వేషం పెరిగేలా చేసి ప్రజా సమస్యల నుంచి పౌరుల దృష్టిని కేంద్రం మళ్లిస్తోంది’’ అని ఆరోపించారు. ‘‘పట్టణ నిరుద్యోగిత రేటు దేశంలో కేరళలోనే అత్యధికం. రాష్ట్ర ప్రభుత్వ పాలనను విమర్శించడం నా ఉద్దేశంకాదు. సీఎం విజయన్‌కు నా విజ్ఞప్తి ఒక్కటే. యువత భవితను పట్టించుకోండి’’ అని రాహుల్ అన్నారు.

ఇరాన్‌లో హిజాబ్ ఆందోళనల్లో...

50 మందికి పైగా బలి

టెహ్రాన్: ఇరాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఆందోళనలు రోజురోజుకూ ఉధృతం రూపం దాలుస్తున్నాయి. కొత్త నగరాలు, పట్టణాలకు వ్యాపిస్తున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు వీధుల్లోకి వచ్చి, నిర్బంధ హిజాబ్ ధారణ వద్దంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు నిరసనలను ఇరాన్ భద్రతా దళాలు అణచివేస్తున్నాయి. భద్రతా సిబ్బంది దాడుల్లో ఇప్పటిదాకా 50 మందికిపైగానే ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ హ్యూమన్ రైట్స్(ఐహెచ్ఆర్) అనే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ(ఎన్జీఓ) ప్రకటించింది. ఉత్తర గిలాన్ ప్రావిన్స్‌లోని రెజ్వన్‌షాహర్ పట్టణంలో పోలీసుల కాల్పుల్లో ఆరుగురు బలయ్యారని తెలియజేసింది. బబోల్, అమోల్‌లోనూ నిరసనలు మిన్నంటుతున్నాయి. ఆయా పట్టణాల్లో కాల్పుల్లో పలువురు మృతిచెందారని ఫ్రాన్స్ మీడియా సంస్థ పేర్కొంది. ఇరాన్ అత్యున్నత మతపెద్ద ఖమేనీ విగ్రహాన్ని ఆయన స్వస్థలం మషాద్‌లో నిరసనకారులు దహనం చేశారు. మరోవైపు ప్రభుత్వానికి మద్దతుగా టెహ్రాన్‌లో పలువురు ర్యాలీలు నిర్వహించారు. ఇరాన్‌లో పరిస్థితులపై ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు.

'ఏపీఈఆర్‌సీ'కి మరిన్ని అధికారాలు

- రెండు గెజిట్ నోటిఫికేషన్లను విడుదల చేసిన కేంద్ర విద్యుత్ శాఖ
- ఇకపై మూడు నెలలకోసారి ఏపీఈఆర్‌సీకి డిస్కంల నివేదికలు
- వీటిని పరిశీలించి, నెలలో కేంద్రానికి పంపనున్న ఈఆర్‌సీలు



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) అధికారాలను మరింత విస్తృతం చేస్తూ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రైవేటు డిస్కంలకు మార్గం సుగమం చేస్తూ మరో గెజిట్ ఇచ్చింది. వాస్తవానికి ఈ రెండు ప్రతిపాదనలను కేంద్రం విద్యుత్ చట్టం సవరణ బిల్లులో ప్రతిపాదించింది. అయితే, ఆ బిల్లు ఇప్పట్లో వచ్చే పరిస్థితులు కనిపించకపోవడంతో గెజిట్ రూపంలో వీటిని తెచ్చింది. విద్యుత్ చట్టం-2003లోని సెక్షన్ 176లో అదనంగా రెండు నిబంధనలు చేరుస్తూ నియమావళిని సవరించింది. ఈ నెల 21 నుంచే ఈ నిబంధనలు అమలులోకి వస్తాయని కేంద్రం వెల్లడించింది.

ఒక చైర్మన్, ఇద్దరు సభ్యులు గల ఏపీఈఆర్‌సీకి ప్రస్తుతం విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు ఏడాదికోసారి ఆదాయ, వ్యయాల నివేదిక (ఏఆర్ఆర్)లను సమర్పిస్తున్నాయి. ఆ నివేదికలపై బహిరంగ విచారణ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి మరుసటి ఏడాది విద్యుత్ చార్జీల (టారిఫ్) పెంపును మండలి నిర్ణయిస్తుంటుంది. డిస్కంలు మధ్యంతరంగా సమర్పించే ఇంధన సర్దుబాటు (ట్రూ అప్) చార్జీలపై అవసరానికి అనుగుణంగా అనుమతులు జారీ చేస్తుంటుంది. విద్యుత్ సంస్థలు, ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరిస్తుంటుంది. కేంద్రం ఇచ్చిన తాజా గెజిట్ ప్రకారం విద్యుత్ కొనుగోలు, పంపిణీ వివరాలు, ఆదాయ వ్యయాలు, రాయితీల గణాంకాలు వంటి నివేదికలను ప్రతి డిస్కం మూడు నెలలకోసారి ఏపీఈఆర్‌సీకి సమర్పించాలి. వీటిని విద్యుత్ నియంత్రణ మండలి క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ధారించుకున్న తరువాత నెల రోజుల్లోగా కేంద్రానికి పంపించాలి. అలాగే ఇప్పుడు చేస్తున్నట్లుగానే విద్యుత్ చార్జీల సవరణ ఆదేశాలు కూడా సకాలంలోనే చేయాలి. ఇందుకోసం డిస్కంలు సమర్పించే లెక్కలు వాస్తవమో కాదో తేల్చాల్సిన బాధ్యత మండలిపై ఉంటుంది. దీంతో ఏపీఈఆర్‌సీ మరింత అప్రమత్తంగా, కఠినంగానూ వ్యవహరించాల్సి ఉంటుందని అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

మోదీని సాగనంపాలి

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



సాక్షి, అమరావతి: దేశాన్ని రక్షించుకోవాలంటే బీజేపీ ఆధ్వర్యంలోని మోదీ ప్రభుత్వాన్ని సాగనంపాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఆర్థిక దోపిడీ ఆపాలన్నా, రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని, ప్రజల హక్కులను కాపాడుకోవాలన్నా అదొక్కటే మార్గమని తెలిపారు. దేశ రక్షణ భేరిలో భాగంగా శనివారం విజయవాడలోని జింఖానా మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఏడేళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం, పేదరికం, ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అదే సమయంలో పెద్దపెద్ద పెట్టుబడిదారులకు రూ.11 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దుచేశారని, రూ.2 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. రుణాల పేరుతో తీసుకున్న డబ్బును పెట్టుబడిదారులు ఎగ్గొడుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. వాటిని వసూలుచేస్తే దేశం అన్ని రంగాల్లోనూ ముందుకెళ్తుందని, సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు నిధుల లేమి ఉండదని వివరించారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా వదిలేసిన మోదీ ప్రభుత్వం దేశంలోని సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలు, రవాణా వ్యవస్థలన్నిటినీ వరుసగా అమ్మేస్తోందని ఏచూరి ఆందోళన వ్యక్తంచేశారు. దేశంలో ఐదుగురు మహా కోటీశ్వరులందరూ గుజరాత్‌కు చెందిన వారేనన్నారు. ఇక ప్రశ్నించిన వారిపైనా, ప్రతిపక్ష నేతలపైనా సీబీఐ, ఈడీతో దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోందని తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతులపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, ఇదే ధోరణి కొనసాగితే రాజకీయ పతనం తప్పదని, ఆ పోరాటాలకు సీపీఎం నాయకత్వం వహిస్తుందని హెచ్చరించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ నేతలు ఎంఏ గఫూర్, సుబ్బరావమ్మ, మధు, గిరిజన నాయకులు మొడియం నాగమణి తదితరులు ప్రసంగించారు.

ఉద్యోగుల పరస్పర బదిలీపై నిర్ణయం తీసుకోండి

తెలంగాణ సీఎస్‌కు ఏపీ సీఎస్ సమీర్‌శర్మ లేఖ



సాక్షి, అమరావతి: ఏపీ నుంచి తెలంగాణకు అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత బదిలీ ప్రాతిపదికన వచ్చేందుకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వోద్యోగుల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలంగాణ సీఎస్ సోమేష్‌కుమార్‌కు లేఖ రాశారు. తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేందుకు 1,369 మంది తెలంగాణ ఉద్యోగులు అంగీకారం తెలపగా, ఏపీ నుంచి అక్కడికి వెళ్లేందుకు 1,808 మంది సిద్ధంగా ఉన్నట్లు ఆ లేఖలో గుర్తుచేశారు. ఈ క్రమంలో తెలంగాణకు వెళ్లాలనుకునే ఏపీ ఉద్యోగులకు నిరంభ్యంతర పత్రాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందని, అలాగే.. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా తెలియజేయాలని సీఎస్ సమీర్‌శర్మ పేర్కొన్నారు.

నిట్ డైరెక్టర్ తొలగింపు

- కేంద్ర ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశాలు
- డైరెక్టర్ సీఎస్‌పీ రావుపై పలు అభియోగాలు
- సీబీఐ కేసులు నమోదు
- మార్చి 30న రావు సస్పెన్షన్
- విచారణకు జూన్ 27న వన్‌మ్యాన్ కమిటీ నియామకం
- రావు డైరెకర్ పదవికి అనర్హుడని తేల్చిన కమిటీ
- కమిటీ నివేదికను అనుసరించి రావు తొలగింపు



ఏపీ నిట్ పరిపాలన భవనం
(ఇన్‌సెట్‌లో) నిట్ డైరెక్టర్ సీఎస్‌పీ రావు

తాడేపల్లిగూడెం: ప్రతిష్టాత్మక ఉన్నత విద్యా సంస్థ ఏపీ నిట్ డైరెక్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఆ పదవి నుంచి తొలగించింది. అవినీతి ఆరోపణలు, సీబీఐ కేసుల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 30న సస్పెండైన నిట్ డైరెక్టర్ సీఎస్‌పీ రావును టెర్మినేట్ చేసింది. వరంగల్ నిట్ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సీఎస్‌పీ రావు ఏపీ నిట్‌కు డైరెక్టర్‌గా 2018 మార్చి 19న బాధ్యతలు తీసుకున్నారు. ఐదేళ్ల పదవీ కాలం లేదా 70 ఏళ్ల వయస్సు.. ఏది ముందైతే అప్పుడు డైరెక్టర్ పదవి నుంచి తొలగిపోవచ్చు. ఐదేళ్ల పదవీ కాలం ముగిసినా, ఇంకా వయస్సు ఉంటే మరోసారి డైరెక్టర్‌గా అవకాశం తెచ్చుకోవచ్చు. నిట్ తాత్కాలిక ప్రాంగణం నుంచి సొంత భవనానికి వచ్చే సరికి సీఎస్‌పీ రావుపై అభియోగాలు మొదలయ్యాయి. రావుకు సన్నిహితుడైన ఒక వ్యక్తి ద్వారా అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. నిట్ రెండు, మూడో స్నాతకోత్సవాలు జరిగాక రావు అవకతవకలకు పాల్పడుతున్నారంటూ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ చైర్‌పర్సన్, రాష్ట్రపతి భవన్, కేంద్ర ఉన్నత విద్యా శాఖ వరకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి, ఈ ఏడాది మార్చిలో 60వ పుట్టిన రోజు వేడుకలను సీఎస్‌పీ రావు అట్టహాసంగా జరుపుకొన్నారు. ఆ మరునాడే సీబీఐ కేసులు నమోదు కావడం, సీఎస్‌పీ రావు సస్పెండ్ కావడం జరిగింది. జూన్ 27న సస్పెన్షన్‌ను మరో 90 రోజులు పొడిగించారు. ఇదే సమయంలో సీఎస్‌పీ రావుపై వచ్చిన ఆరోపణలు, అభియోగాలపై విచారణకు రాష్ట్రపతి కార్యాలయం అనుమతితో జూన్ 27న వన్‌మ్యాన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ లోతుగా దర్యాప్తు జరిపింది. పూర్తి ఆధారాలను సేకరించింది. జాతీయ ప్రాధాన్యత కలిగిన ఉన్నత విద్యా సంస్థగా ఉన్న ఏపీ నిట్ డైరెక్టర్ స్థాయి వ్యక్తిగా రావు వ్యవహరించలేదని కమిటీ నివేదికను ఇచ్చింది. డైరెక్టర్ పదవికి అనర్హుడిగా తేల్చింది. ఈ నివేదిక ఆధారంగా సెంట్రల్ సివిల్ సర్వీస్ రూల్సును అనుసరించి సీఎస్‌పీ రావును డైరెక్టర్ పదవి నుంచి తొలగిస్తూ కేంద్ర ఉన్నత విద్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. దీని ప్రకారం మాతృ సంస్థ వరంగల్ నిట్‌కు సీఎస్‌పీ రావు రిపోర్టు చేయాలి. అభియోగాలపై క్రమశిక్షణ చర్యలు అక్కడ తీసుకోవాలనేది ఉత్తర్వుల్లో ఉన్న సారాంశం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్పెషల్ కలెక్టరు(భూసేకరణ) వారి కార్యాలయం, ఒంగోలు
ది ప్రకాశం జిల్లా భూసేకరణ ప్రకటన

లేఖ నెం.ఆర్.సి. బి /164/2021 — తేది.17-08-2022

ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్డ్ దాఖలా భూములను ప్రజాహిత ఉపయోగార్థం అనగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కలసపాడు బ్రాంచ్ కెనాల్ కి.మీ. 11.835 నుండి కి .మీ 16.070 కొరకు భూమి కావలయునని శ్రీయుత స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలికొండ ప్రాజెక్టు, ఒంగోలువారు భావించినందున, 2013 సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట శ్రీయుత స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీయుత స్పెషల్ డిప్యూటి కలెక్టరు, యల్.ఎ.ఆర్ అండ్ ఆర్.యూనిట్, కంభం వారు 2013వ సంవత్సరం 30 చట్టంలోని 19(1) విభాగం ననుసరించిన ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కలసపాడు బ్రాంచ్ కెనాల్ కి.మి. 11.835 నుండి కి.మి. 16.070 కొరకు భూమి అవసరమైనదని ఇందు మూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం — మండలము : గిద్దలూరు — గ్రామము : 54-సంజీవరావుపేట

క్రమ సంఖ్య	స. నెం. సబ్ డి. నెం.	మొత్తం విస్తీర్ణం ఎ.సెం.	భూస్థితి	భూసేకరణ జరిగింద విస్తీర్ణం ఎ.సెం.	సంబంధిత ఆసామీ పేరు (పట్టాదారు) మరియు చిరునామా	సంబంధిత ఆసామీ పేరు (అనుభవదారు) మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	17-1A	1.16	ఇనాం పుంజ	1.16	కామినేని ఓబులమ్మ భర్త చెన్నారెడ్డి	కామినేని ఓబులమ్మ భర్త చెన్నారెడ్డి	15	18	19	737	
2	17-1B	0.65	ఇనాం పుంజ	0.65	నంద్యాలవెంకటరామిరెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి	నంద్యాల వెంకటరామిరెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి	15	18	19	737	బోరు-1
3	17-1C	0.59	ఇనాం పుంజ	0.59	నంద్యాల వెంకట రామిరెడ్డి తండ్రి. తిరుపాల్ రెడ్డి	నంద్యాల వెంకటరామిరెడ్డి తండ్రి. తిరుపాల్ రెడ్డి	15	18	19	737	
4	17-1D	0.82	ఇనాం పుంజ	0.63	సంగని బాలిరెడ్డి తండ్రి. చిన్న రంగారెడ్డి	సంగని బాలిరెడ్డి తండ్రి. చిన్నరంగారెడ్డి	15	18	19	737	
5	17-1E	0.69	ఇనాం పుంజ	0.09	సంగని బాలిరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	సంగని బాలిరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	15	18	19	737	
6	17-1K	1.9	ఇనాం పుంజ	0.56	పల్లా పద్మావతి భర్త చంద్రా రెడ్డి	పల్లా పద్మావతి భర్త చంద్రా రెడ్డి	15	18	19	737	
7	17-1L	1.91	ఇనాం పుంజ	0.53	పల్లా లక్ష్మమ్మ భర్త చిన్న నాగిరెడ్డి	పల్లా లక్ష్మమ్మ భర్త చిన్న నాగిరెడ్డి	15	18	19	737	బోరు-1
8	17-2	2.00	ఇనాం పుంజ	0.45	పల్లా లక్ష్మమ్మ భర్త చిన్న నాగిరెడ్డి	పల్లా లక్ష్మమ్మ భర్త చిన్న నాగిరెడ్డి	15	18	19	737	
9	17-3A1	1.01	ఇనాం పుంజ	0.29	పల్లా అదవిరెడ్డి తల్లి ఓబులమ్మ	పల్లా అదవిరెడ్డి తండ్రి. శేషా రెడ్డి	15	18	19	737	
10				0.04	పల్లా చిన్న నాగిరెడ్డి తల్లి ఓబులమ్మ	పల్లా చిన్న నాగిరెడ్డి తండ్రి. శేషా రెడ్డి					
11	17-3A2	0.50	ఇనాం పుంజ	0.05	ఇతరులు	అంబటి లక్ష్మి రెడ్డి తండ్రి. అంకిరెడ్డి	15	18	19	737	
12	18-1A	2.05	సర్వీస్ ఇనాంపుంజ	0.83	అంబటి బాలిరెడ్డి తండ్రి. అంకిరెడ్డి	అంబటి బాలిరెడ్డి తండ్రి. అంకిరెడ్డి	17, 737	568	19, 17	736,735, 734,733	బోరు-1
13	18-1B	2.00	సర్వీస్ ఇనాంపుంజ	0.79	సంగని వెంకటమ్మ భర్త సుబ్బారెడ్డి	సంగని వెంకటమ్మ భర్త సుబ్బారెడ్డి	17, 737	568	19, 17	736, 735, 734, 733	బోరు-1
14				1.18	సంగని సుబ్బారెడ్డి తండ్రి. సుబ్బారెడ్డి	సంగని సుబ్బారెడ్డి తండ్రి. సుబ్బారెడ్డి					బోరు-1
15	18-1C	2.00	సర్వీస్ ఇనాంపుంజ	0.73	ఇతరులు	సంగని బాలిరెడ్డి తండ్రి. పెద్దరంగారెడ్డి	17, 737	568	19, 17	736,735, 734,733	
16	18-1D	2.00	సర్వీస్ ఇనాంపుంజ	0.55	సంగని రంగారెడ్డి తండ్రి. పుల్లారెడ్డి	సంగని రంగారెడ్డి తండ్రి. పుల్లారెడ్డి	17, 737	568	19, 17	736,735, 734,733	
17	18-1E	1.00	సర్వీస్ ఇనాంపుంజ	0.42	సంగని శ్రీనివాసరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	సంగని శ్రీనివాసరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	17, 737	568	19, 17	736,735, 734,733	
18	18-1F	0.65	సర్వీస్ ఇనాంపుంజ	0.65	సంగని శ్రీనివాసరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	సంగని శ్రీనివాసరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	17, 737	568	19, 17	736,735, 734,733	
19	18-1G	1.40	సర్వీస్ ఇనాంపుంజ	0.11	సంగని శ్రీనివాసరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	సంగని శ్రీనివాసరెడ్డి తండ్రి. బాలిరెడ్డి	17, 737	568	19, 17	736,735, 734	
20	18-2	4.20	సర్వీస్ ఇనాంపుంజ	2.06	బొర్ర వెంకట రెడ్డి తండ్రి. ఓబుల రెడ్డి	బొర్ర వెంకట రెడ్డి తండ్రి. ఓబుల రెడ్డి	17, 737	568	19, 17	736, 735, 734, 733	బావి-1
21				0.19		బొర్ర కోటి రెడ్డి తండ్రి. ఓబుల రెడ్డి					బోరు-1
22				0.87		బొర్ర నారాయణ రెడ్డి తండ్రి. ఓబులరెడ్డి					
23	18-3	3.60	సర్వీస్ ఇనాంపుంజ	0.51	బొర్ర నారాయణ రెడ్డి తండ్రి. ఓబులరెడ్డి	బొర్ర నారాయణ రెడ్డి తండ్రి. ఓబులరెడ్డి	17, 737	568	19, 17	736, 735, 34, 733	
				0.31	బొర్రా కోటిరెడ్డి తండ్రి ఓబులరెడ్డి	బొర్రా కోటిరెడ్డి తండ్రి ఓబులరెడ్డి					
24				0.11	మూలే శ్రీనివాసరెడ్డి తండ్రి. అంకిరెడ్డి	మూలే శ్రీనివాసరెడ్డి తండ్రి. అంకిరెడ్డి					
25				0.53	మూలే రమణారెడ్డి తండ్రి. అంకిరెడ్డి	మూలే రమణారెడ్డి తండ్రి. అంకిరెడ్డి					
26				0.35	మూలే అచ్చమ్మ భర్త పుల్లారెడ్డి	కామిరెడ్డి రమాదేవి భర్త వెంకటసుబ్బారెడ్డి					
27	236	1.90	సర్కార్ పుంజ	0.735	బొంత శివ కృష్ణ తండ్రి. అవులయ్య	బొంత శివ కృష్ణ తండ్రి. అవులయ్య	237	320	235	237	
28				0.735	బొంత రాజ శేఖర్ తండ్రి. అవులయ్య	బొంత రాజ శేఖర్ తండ్రి. అవులయ్య					
29	292	4.41	సర్వీస్ ఇనాంపుంజ	0.58	మోడీ రంగయ్య తండ్రి. పెద్ద రంగయ్య	మోడీ రంగయ్య తండ్రి. పెద్ద రంగయ్య	300	293	291, 237	297	బోరు-1
30	293-1	2.18	సర్వీస్ ఇనాంపుంజ	0.18	శీలం నాగేశ్వర రెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	శీలం నాగేశ్వర రెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	292	237	237	294	
31				0.18	శీలం వేణుగోపాలరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	శీలం వేణుగోపాలరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి					
32	293-2	3.44	సర్వీస్ ఇనాంపుంజ	0.57	శీలం శ్రీనివాసరెడ్డి తండ్రి. మోహన్ రెడ్డి	శీలం శ్రీనివాసరెడ్డి తండ్రి. మోహన్ రెడ్డి	292	237	237	294	
33				0.83	శీలం వెంకటరమణారెడ్డి తండ్రి. మోహన్ రెడ్డి	శీలం వెంకటరమణారెడ్డి తండ్రి. మోహన్ రెడ్డి	292	237	237	294	
34	293-3	1.53	సర్వీస్ ఇనాంపుంజ	0.98	అరవ రామయ్య తండ్రి. ఓబయ్య	అరవ రామయ్య తండ్రి. ఓబయ్య	292	237	237	294	
35	293-4	1.23	సర్వీస్ ఇనాంపుంజ	0.52	బొంత ఆదిలక్ష్మమ్మ భర్త అవులయ్య	బొంత అవులయ్య తండ్రి. రాజయ్య	292	237	237	294	
36	294-1	0.45	సర్వీస్ ఇనాంపుంజ	0.075	శీలం నాగేశ్వర రెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	శీలం నాగేశ్వర రెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	297	320	293	295, 296	
37				0.075	శీలం వేణుగోపాలరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	శీలం వేణుగోపాలరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి					
38	294-2	1.83	సర్వీస్ ఇనాంపుంజ	0.01	శీలం అక్కిరెడి తండ్రి. అక్కిరెడ్డి	శీలం శ్రీనివాసరెడ్డి తండ్రి. మోహన్ రెడ్డి	297	320	293	295, 296	
39				0.09	శీలం అక్కిరెడ్డి తండ్రి. అక్కిరెడ్డి	శీలం వెంకటరమణారెడ్డి తండ్రి. మోహన్ రెడ్డి	297	320	293	295, 296	
40	300-1	3.26	ఇనాం పుంజ	1.37	పందనబోయిన పుల్లయ్య తండ్రి. తిరుమలయ్య	పందనబోయిన పుల్లయ్య తండ్రి. తిరుమలయ్య	301	292	290	299	టేకు-5 వేప-6
41				0.84	పందనబోయిన మాధవ తండ్రి. పెద్ద ఓబయ్య	పందనబోయిన మాధవ తండ్రి. పెద్ద ఓబయ్య					
42	300-2	2.48	ఇనాం పుంజ	0.09	పందనబోయిన పుల్లయ్య తండ్రి. తిరుమలయ్య	పందనబోయిన పుల్లయ్య తండ్రి. తిరుమలయ్య	301	292	290	299	
43	301-1	2.89	సర్కార్ పుంజ	0.36	గల్లా వీర నాగేశ్వరరావు తండ్రి. రామకోటయ్య	గల్లా వీర నాగేశ్వరరావు తండ్రి. రామకోటయ్య	302	300	289, 290	306	బోరు-1 అరటితోట
44				0.36	గల్లా భార్గవ మణికంట తండ్రి. వేణు	గల్లా భార్గవ మణికంట తండ్రి. వేణు					
45	302-1	1.21	సర్కార్ పుంజ	0.26	పందనబోయిన పెద్ద తిరుమలయ్య తండ్రి. పెద్ద తిమ్మయ్య	పందనబోయిన పెద్ద తిరుమలయ్య తండ్రి. పెద్ద తిమ్మయ్య	305, 304, 303	301	289	306	బోరు-1
46	302-2	2.30	సర్కార్ పుంజ	0.20	పందనబోయిన పెద్ద తిరుమలయ్య తండ్రి. తిమ్మయ్య	పందనబోయిన పెద్ద తిరుమలయ్య తండ్రి. తిమ్మయ్య	305, 304, 303	301	289	306	
47	302-3	1.32	సర్కార్ పుంజ	0.38	గంటా నడిపి అనంతయ్య తండ్రి అనంతయ్య	వెన్నబోయిన సుబ్బలక్ష్మమ్మ భర్త పెద్దయ్య	305, 304,303	301	289	306	
48	305-1	1.32	సర్కార్ పుంజ	0.41	పులిచింతల పెద్దబాలయ్య తండ్రి. రంగయ్య	పులిచింతల పెద్దబాలయ్య తండ్రి. రంగయ్య	308	302	304	306	
49	306-1	1.65	సర్కార్ పుంజ	0.825	ముత్యాలపాటి మాచర్లయ్య తండ్రి. లింగయ్య	ముత్యాలపాటి మాచర్లయ్య తండ్రి. లింగయ్య	308	299	305, 302, 301	307	
50				0.825	ముత్యాలపాటి కేశవరావు తండ్రి. లింగయ్య	ముత్యాలపాటి కేశవరావు తండ్రి. లింగయ్య					
51	306-2A	0.89	సర్కార్ పుంజ	0.23	తమ్మిదల కోటమ్మ భర్త కోటేశ్వరరావు	తమ్మిదల కోటమ్మ భర్త కోటేశ్వరరావు	308	299	305, 302,301	307	
52	306-2B	1.16	సర్కార్ పుంజ	0.85	పందరబోయిన తిరుమలయ్య తండ్రి. పెద్దతిరుమలయ్య	పందరబోయిన తిరుమలయ్య తండ్రి. పెద్దతిరుమలయ్య	308	299, 301	305, 302,	307	బోరు-1 టేకు-17 వేప-9, జామతోట
53	307-1	1.56	సర్కార్ పుంజ	0.51	ఇతరులు	ఇటికెల సుబ్బారావు తండ్రి. నాగన్న	308	299	306	312, 313	
54	307-2B	2.29	సర్కార్ పుంజ	0.01	పందరబోయిన ఆదిలక్ష్మి భర్త శ్రీనివాసులు	పందరబోయిన ఆదిలక్ష్మి భర్త శ్రీనివాసులు	308	299	306	312, 313	
55	311-1	2.99	ఇనాం పుంజ	0.85	శీలం రమణారెడ్డి తండ్రి. తిప్పా రెడ్డి	శీలం రమణారెడ్డి తండ్రి. తిప్పా రెడ్డి	309	308	210	406	
56	311-2	0.64	ఇనాం పుంజ	0.205	దాగం సెల్లి గారిపోలిరెడ్డి తండ్రి. నడిపి పోలిరెడ్డి	దాగం సెల్లి గారిపోలిరెడ్డి తండ్రి. నడిపి పోలిరెడ్డి	309	308	210	406	
57				0.205	దాగం సెల్లి గారిఅబ్బిరెడ్డి తండ్రి. పోలిరెడ్డి	దాగం సెల్లి గారిఅబ్బిరెడ్డి తండ్రి. పోలిరెడ్డి					
58	321-1	4.29	ఇనాం పుంజ	0.65	మార్తాల సాయిరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	మార్తాల సాయిరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	321	322	320	323	
59				0.65	మార్తాల వెంకటేశ్వరరెడ్డి తండ్రి. సుబ్బారెడ్డి	మార్తాల వెంకటేశ్వరరెడ్డి తండ్రి. సుబ్బారెడ్డి					
60				0.44	మార్తాల నారాయణరెడ్డి తండ్రి సుబ్బా రెడ్డి	నారాయణ రెడ్డి తండ్రి సుబ్బా రెడ్డి					
61	321-2	7.61	ఇనాం పుంజ	0.91	ఇతరులు	అవుల చిన్నక్క భర్త పెద్దిరాజా	321	322	320	323	
62				0.04		అవుల పెద్ద రాజయ్య తండ్రి. పెద్ద రాజయ్య					
63				0.63		అవుల ఐతయ్య తండ్రి. చంటి రాజయ్య					
64				0.24		కమ్మనేతుల ఆమన్ని భర్త నాగరాజా					
65	419-1	2.74	సర్కార్ పుంజ	0.15	బాపనపల్లి వీరనారాయణ తండ్రి. కాశయ్య	బాపనపల్లి వీరనారాయణ తండ్రి. కాశయ్య	560	417	421	568, 418	
66				0.33	బాపనపల్లి కాశయ్య తండ్రి. కాశయ్య	బాపనపల్లి కాశయ్య తండ్రి. కాశయ్య					
67	419-2	1.89	సర్కార్ పుంజ	0.11	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	560	417	421	568, 418	
68	420-1A	0.52	ఇనాం పుంజ	0.29	బాపనపల్లి కాశయ్య తండ్రి. కాశయ్య	బాపనపల్లి కాశయ్య తండ్రి. కాశయ్య	419	422	421	417	
69	420-1B	0.45	ఇనాం పుంజ	0.43	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	419	422	421	417	
70	420-1E	0.84	ఇనాం పుంజ	0.45	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	419	422	421	417	
71	420-1F	0.49	ఇనాం పుంజ	0.01	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	గోపవరం గోవర్ధన్ రెడ్డి తండ్రి. పోలిరెడ్డి	419	422	421	417	
72	420-1G	0.49	ఇనాం పుంజ	0.01	యర్రంరెడ్డి అంకమ్మ భర్త నారపరెడ్డి	యర్రంరెడ్డి అంకమ్మ భర్త నారపరెడ్డి	419	422	421	417	
73	420-1H	0.69	ఇనాం పుంజ	0.44	దాగం తిరుపాల్ రెడ్డి తండ్రి. పెద్దఎలామందారెడ్డి	దాగం తిరుపాల్ రెడ్డి తండ్రి. పెద్దఎలామందారెడ్డి	419	422	421	417	
74	420-2	2.21	ఇనాం పుంజ	0.64	యర్రంరెడ్డిచిన్నరంగారెడ్డి తండ్రి. నారపురెడ్డి	యర్రంరెడ్డిచిన్నరంగారెడ్డి తండ్రి. నారపురెడ్డి	419	422	421	417	
75	420-3	2.11	ఇనాం పుంజ	0.62	యర్రంరెడ్డి వెంకటరెడ్డి తండ్రి. నారపు రెడ్డి	యర్రంరెడ్డి వెంకటరెడ్డి తండ్రి. నారపు రెడ్డి	419	422	421	417	
76	422-1A2	1.18	సర్వీస్ ఇనాంపుంజ	0.19	ఇతరులు	గాజుల పల్లి రమణయ్య తండ్రి. వెంకటపతి	420, 417	427	423, 426	417, 416, 409	
77				0.19	ఇతరులు	గాజుల పల్లి శ్రీను తండ్రి. వెంకటపతి					
78				0.19	ఇతరులు	గాజులపల్లి వెంకటస్వామి తండ్రి. వెంకటపతి					
79	422-1A3	1.09	సర్వీస్ ఇనాంపుంజ	0.54	చింతం రెడ్డి కోటమ్మ భర్త కొండారెడ్డి	చింతం రెడ్డి కోటమ్మ భర్త కొండారెడ్డి	420, 417	427	423, 426	417, 416,409	
80	422-1A4	1.14	సర్వీస్ ఇనాంపుంజ	0.01	జూటూరి చిన్నకాశయ్య తండ్రి. కాశయ్య	జూటూరి చిన్నకాశయ్య తండ్రి. కాశయ్య	420, 417	427	423, 426	417, 416,409	
81	422-1C	0.77	సర్వీస్ ఇనాంపుంజ	0.48	దాగం అంకమ్మ భర్త వెంకట రంగారెడ్డి	దాగం అంకమ్మ భర్త వెంకట రంగారెడ్డి	417	427	426	417, 416,409	
82	422-3A	0.80	సర్వీస్ ఇనాంపుంజ	0.30	దాగం అంకమ్మ భర్త వెంకట రంగారెడ్డి	దాగం అంకమ్మ భర్త వెంకట రంగారెడ్డి	417	427	426	417, 416,409	
83	422-3B1	1.73	సర్వీస్ ఇనాంపుంజ	0.77	మోదిగారి పీరమ్మ భర్త వెంకట పతి	మోదిగారి పీరమ్మ భర్త వెంకట పతి	417	427	426	417, 416,409	
84	422-3B2	1.77	సర్వీస్ ఇనాంపుంజ	0.44	మోదిగారి ఓబులేసు తండ్రి. చిన్న బాలయ్య	మోదిగారి ఓబులేసు తండ్రి. చిన్న బాలయ్య	417	427	426	417, 416, 409	
85				0.39	మోదిగారి బాలఓబయ్య తండ్రి. చిన్న బాలయ్య	మోదిగారి బాలఓబయ్య తండ్రి. చిన్న బాలయ్య					
86	422-3C1	3.60	సర్వీస్ ఇనాంపుంజ	0.72	గజ్జా లక్ష్మమ్మ భర్త బాల నెమిలయ్య	గజ్జా లక్ష్మమ్మ భర్త బాల నెమిలయ్య	417	427	426	417, 416, 409	
87					కంచర్ల రంగమ్మ భర్త వెంకట రమణయ్య	కంచర్ల రంగమ్మ భర్త వెంకట రమణయ్య					
88	422-3C2D	2.47	సర్వీస్ ఇనాంపుంజ	2.21	పెల్లూరి పెద్ద బాలుడు తండ్రి. పెద్దవెంకటసుబ్బయ్య	పెల్లూరి పెద్ద బాలుడు తండ్రి.పెద్దవెంకటసుబ్బయ్య	417	427	426	417, 416, 409	
89	422-3C2A			0.56	మోదిగారి చిన్న ఓబన్న ఉరఫ్ బాతన్న తండ్రి చిన్న ఓబన్న	మోదిగారి చిన్న ఓబన్న ఉరఫ్ బాతన్న తండ్రి చిన్న ఓబన్న					
90	422-3C2B	1.61	సర్వీస్ ఇనాంపుంజ	1.45	ఇటికల రమాదేవి భర్త నాగయ్య	ఇటికల రమాదేవి భర్త నాగయ్య	420, 417	427	423, 426	417, 416,409	
91	422-3C2C	1.61	సర్వీస్ ఇనాంపుంజ	0.32	చిలకల లక్ష్మి రెడ్డి తండ్రి. గురవారెడ్డి	చిలకల లక్ష్మి రెడ్డి తండ్రి. గురవారెడ్డి	420, 417	427	423, 426	417, 416, 409	
92				0.72	చిలకల రామిరెడ్డి తండ్రి. గురవారెడ్డి	చిలకల రామిరెడ్డి తండ్రి. గురవారెడ్డి					
93	422-3C2E	1.53	సర్వీస్ ఇనాంపుంజ	0.36	బండారు బాలనరసింహులు తండ్రి. నరసింహులు	బండారు బాలనరసింహులు తండ్రి. నరసింహులు	420, 417	427	423, 426	417, 416,409	
94	426-1A	2.72	ఇనాం పుంజ	0.53	మోదిగారి సావిత్రదేవి భర్త పెద్ద ఓబయ్య	మోదిగారి సావిత్ర దేవి భర్త పెద్ద ఓబయ్య	422	427	425	422	
95	542-1	0.79	సర్వీస్ ఇనాంపుంజ	0.55	మోదిగారి ఓబులేసు తండ్రి. వెంకటేశ్వర్లు	మోదిగారి ఓబులేసు తండ్రి. వెంకటేశ్వర్లు	543, 546	541	536 537,538	557	
96	542-2	2.27	సర్వీస్ ఇనాంపుంజ	0.26	సిరిగిరి వెంకటయ్య తండ్రి. దిబ్బయ్య	సిరిగిరి వెంకటయ్య తండ్రి. దిబ్బయ్య	543, 546	541	536 537,538	557	
97	543-1	2.47	ఇనాం పుంజ	0.55	ఎర్రంరెడ్డి రమణారెడ్డి తండ్రి. నారపు రెడ్డి	ఎర్రంరెడ్డి రమణారెడ్డి తండ్రి. నారపు రెడ్డి	544	542, 557	546	554	
98	543-2	2.74	ఇనాం పుంజ	0.10	మోదిగారి బాలఓబయ్య తండ్రి. చిన్న బాలయ్య	మోదిగారి బాలఓబయ్య తండ్రి. చిన్న బాలయ్య	543, 546	541	536, 537, 538	557	
99				0.46	మోదిగారి బాలయ్య తండ్రి. పెద్ద ఓబులేసు	మోదిగారి బాలయ్య తండ్రి. పెద్ద ఓబులేసు					
100				0.45	మోదిగారి రమణయ్య తండ్రి. వెంకటేశ్వర్లు	మోదిగారి రమణయ్య తండ్రి. చిన్న బాలయ్య					
101	544-1	0.95	ఇనాం పుంజ	0.14	ఎర్రంరెడ్డి రమణారెడ్డి తండ్రి. నారపు రెడ్డి	ఎర్రంరెడ్డి రమణారెడ్డి తండ్రి. నారపు రెడ్డి	545	543	546	553, 554	
102	544-2	0.91	ఇనాం పుంజ	0.15	ఎర్రంరెడ్డి రమణారెడ్డి తండ్రి. నారపు రెడ్డి	ఎర్రంరెడ్డి రమణారెడ్డి తండ్రి. నారపు రెడ్డి	545	543	546	553, 554	
103	545-1	0.90	సర్కార్ పుంజ	0.08	శేగిరెడ్డి కొండారెడ్డి తండ్రి. తిరుమల రెడ్డి	శేగిరెడ్డి కొండారెడ్డి తండ్రి. తిరుమల రెడ్డి	547	544	546	553	
104	545-2	0.91	సర్కార్ పుంజ	0.07	శేగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి తండ్రి. పళ్ళెన్న	శేగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి తండ్రి. తిరుమల రెడ్డి	547	544	546	553	
105	545-3	1.54	సర్కార్ పుంజ	0.11	ఇతరులు	బారెడ్డి కోటేశ్వర రెడ్డి తండ్రి. ఎలమందా రెడ్డి	547	544	546	553	
106	545-4	0.94	సర్కార్ పుంజ	0.11	ఇతరులు	బారెడ్డి రంగా రెడ్డి తండ్రి. ఎలమందా రెడ్డి	547	544	546	553	
107	545-5	0.84	సర్కార్ పుంజ	0.11	ఇతరులు	బారెడ్డి రంగా రెడ్డి తండ్రి. ఎలమందా రెడ్డి	547	544	546	553	
108	547-1	0.79	సర్కార్ పుంజ	0.12	బాలు రమణా రెడ్డి తండ్రి ఐదవ కోటిరెడ్డి	కామిరెడ్డి రామసుబ్బారెడ్డి తండ్రి. సుబ్బారెడ్డి	548	545	27	553	
109	547-2	0.90	సర్కార్ పుంజ	0.06	బోల్లావుల రమణారెడ్డి తండ్రి రామిరెడ్డి బాలు అచ్చమ్మ భర్త ఐదవకోటిలింగారెడ్డి	కామిరెడ్డి రామసుబ్బారెడ్డి తండ్రి. సుబ్బారెడ్డి	548	545	27	553	

(మిగతా 8వ పేజీలో)

'సాక్షి' ఆధ్వర్యంలో ఎన్‌టీఎస్‌ఈ క్లాసులు

వీడియో క్లాసులు, మాక్‌టెస్టులు, సబ్జెక్ట్ నిపుణుల గైడెన్స్

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్, మెడిసిన్, లా, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్, బేసిక్ సైన్సెస్‌లో ఉన్నత విద్య దిశగా ప్రోత్సహించి ఆర్థిక తోడ్పాటునందించే స్కాలర్‌షిప్ పరీక్ష ఎన్‌టీఎస్‌ఈ (నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్) కు సాక్షి మీడియా ఆధ్వర్యంలో ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తోంది. సాక్షి మీడియా, మై ర్యాంక్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఎన్‌టీఎస్‌ఈ పరీక్షకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నాయి. ఈ పరీక్ష ఎన్‌సీఈఆర్‌టీ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) ఆధ్వర్యంలో జరుగుతుంది. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రెండు దశలుగా ఎన్‌టీఎస్‌ఈ (స్టేజ్ 1, స్టేజ్ 2) పరీక్ష నిర్వహించి.. ఏటా రెండు వేల మందిని స్కాలర్‌షిప్స్‌కు ఎంపిక చేస్తారు. https://www.sakshieducation.com వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా వీడియో క్లాసులు, మాక్‌టెస్టులు, సబ్జెక్ట్ నిపుణుల గైడెన్స్ మొదలైనవి విద్యార్థులు పొందవచ్చు. https://www.sakshieducation.com వెబ్‌సైట్‌కు వెళ్లి హోమ్ పేజీలో NTSE Onine Classes ను క్లిక్ చేసి రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాలకు 9505514424, 9666013544, 9912671555,9666697219 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఈ ఆన్‌లైన్ కోచింగ్ వ్యాలిడిటీ ఒక సంవత్సరం వరకు ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1,599 మాత్రమే. ఈ పరీక్షను నవంబర్/డిసెంబర్‌లో నిర్వహించే అవకాశముంది.

మరిన్ని వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

భళా బూడిద..!

- ఈ కంకర వాడితే సిమెంటు అవసరం లేదు
- రోడ్లు, భవన నిర్మాణాల్లో వినియోగానికి కసరత్తు
- ఎన్టీపీసీ ప్రయోగం సక్సెస్
- నిర్మాణ ఖర్చు తగ్గే అవకాశం... పర్యావరణానికీ మేలు

థర్మల్ విద్యుత్ ప్లాంట్ల నుంచి వచ్చే ఫ్లై యాష్‌తో కంకర తయారీ

సాక్షి, అమరావతి : బూడిద అనగానే ఎందుకూ పనికిరాదని తేలిగ్గా తీసేస్తాం. కానీ, అలా తీసిపడేసిన బూడిదతోనే కంకర తయారు చేసి పటిష్టంగా రహదారులు, భవనాలను నిర్మించవచ్చు. అది కూడా సిమెంటు అవసరం లేకుండానే. ఈ మేరకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) లిమిటెడ్ చేసిన ప్రయోగం ఫలించింది. దీనివల్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి వచ్చే బూడిదతో ఇబ్బందులు తొలగి జీవరాశులకు, పర్యావరణానికి మేలు కలుగనుంది. రోడ్లు, భవనాల నిర్మాణంలో ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. బూడిద విక్రయాల వల్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు ఆదాయమూ పెరగనుంది.

ఫలించిన పరిశోధనలు

థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే వ్యర్థాల్లో బూడిద (ఫ్లై యాష్) ప్రధానమైంది. దేశంలో బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఏటా సుమారు 258 మిలియన్ మెట్రిక్ టన్నుల బూడిద ఉత్పత్తి అవుతోంది. ఇందులో 78 శాతం బూడిదను సిమెంట్, సిరామిక్ వంటి పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నారు. బూడిద స్వభావాన్ని బట్టి వేరుచేసి టన్ను రూ.80 చొప్పున విక్రయిస్తారు. మిగిలినది యాష్ పాండ్లలో మిగిలిపోతుంది. అది గాలి, నీరులో కలిసి వాటిని కలుషితం చేస్తోంది. ఫలితంగా వాతావరణం దెబ్బతిని, దాని ప్రభావం జీవరాశులపై పడుతోంది. ఈ నేపథ్యంలో బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని తగ్గించాలని ఓ వైపు ప్రయత్నాలు కొనసాగుతుండగా, మరోవైపు ప్రస్తుతం వస్తున్న బూడిద వినియోగంపై ప్రయోగాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) లిమిటెడ్... బూడిదను ఉపయోగించి జియో పాలిమర్ ముతక కంకరను అభివృద్ధి చేసింది. ఈ కంకర జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్, బిల్డింగ్ మెటీరియల్స్ (ఎన్‌సీసీబీఎం) ధ్రువీకరించింది. ఇది సహజ కంకరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ఏటా దేశంలో 2వేల మిలియన్ మెట్రిక్ టన్నుల కంకరకు డిమాండ్ ఉంటుంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడిన బూడిదతో చేసిన కంకర ఈ డిమాండ్‌ను చాలా వరకు తీర్చే అవకాశం ఉంది. రాతి కంకర కోసం కొండలు, భూమిని తవ్వడం వల్ల ఏర్పడే పర్యావరణ అసమతొల్యాన్ని కూడా తగ్గిస్తుంది.



ఖర్చు తగ్గుతుంది

జియో పాలిమర్ కంకర ఉపయోగించినప్పుడు సిమెంట్ అవసరం లేదు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే బూడిద ఆధారిత జియోపాలిమర్ కంకరే బైండింగ్ ఏజెంటుగా పని చేస్తుంది. ఈ కంకర కర్బన ఉద్గారాలను తగ్గించడంలోనూ తోడ్పడుతుంది. నీటి వినియోగాన్ని కూడా తగ్గిస్తుంది. మరోవైపు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ జారీచేసిన మార్గదర్శకాలను అనుసరించి థర్మల్ విద్యుత్ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయిన బూడిదను మూడేళ్లలో వంద శాతం వినియోగించాలి. అందువల్ల త్వరలోనే జియో పాలిమర్ కంకర అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

లోసింగి అటవీ ప్రాంతంలో బుల్లి జింక స్వాధీనం

రెండు నెలల వయసు కలిగిన వింత ప్రాణి

నర్సీపట్నం (అనకాపల్లి జిల్లా): నర్సీపట్నం అటవీ రేంజ్ పరిధిలోని రోలుగుంట మండలం లోసింగిలో మౌస్ డీర్ (బుల్లి జింక)ను అటవీ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. రెండు నెలల వయసు కలిగిన వింత ప్రాణితో లోసింగి గ్రామంలో చిన్నారులు ఆడుకుంటుండగా జాన్ అనే వ్యక్తి గమనించి అటవీ అధికారులకు సమాచారమిచ్చారు. నర్సీపట్నం రేంజర్ లక్ష్మీనర్సు, సిబ్బందితో లోసింగి గ్రామం వెళ్లి పిల్లల దగ్గర ఉన్న మౌస్ డీర్‌ను స్వాధీనం చేసుకున్నారు. మౌస్ డీర్‌ను డీఎఫ్‌వో సూర్యనారాయణ పరిశీలించి, ఇది అరుదైన ప్రాణి అని చెప్పారు. అటవీ అధికారుల సంరక్షణలో జాగ్రత్తగా ఉంచారు. ఆదివారం విశాఖ జూకు అప్పగిస్తున్నట్లు రేంజర్ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మౌస్ డీర్

నేరస్తుల చుట్టూ ముద్రావలయం

- కనుపాప నుంచి కాలి వేలిముద్రల వరకు..
- 75 ఏళ్లపాటు భద్రపరిచే వ్యవస్థ
- సమర్థంగా, సమగ్రంగా కేసుల దర్యాప్తు

నేరస్తులు, ఖైదీల సమగ్ర బయోమెట్రిక్ డేటా సేకరణ

సాక్షి, అమరావతి: సమర్థంగా, సమగ్రంగా, త్వరగా కేసుల దర్యాప్తు దిశగా దేశం కీలక ముందడుగు వేయబోతోంది. అందుకోసం నేరస్తులు, ఖైదీల సమగ్ర బయోమెట్రిక్ డేటాను సేకరించే వ్యవస్థను రూపొందించాలని నిర్ణయించింది. కంటిపాప (రెటీనా) నుంచి కాలివేళ్ల దాకా మొత్తం బయోమెట్రిక్ డేటాను సేకరించనుంది. ఈమేరకు కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసులకు అధికారాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం క్రిమినల్ ఐడింటిఫికేషన్ చట్టాన్ని తీసుకొచ్చింది. దీనికి ఒక సమగ్ర విధానాన్ని రూపొందించమని జాతీయ నేరగణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ)ని ఆదేశించింది.

ఇప్పటివరకు ఖైదీల చేతి వేలిముద్రల సేకరణకే అధికారం

నేరస్తులు, అనుమానితుల సమగ్ర డేటాను భద్రపరచడం నేర పరిశోధనకు అత్యంత అవసరం. ఆ కీలక డేటా అందుబాటులో ఉంటే కేసుల దర్యాప్తు, అనుమానితులను అదుపులోకి తీసుకోవడం, సాక్ష్యాధారాల సేకరణ, నేరాన్ని నిరూపించడం సులభసాధ్యమవుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నేరస్తులు కొత్తకొత్త రీతుల్లో నేరాలకు పాల్పడుతున్నారు. మరోవైపు ఉగ్రవాదం, తీవ్రవాద బెడద పొంచి ఉండనే ఉంది. ఈ నేపథ్యంలో 1920లో రూపొందించిన ఐడెంటిఫికేషన్ ఆఫ్ ప్రిజనర్స్ చట్టాన్ని ఇంకా అనుసరిస్తుండటం సరికాదని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు భావించాయి. ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం ఖైదీల చేతి వేలిముద్రలను మాత్రమే సేకరించే అధికారం పోలీసులకు ఉంది. కానీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో కాలానుగుణంగా మారుతున్న నేరాల నిరూపణకు వేలిముద్రలు సరిపోవడంలేదని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలతో చర్చించి కొత్త చట్టాన్ని రూపొందించింది. ఐడెంటిఫికేషన్ ఆఫ్ ప్రిజనర్స్ యాక్ట్–1920 స్థానంలో క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) చట్టం–2022ను పార్లమెంటు ఈ ఏడాది ఆగస్టులో ఆమోదించింది. ఈ చట్టం నేరస్తులు, ఖైదీల సమగ్ర బయోమెట్రిక్ డేటాను సేకరించేందుకు కేంద్ర, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసులకు అధికారాలను కట్టబెట్టింది.

ప్రాథమిక విధానం ఖరారు

నేరస్తులు, ఖైదీల సమగ్ర బయోమెట్రిక్ డేటాను సేకరించేందుకు ఎన్‌సీఆర్‌బీ విధివిధానాలను రూపొందిస్తోంది. అందుకోసం ఇటీవల అన్ని రాష్ట్రాల నేరగణాంక సంస్థ (ఎస్‌సీఆర్‌బీ)లతో సమావేశం నిర్వహించింది. బయోమెట్రిక్ ఆధారాల కింద వేటిని సేకరించాలి, ఎలా భద్రపరచాలి, అమలులో ఎదురయ్యే ఇబ్బందులపై చర్చించి ప్రాథమికంగా ఓ విధానాన్ని ఖరారు చేశారు. న్యాయస్థానాల నుంచి మినహాయింపు ఉన్న కేసుల్లో మినహా అన్ని కేసులకు సంబంధించిన నేరస్తులు, ఖైదీల పూర్తి బయోమెట్రిక్ డేటాను సేకరించాలని నిర్ణయించారు. సీఆర్‌పీసీ సెక్షన్లలోని చాప్టర్ 9ఏ, చాప్టర్ 10 కింద అరెస్టయి రిమాండులో ఉన్న ఖైదీల బయోమెట్రిక్ డేటాను కనీసం ఎస్పీ ర్యాంకుకు తక్కువకాని పోలీసు అధికారి లిఖితపూర్వక అనుమతితో సేకరిస్తారు. నేరస్తులు, ఖైదీల కంటిపాప, రెండుచేతుల వేలిముద్రలు, రెండు అరచేతులు, రెండు అరిపాదాలు, రెండుకాళ్ల వేలిముద్రలు, ఫొటోలు, సంతకం, చేతిరాత.. ఇలా అన్నీ సేకరిస్తారు. వాటి స్కాన్ కాపీలు, ఫొటోలు, వీడియోలను డిజిటల్ రూపంలో భద్రపరుస్తారు. కేవలం నిషేధ ఆజ్ఞల ఉల్లంఘన, ముందస్తు అరెస్టుల కింద అదుపులోకి తీసుకున్నవారి బయోమెట్రిక్ ఆధారాలు సేకరించరు. వాటితో పాటు ఇతర నేరాలు ఏమైనా ఉంటే మాత్రం బయోమెట్రిక్ ఆధారాలు సేకరిస్తారు. ఎవరైనా నేరస్తులు, ఖైదీలు తమ బయోమెట్రిక్ ఆధారాలు ఇచ్చేందుకు సమ్మతించకపోతే అది మరో నేరంగా పరిగణిస్తారు. నేర ఆధారాలను ధ్వంసానికి పాల్పడిన నేరంగా కేసు నమోదు చేసేందుకు పోలీసులకు అధికారం ఉంది. ఆమేరకు న్యాయస్థానం అనుమతితో బలవంతంగా అయినా సరే బయోమెట్రిక్ ఆధారాలు సేకరించే అధికారం పోలీసులకు ఉంది.

డిజిటల్ రూపంలో భద్రం

నేరస్తులు, ఖైదీల బయోమెట్రిక్ ఆధారాలను భద్రపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఓ కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. కేంద్ర భద్రతా బలగాలతోపాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసులు సేకరించిన డేటాను డిజిటల్ రూపంలో అందులో భద్రపరుస్తారు. వాటిని అన్ని రాష్ట్రాల ఫోరెన్సిక్ విభాగాలకు అనుసంధానిస్తారు. దీంతో కేంద్ర, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసులు చేపట్టే కేసుల దర్యాప్తు కోసం ఆ డేటా అందుబాటులో ఉంటుంది. ఒక్కో నేరస్తుడు, ఖైదీ నుంచి సేకరించే డేటాను కనీసం 75 ఏళ్ల భద్రపరచాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం ఇక అవసరంలేదని ఉన్నతస్థాయి కమిటీ నిర్ణయిస్తే న్యాయస్థానం అనుమతితో ఆ డేటాను ధ్వంసం చేస్తారు. అందుకోసం కూడా ఓ విధానాన్ని రూపొందించనున్నారు. త్వరలోనే సమగ్ర బయోమెట్రిక్ డేటా సేకరణ వ్యవస్థ అందుబాటులోకి రానుంది.

• తెలంగాణ

పీఎఫ్‌ఐకి విదేశీ నిధులు!

- భారీగా సమకూర్చినట్టు ఈడీ గుర్తింపు
- రాష్ట్రంలో ముగ్గురిని విచారిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- విదేశీ నిధుల సమీకరణలో నిబంధనలు ఉల్లంఘించినట్టు అనుమానం

సాక్షి, హైదరాబాద్: దర్యాప్తు సంస్థలు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్‌ఐ) వ్యవహారాన్ని తేల్చేపనిలో పడ్డాయి. అందులో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ) వారం క్రితం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సోదాలు నిర్వహించి పీఎఫ్‌ఐ సంస్థ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోందని అనుమానించి కేసులు నమోదు చేయడంతోపాటు కొంతమందిని అరెస్ట్ చేసింది. రెండురోజుల క్రితం దేశవ్యాప్తంగా జరిపిన సోదాల్లో 106 మందిని అరెస్ట్ చేసి మరో సంచలనానికి తెరదీసింది. ఏకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీని హతమార్చేందుకు పీఎఫ్‌ఐ ప్రయత్నించినట్టు ఎన్‌ఐఏ ఆరోపిస్తోంది. అయితే ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగి పీఎఫ్‌ఐ సంస్థకు వస్తున్న నిధులు, వాటి వెనుకున్న సంస్థల వ్యవహారాన్ని బయటపెట్టే పనిలో పడింది.

రూ.160 కోట్లు.. కొంతమంది ఖాతాల్లోకి...

దేశవ్యాప్తంగా పీఎఫ్‌ఐ సాగిస్తున్న శిక్షణ కార్యకలాపాలు, కార్యాలయాల మెయింటనెన్స్, పీఎఫ్‌ఐలో చేరుతున్నవారికి ఆర్థిక సహాయం వీటన్నింటికీ నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయనేదానిపై ఈడీ కీలక సమాచారాన్ని రాబట్టినట్టు తెలుస్తోంది. విదేశాల నుంచి రూ.160 కోట్ల మేర నిధులు పీఎఫ్‌ఐ ప్రతినిధులుగా కొంతమంది ఖాతాల్లోకి వచ్చినట్టు ఈడీ ఆధారాలు సేకరించినట్టు తెలిసింది. ప్రధానంగా తెలంగాణలో అరెస్టయిన ఓ ముగ్గురి ఖాతాల్లోకి రూ.12 కోట్లకుపైగా బదిలీ అయినట్టు ఈడీ అనుమానిస్తోంది. ఈ ముగ్గురిని ఎన్‌ఐఏతో కలిసి విచారిస్తున్నట్టు తెలిసింది. కేరళ, కర్ణాటక, రాజస్థాన్, బీహార్ తదితర రాష్ట్రాల్లోని 38 మంది ఖాతాల్లోకి కోట్ల రూపాయల విదేశీ నిధులు జమ అయిన వ్యవహారం ఈడీ దృష్టికి వచ్చినట్టు తెలిసింది. ఇంత పెద్దమొత్తంలో నిధులు పంపిన సంస్థలు ఏంటి, అసలు ఆ సంస్థలు కానీ, ఆ వ్యక్తులకుగానీ పీఎఫ్‌ఐతో ఆర్థిక సంబంధాల వ్యవహారంపై ఈడీ ఆరా తీస్తున్నట్టు తెలిసింది. విదేశాల నుంచి నిధులు స్వీకరించే నిబంధనల్లో పీఎఫ్‌ఐ దేశ ఆర్థిక, హోంశాఖ నిబంధనలను ఉల్లంఘించినట్టు ఈడీ వర్గాలు గుర్తించాయి. ఈ నిధులను ఏయే కార్యకలాపాలకు, ఎవరిపై కుట్ర చేసేందుకు ఉపయోగించారన్న అంశాలపై అటు జాతీయ దర్యాప్తు సంస్థ సైతం విచారణ వేగవంతం చేసినట్టు తెలుస్తోంది.

ఆర్టీసీలకు 'పండగే'



- ఏపీఎస్ ఆర్టీసీ 1,090 బస్సులు
- చార్జీల్లో ఈసారి ప్రత్యేక వడ్డన లేదు

సాక్షి, హైదరాబాద్: దసరాను ఆదాయానికి ఆసరాగా చేసుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టీసీలు చర్యలు చేపట్టాయి. అయితే ఈసారి చార్జీల్లో ప్రత్యేక వడ్డన లేకపోవడం గమనార్హం. హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకోసం ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఏకంగా 1,090 బస్సులు నడుపుతున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, ఒంగోలు, గుంటూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, తిరుపతి... ఇలా మొత్తం 24 ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయి. దసరా సెలవుల్లో దాదాపు ఐదారు లక్షలమంది ఆంధ్రాప్రాంతానికి చెందినవారు హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్తుంటారు. వీరిలో వీలైనంత ఎక్కువమంది ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్లేలా ఏపీఎస్ ఆర్టీసీ చర్యలు చేపట్టింది. నిత్యం 344 బస్సు సర్వీసులను రెగ్యులర్ సర్వీసులుగా హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాల మధ్య అక్కడి ఆర్టీసీ నడుపుతోంది. ఇప్పుడు వాటికి అదనంగా ఈ 1,090 సర్వీసులను నడుపుతుండటం విశేషం.

చాలా తక్కువసంఖ్యలో టీఎస్ ఆర్టీసీ బస్సులు

దసరా ప్రత్యేక బస్సులుగా తెలంగాణ ఆర్టీసీ 4,198 బస్సులను కేటాయించగా, ఇందులో ఏపీకి కేవలం 350 మాత్రమే సిద్ధం చేసుకుంది. అవసరమైతే అప్పటికప్పుడు సిటీ బస్సుల్లో కొన్నింటిని మళ్లిస్తామని, ఇలా మరో 300 బస్సులు సిద్ధంగా ఉంటాయని చెబుతున్నారు. ఆంధ్రా ప్రాంతంలో దసరాను సాధారణ పండగగానే జరుపుకొంటున్నందున, అటువైపు రద్దీ తక్కువగానే ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

(7వ పేజీ తరువాయి)

110	547-3	1.12	సర్కార్ పుంజ	0.06	బాలు వెంకటేశ్వర రెడ్డి తండ్రి రమణా రెడ్డి	బాలు రమణారెడ్డి తండ్రి. 5వ కోటి లింగారెడ్డి ఉరఫ్ పీసన్న	548	545	27	553	
111	549	6.46	ఇనాం పుంజ	0.20	పల్లా నాగప్రసాద్ రెడ్డి తండ్రి.బాలవెంకటసుబ్బారెడ్డి	పల్లా నాగప్రసాద్ రెడ్డి తండ్రి. బాలవెంకటసుబ్బారెడ్డి	25	548	26	550, 568	
112	552	6.46	సర్కార్ పుంజ	0.15	అంబటి వెంకటమ్మ భర్త చిన్న అంకిరెడ్డి	అంబటి వెంకటమ్మ భర్త చిన్న అంకిరెడ్డి	551, 550	553	548	568	బావి-1
113				0.18	అంబటి ఎర్ర రెడ్డి భర్త అంకిరెడ్డి	అంబటి ఎర్ర రెడ్డి భర్త అంకిరెడ్డి					
114				0.45	అంబటి బాలి రెడ్డి తండ్రి. అంకిరెడ్డి	అంబటి బాలిరెడ్డి తండ్రి. అంకిరెడ్డి					
115				0.28	అంబటి లక్ష్మి రెడ్డి తండ్రి. అంకిరెడ్డి	అంబటి లక్ష్మి రెడ్డి తండ్రి. అంకిరెడ్డి					
116				0.20	అంబటి పెద్దభూపాల్‌రెడ్డి తండ్రి అంకిరెడ్డి	అంబటి పెద్దభూపాల్‌రెడ్డి తండ్రి అంకిరెడ్డి					
117	559-1	3.49	ఇనాం పుంజ	0.28	బాలు రమణమ్మ భర్త రమణారెడ్డి	బాలు రమణమ్మ భర్త రమణారెడ్డి	552	554	547, 545	568	
118				0.35	బాలు రమణారెడ్డి తండ్రి. 3వకోటిలింగారెడ్డి	బాలు రమణారెడ్డి తండ్రి. 3వకోటిలింగారెడ్డి					
119	553-2	2.48	ఇనాం పుంజ	0.245	శిరిగిరి పెద్దరంగస్వామి తండ్రి. అచ్చయ్య	శిరిగిరి పెద్ద రంగస్వామి తండ్రి. అచ్చయ్య	552	554	547, 545	568	
				0.245	సిరిగిరి చిన్నరంగస్వామి తండ్రి రంగ స్వామి	సిరిగిరి చిన్నరంగస్వామి తండ్రి రంగస్వామి					
120	553-3	1.38	ఇనాం పుంజ	0.20	గొప్పవారపు చిన్నపురెడ్డి తండ్రి రంగారెడ్డి	గొప్పవారపు చిన్నపురెడ్డి తండ్రి రంగారెడ్డి	552	554	547, 545	568	
121	553-4	1.73	ఇనాం పుంజ	0.21	గొప్పవారపు చిన్నపురెడ్డి తండ్రి రంగారెడ్డి	గొప్పవారపు చిన్నపురెడ్డి తండ్రి రంగారెడ్డి	552	554	547, 545	568	
122	553-5	0.59	ఇనాం పుంజ	0.05	ఇతరులు	గోపవరం రంగారెడ్డి తండ్రి. చిన్న చిన్నయ్య	552	554	547, 545	568	
123	554-1	5.07	ఇనాం పుంజ	0.38	బాలు నాగేశ్వరమ్మ భర్త కృష్ణ రెడ్డి	బాలు నాగేశ్వరమ్మ భర్త కృష్ణ రెడ్డి	553	555	543, 544	568	
124	554-2	0.02	ఇనాం పుంజ	0.02	ఇతరులు	బాలు నాగేశ్వరమ్మ భర్త కృష్ణ రెడ్డి	553	555	543, 544	568	
125	554-3	5.06	ఇనాం పుంజ	0.06	తమిదెల పుల్లారెడ్డి తండ్రి. పెద్ద కోటిరెడ్డి	తమిదెల పుల్లారెడ్డి తండ్రి. పెద్ద కోటిరెడ్డి	553	555	543, 544	568	
126				0.05	తమిదెల శివ లక్ష్మి భర్త శివా రెడ్డి	తమిదెల శివారెడ్డి తండ్రి. పెద్ద కోటిరెడ్డి					
127				0.07	తమిదెల చిన్న కోటిరెడ్డి తండ్రి. ఎలామందరెడ్డి	తమిదెల చిన్న కోటిరెడ్డి తండ్రి. ఎలామందరెడ్డి					
128	557	4.81	ఇనాం పుంజ	0.84	మోదిగారి బాలఓబయ్య తండ్రి. చిన్న బాలయ్య	మోదిగారి బాలఓబయ్య తండ్రి. చిన్న బాలయ్య	554, 543	558	542	555, 556	
129				0.64	మోదిగారి ఓబులేసు తండ్రి. చిన్న బాలయ్య	మోదిగారి చిన్నఓబులేసు తండ్రి. చిన్న బాలయ్య					
130				0.515	మోడీ గారి ఓబులేసు తండ్రి. పెద్ద ఓబులేసు	మోడీ గారి ఓబులేసు తండ్రి. పెద్ద ఓబులేసు					
131				0.395	మోదిగారి శ్రీనివాసులు తండ్రి. వెంకటేశ్వర్లు	మోదిగారి శ్రీనివాసులు తండ్రి. వెంకటేశ్వర్లు					
132	558	5.77	ఇనాం పుంజ	1.65	వాగం కోటిలింగారెడ్డి తండ్రి. ఎలామందారెడ్డి	వాగం కోటి లింగారెడ్డి తండ్రి. ఎలామందారెడ్డి	557	559	541	564, 556	బోరు-1
133				0.20	వాగం మహేశ్వర రెడ్డి తండ్రి. ఎలామందారెడ్డి	వాగం మహేశ్వర రెడ్డి తండ్రి. ఎలామందారెడ్డి	557	559	541	564, 556	
134				0.46	వాగం కోటిరెడ్డి తండ్రి. ఎలమందారెడ్డి	వాగం కోటిరెడ్డి తండ్రి. ఎలమందారెడ్డి	557	559	541	564, 556	బోరు-1
135	560	3.61	సర్కార్ పుంజ	0.34	కసిరెడ్డి బాలఓబులరెడ్డి తండ్రి. ఓబులరెడ్డి	కసిరెడ్డి బాలఓబులరెడ్డి తండ్రి. ఓబులరెడ్డి	561	419	559	568	
136				0.34	వాగం లక్ష్మీదేవి భర్త చిన్న కోటేశ్వరరెడ్డి	వాగం లక్ష్మీదేవి భర్త కోటిరెడ్డి	561	419	559	568	
137	561	3.46	సర్కార్ పుంజ	0.76	భవనాశి శేఖరయ్య తండ్రి. సుబ్బారాయుడు	భవనాశి శ్రీధరయ్య తండ్రి. సుబ్బారాయుడు	562	560	559	568	
138	562	4.77	సర్కార్ పుంజ	1.10	వాగం స్వర్ణలత భర్త చిన్న కోటిరెడ్డి	వాగం స్వర్ణలత భర్త చిన్న కోటిరెడ్డి	566, 563	561	559	568	
139	563-2	3.14	సర్కార్ పుంజ	0.80	తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తండ్రి. పెద్దవెంకటరెడ్డి	తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తండ్రి. పెద్దవెంకటరెడ్డి	564	562	559	556	
140				0.23	తాతిరెడ్డి చిన్నవెంకటరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	తాతిరెడ్డి చిన్నవెంకటరెడ్డి తండ్రి. వెంకట రెడ్డి	564	562	559	556	
141	735	5.23	ఇనాం పుంజ	0.02	అంబటి వెంకటమ్మ భర్త అంకిరెడ్డి	అంబటి వెంకటమ్మ భర్త అంకిరెడ్డి	736	734	718	763	
142				0.08	అంబటి ఎర్ర రెడ్డి తండ్రి. అంకిరెడ్డి	అంబటి ఎర్ర రెడ్డి తండ్రి. అంకిరెడ్డి	736	734	718	763	
143	736-4	0.38	సర్కార్ ఇనాంపుంజ	0.07	పోతు గంటి కాశమ్మ భర్త బాలయ్య	పోతు గంటి కాశమ్మ భర్త బాలయ్య	736	734	718	763	
144	736-5	0.30	సర్కార్ ఇనాంపుంజ	0.30	పోతు గంటి కాశమ్మ భర్త బాలయ్య	పోతు గంటికాశమ్మ భర్త బాలయ్య	736	734	718	763	
145	736-6	1.95	సర్కార్ ఇనాంపుంజ	0.29	అంబటి బాలిరెడ్డి తండ్రి. అంకిరెడ్డి	అంబటి బాలిరెడ్డి తండ్రి. అంకిరెడ్డి	736	734	718	763	
146	737-1	2.12	ఇనాం పుంజ	0.04	పోతుగంటి పెద్దనారయ్య తండ్రి. నారయ్య	పోతుగంటి పెద్దనారయ్య తండ్రి. నారయ్య	740	736	17	750	
147	737-2	1.81	ఇనాం పుంజ	1.03	బాలు చిన్నక్క భర్త శ్రీనివాస రెడ్డి	బాలు చిన్నక్క భర్త శ్రీనివాస రెడ్డి	740	736	17	750	
148	737-3	2.00	ఇనాం పుంజ	0.99	పోతుగంటి బాలయ్య తండ్రి బాలయ్య	పోతుగంటి కాశమ్మ భర్త బాలయ్య	740	736	17	750	
			మొత్తము	64.50							

ఈ ప్రతిపాదిత భూసేకరణలో ఆర్ అండ్ ఆర్ సర్వే, సంబంధిత గ్రామములో ఇంటింటికి వెళ్ళి సర్వే చేయడం జరిగినది. నూతన భూసేకరణ మరియు పునరావాస పునఃస్థాపన, న్యాయమైన పారదర్శక నష్టపరిహారము పొందే హక్కు, చట్టము-2013 ప్రకారము అర్హులైన నిర్వాసిత కుటుంబములు గాని ప్రభావిత కుటుంబములు కాని లేవు.

ఈ భూముల ప్లాను శ్రీయుత స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.ఎ., ఆర్ అండ్ ఆర్ యూనిట్, కంభం వారి కార్యాలయములో ఉంచబడమైనది దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణవలన నిర్వాసితులయినవారు ఎవ్వరును లేరు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టరు
భూసేకరణ , ఆర్ అండ్ ఆర్ యూనిట్, కంభం.

సం/- ఎస్.సరళావందనం, స్పెషల్ కలెక్టరు (భూ. సే),
పి.యస్. వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు(భూసేకరణ) వారి కార్యాలయం, ఒంగోలు

ది ప్రకాశం జిల్లా భూసేకరణ ప్రకటన

ఆర్.సి.నెం. B/136/2022 తేది.22-08-2022

ఫారమ్ నెం. VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను ప్రజాహిత ఉపయోగార్థం అనగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ క్రింద 14 యల్ మేజర్ లో 8 యల్ మైనర్ కాలువ నిర్మాణంలోని భాగముగా తర్లుపాడు మండలం కారుమానిపల్లి గ్రామములోని కాలువ పోవుచున్నందున శ్రీయుత స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్, ఒంగోలు వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11 (1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీచేయడమైనది.

పైన పేర్కొనిన చట్టంలోని సెక్షన్-3 (ఇ) మరియు రూల్ 2(బి) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్, ఆర్ అండ్ ఆర్ యూనిట్ మార్కాపురం వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీ ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ) అధికారి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏమైన అమ్మకం / కొనుగోలు (క్రయవిక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15ననుసరించి భూసేకరణ ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీ స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) అధికారి వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలము : తర్లుపాడు గ్రామము : కారుమానిపల్లి

క్రమ సంఖ్య	సర్వే నెం.	పూర్తి విస్తీర్ణం య.సెం.	తరగతి/ భూస్థితి	భూసేకరణ క్రింద విస్తీర్ణము	సంబంధిత ఆసామీ పేరు (పట్టాదారు) మరియు చిరునామా	సంబంధిత ఆసామీ పేరు (అనుభవదారు) మరియు చిరునామా	సరిహద్దులు తూ	ప	ఉ	ద	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	12	6.45	సర్కారు పుంజ	0.74	యేరువ రమణారెడ్డి తండ్రి అల్లురిరెడ్డి మరియు ఇతరులు	యేరువ రమణారెడ్డి తండ్రి అల్లురిరెడ్డి మరియు ఇతరులు	22	3	11	20	
2	13	10.92	సర్కారు పుంజ	0.11	కొండా రామ సుబ్బయ్య తండ్రి సుబ్బయ్య మరియు ఇతరులు	కొండా రామ సుబ్బయ్య తండ్రి సుబ్బయ్య మరియు ఇతరులు	17	12	10	19	
3	23	7.10	సర్కారు పుంజ	0.21	బత్తుల నాగమ్మ భర్త అల్లురయ్య మరియు ఇతరులు	బత్తుల నాగమ్మ భర్త అల్లురయ్య మరియు ఇతరులు	25	22	28	V.No 91	
4	25	7.62	సర్కారు పుంజ	0.86	వజ్రాల వెంకట రామిరెడ్డి తండ్రి కొండారెడ్డి మరియు ఇతరులు	వజ్రాల వెంకట రామిరెడ్డి తండ్రి కొండారెడ్డి మరియు ఇతరులు	43	23	28	24	
5	28	10.30	సర్కారు పుంజ	0.13	ముక్కు వెంకటరెడ్డి తండ్రి నరసయ్య మరియు ఇతరులు	ముక్కు వెంకటరెడ్డి తండ్రి నరసయ్య మరియు ఇతరులు	27	30	32	23	
6	42	6.40	సర్కారు పుంజ	0.26	యక్కంటి కొండారెడ్డి తండ్రి ముసలారెడ్డి మరియు ఇతరులు	యక్కంటి కొండారెడ్డి తండ్రి ముసలారెడ్డి మరియు ఇతరులు	45	43	41	44	
7	44	7.85	సర్కారు పుంజ	0.73	చలిమడుగు గాలిరెడ్డి తండ్రి రామయ్య మరియు ఇతరులు	చలిమడుగు గాలిరెడ్డి తండ్రి రామయ్య మరియు ఇతరులు	45	43	42	V.No 91	
8	45	8.76	సర్కారు పుంజ	0.14	దొండపాటి నడిపి వెంకట సుబ్బయ్య తండ్రి పెద్ద వెంకటయ్య మరియు ఇతరులు	దొండపాటి నడిపి వెంకట సుబ్బయ్య తండ్రి పెద్ద వెంకటయ్య మరియు ఇతరులు	48	44	46	V.No 91	
	మొత్తం విస్తీర్ణము			3.18							

ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ)
ఆర్ అండ్ ఆర్ యూనిట్, మార్కాపురం

సం//- ఎస్. సరళా వందనం, ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ),
పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు.

బ్యాక్ వాటర్ ముప్పు ఒట్టిదే

పోలవరం కట్టాక భద్రాచలం, దుమ్ముగూడెం వద్ద పెరిగే నీటి మట్టం 10 సెంటీమీటర్లే

- ఏపీఈఆర్ఎల్, సీడబ్ల్యూసీ అధ్యయనంలో వెల్లడి
- ఇదే అంశాన్ని తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు నియమించిన గోపాలకృష్ణన్ కమిటీ
- ఐఐటీ-హైదరాబాద్, ఐఐటీ-రూర్కీ నిపుణుల అధ్యయనాల్లోనూ అదే స్పష్టత
- అయినా ముంపు సమస్యపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మూడు రాష్ట్రాలు
- ఆయా రాష్ట్రాలతో చర్చించి నెలాఖరులోగా నివేదికకు సుప్రీంకోర్టు ఆదేశం
- ఈ నేపథ్యంలో 29న నాలుగు రాష్ట్రాల సీఎస్‌లతో కేంద్రం సమావేశం
- కేంద్ర జల్ శక్తి.. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శుల సమక్షంలో భేటీ
- ముంపు ముప్పు ఉండనే ఉండదని కుండబద్దలు కొట్టనున్న సీడబ్ల్యూసీ, పీపీఏ, ఏపీ ప్రభుత్వం



సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ (వెనుక జలాలు) ప్రభావం వల్ల ముంపు ముప్పు ఉంటుదన్నది ఒట్టి అపోహ నని ఆదిలోనే కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) తేల్చి చెప్పింది. సీడబ్ల్యూసీ రిటైర్డు సభ్యులు ఎం.గోపాలకృష్ణన్ అధ్యక్షతన సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసింది. హైదరాబాద్ ఐఐటీతో తెలంగాణ ప్రభుత్వం.. రూర్కీ ఐఐటీతో ఒడిశా సర్కార్ చేయించిన అధ్యయనాలలోనూ ఇదే అంశం స్పష్టమైంది. గోదావరిపై పోలవరం ప్రాజెక్టు కట్టక ముందు.. కట్టాక, ప్రాజెక్టులోకి గరిష్ఠంగా 50 లక్షల క్యూసెక్కుల వరద వస్తే కూడా వెనుక భాగంలో వరద నీటి మట్టం పది సెంటీమీటర్లు అంటే 1/3 అడుగు మేర మాత్రమే పెరుగుతుందని హైదరాబాద్ ఐఐటీ, రూర్కీ ఐఐటీ అధ్యయనాలలో వెల్లడైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1988లో ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబొరేటరీస్ (ఏపీఈఆర్ఎల్), 2009లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీకో సంస్థ చేసిన అధ్యయనాలలోనూ పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావం పరిగణించదగ్గ స్థాయిలో ఉండదని స్పష్టమైంది. ఇదే అంశాన్ని ఈనెల 29న కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శి రామేశ్వర్ గుప్తాల అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శులతో నిర్వహించే సమావేశంలో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావం ఇసుమంత కూడా ఉండదనే అంశాన్ని ఈ సమావేశంలో మరో మారు స్పష్టం చేయాలని సీడబ్ల్యూసీ కూడా నిర్ణయించింది.

పెద్దగా తేడా ఉండదు..

- గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తోందని.. దీని వల్ల తమ రాష్ట్రాల్లో ముంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందని.. ఆ ప్రాజెక్టును నిలుపుదల చేయించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సర్కార్‌లు వేర్వేరుగా ఎస్సెల్పీ(స్పెషల్ లీవ్ పిటిషన్)లు దాఖలు చేశాయి.
- వీటిపై విచారించిన సుప్రీంకోర్టు 2011 ఏప్రిల్ 11న సీడబ్ల్యూసీ రిటైర్డు సభ్యులు ఎం.గోపాలకృష్ణన్ నేతృత్వంలో సీడబ్ల్యూసీ అధికారులు, నిపుణులతో ముంపు ప్రభావాన్ని తేల్చడానికి కమిటీ వేసింది. ఈ కమిటీ 2011 మే 23, 24న పోలవరంలో పర్యటించి.. సమగ్రంగా అధ్యయనం చేసి, 2011 జూన్ 14న సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ప్రకారమే ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తోందని.. ఈ ప్రాజెక్టు కట్టినా, కట్టకపోయినా వెనుక జలాల్లో పెద్దగా ప్రభావం ఉండదని తేల్చి చెప్పింది.
- పోలవరం ప్రాజెక్టు గేట్ల నిర్వహణే అత్యంత కీలకమని.. సమర్థవంతంగా నిర్వహిస్తే ఎలాంటి ముప్పు ఉండదని ఐఐటీ-హైదరాబాద్ నిపుణులు తెగేసి చెప్పారు. ప్రపంచంలో అత్యాధునిక హైడ్రాలిక్ హాయిస్ట్ విధానంలో గేట్ల నిర్వహణను చేపట్టిన నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపు ముప్పు ఉండదని అభిప్రాయపడ్డారు.
- గోదావరికి 50 లక్షలు, 40 లక్షలు, 36 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు పోలవరం ప్రాజెక్టు కట్టక ముందు కుంట, శబరి లాస్ట్ క్రాస్ వద్ద ఏ స్థాయిలో నీటి మట్టం ఉంటుందో.. ప్రాజెక్టు కట్టాక కూడా అదే స్థాయిలో నీటి మట్టం ఉంటుందని ఐఐటీ-రూర్కీ తేల్చింది.
- పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల 150 అడుగుల గరిష్ట స్థాయిలో నీటి నిల్వ చేసినప్పుడు ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు సంయుక్త సర్వే చేయాలి. ఇందుకు ఏపీ పలుమార్లు లేఖ రాసినా ఒడిశా స్పందించడం లేదు.
- శబరి, సీలేరులకు కరకట్టలు కట్టినా కట్టకున్నా పెద్దగా మార్పు ఏమీ ఉండదని సీకో అధ్యయనం తేల్చిచెప్పింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమావేశం

- పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల సమస్యపై ప్రభావిత రాష్ట్రాలు అన్నింటితో నెలాఖరులోగా చర్చించి, నివేదిక ఇవ్వాలని ఈనెల 6న సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. దాంతో ఈనెల 29న కేంద్రం నాలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోనూ సమావేశమయ్యే అవకాశం ఉంది.
- విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులతో పాటు ఏవైనా రాష్ట్రాలతో సమస్యలు ఉత్పన్నమైతే వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదే. ఈ నేపథ్యంలో ఈ నెల 29న నిర్వహించే సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావంపై వేర్వేరు అధ్యయనాలలో వెల్లడైన అంశాలను వివరించి ఆ రాష్ట్రాల సందేహాలను నివృత్తి చేసేందుకు పీపీఏ, సీడబ్ల్యూసీ అధికారులు సన్నద్ధమవుతున్నారు.

గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు లోబడే..

- గోదావరిపై పోలవరం ప్రాజెక్టును గరిష్ఠ నీటి మట్టం 150 అడుగుల (45.72 మీటర్లు) సామర్థ్యంతో నిర్మించుకోవడానికి ఆమోదం తెలుపుతూ 1978 ఆగస్టు 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. దాంతో పోలవరం ప్రాజెక్టుకు గోదావరి ట్రిబ్యునల్ ఆమోదం తెలిపింది.
- ప్రాజెక్టులో 140 అడుగుల్లో (42.672 మీటర్లు) నీటి మట్టం ఉన్నప్పుడు గరిష్ఠంగా 36 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా సులభంగా దిగువకు విడుదల చేసేలా స్పిల్ వేను నిర్మించాలని పేర్కొంది. గోదావరికి 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా.. పోలవరం ప్రాజెక్టు వెనుక భాగాన ఎలాంటి ముంపు ప్రభావం ఉండకూడదనే లక్ష్యంతో ఆ మేరకు నీటిని దిగువకు విడుదల చేసే సామర్థ్యంతో స్పిల్ వేను నిర్మించేలా సీడబ్ల్యూసీ (కేంద్ర జల సంఘం) డిజైన్‌లు ఆమోదించింది. ఆ మేరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మిస్తోంది. తద్వారా ఎగువ నుంచి భారీ వరద వచ్చినా బ్యాక్ వాటర్ ప్రభావం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలపై ఏమాత్రం పడదు.

![twitter]

వెన్నుపోటుదారులు ఎన్టీఆర్ భక్తులా?

▶ మొదటి పేజీ తరువాయి

చేసేందుకు జరిగిన కుట్రలో భాగస్వామి అయిన చంద్రబాబు బావమరిది నందమూరి బాలకృష్ణ హెల్త్ వర్సిటీ పేరు మార్పును విమర్శిస్తే ఎవరూ నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. మంత్రుల ట్వీట్లు ఇలా ఉన్నాయి..

ఎంత గొప్ప మనుషులురా బాబూ మీరు...



వెన్నుపోటు పొడిచిన వారంతా ఎన్టీఆర్ భక్తులమని చెబుతున్నారు. జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టిన సీఎం జగన్‌పై బురద చల్లుతున్నారు. ఎంత గొప్ప మనుషులురా బాబూ మీరు. – సీదిరి అప్పలరాజు, పశుసంవర్ధక శాఖ మంత్రి

ఎన్టీఆర్‌ను చంపేశాకే కదా మీరు ఆయన పేరు పెట్టింది




హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఎప్పుడు పెట్టారు? ఆయన్ని మీరంతా కలిసి చంపేశాకే కదా? చేసిన పాపం పేరు పెడితే పోతుందా బాలకృష్ణా? టీడీపీ హయాంలో ఒక్క ప్రభుత్వ ఆస్పత్రి కూడా కట్టకపోయినా హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఎలా పెట్టుకున్నారు? – మేరుగు నాగార్జున, సాంఘిక శాఖ మంత్రి

బాబు చెప్పలేయించారు.. జగన్ పూలు వేయించారు




చంద్రబాబు ఎన్టీఆర్ మీద చెప్పులు వేయిస్తే, సీఎం జగన్ విజయవాడ కేంద్రంగా ఏర్పడిన జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టి పూలు వేయించారు. – గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి

జోరు తగ్గించవయ్యా.. జోకర్ బాలయ్య




జోరు తగ్గించవయ్యా.. జోకర్ బాలయ్య. యూనివర్సిటీ అనేది చిన్నది. జిల్లాకు పేరు చాలా పెద్దది బాలయ్యా. చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిల్చిపోతుంది. ఇది వాస్తవం. – అంబటి రాంబాబు, సాగునీటి పారుదల శాఖ మంత్రి

వైద్య రంగానికి టీడీపీ చేసిన మేలేమిటి?



నాన్ టీడీపీ 8.. వైఎస్సార్ 3.. సీఎం జగన్ 17.. ఇదీ ఏపీలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీల లెక్క. మరి ఎన్టీఆర్ ఎక్కణ్ణుంచి వచ్చారు? ఇంతకీ వైద్య రంగానికి టీడీపీ చేసిన గొప్ప మేలు ఏమిటి? వైఎస్సార్, సీఎం జగన్ చేయని మేలు ఏమిటి? – అంజాద్ బాషా, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి

ఎన్టీఆర్‌పై చెప్పులేసినప్పుడు ఈ పౌరుషం ఏమైంది?



గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను పిల్లల్ని ఎలుకలు కొరికే హాస్పిటల్స్‌గా, సెల్‌ఫోన్ లైట్లలో ఆపరేషన్లు చేసే ఆస్పత్రులుగా మార్చిన మీ ఎల్లో గ్యాంగ్.. మెడికల్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరే ఉండాలనుకుంటోంది. ఇది కరెక్టేనా? ప్రజల హెల్త్ అంటే మీకు ఎంత చులకన? 104, 108 వాహనాలను పాడుపెట్టి, ఆరోగ్యశ్రీని చంపేసి హెల్త్ యూనివర్సిటీకి మాత్రం ఎన్టీఆర్ పేరు ఉంచాలని ఉద్యమాలు చేస్తారా? సిగ్గుండాలి. ఎన్టీఆర్‌కు అత్యంత మానసిక క్షోభ మిగిల్చిన వ్యక్తి, ఆయనకు శత్రువు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబే. చంద్రబాబు తన కుర్చీ లాగేసినప్పుడు ఎన్టీ రామారావు కంట తడి పెడితే ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ మాట్లాడలేదు. ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదు. ఎన్టీఆర్‌పై చెప్పులు విసిరిన సమయంలో కుటుంబ సభ్యుల పౌరుషం ఏమైంది? – వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

(ట్వీట్‌తో పాటు విజయవాడలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ విమర్శలు చేశారు)

మిమ్మల్ని మార్చడానికి పంచభూతాలున్నాయ్

నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



సాక్షి, అమరావతి: మార్చేయడానికి, తీసేయడానికి ఎన్టీఆర్ అన్నది పేరు కాదు.. ఓ సంస్కృతి, ఓ నాగరికత, తెలుగు జాతి వెన్నెముక.. అని సినీ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టారు. 'తండ్రి గద్దెనెక్కి ఎయిర్‌పోర్టు పేరు మార్చాడు. కొడుకు గద్దెనెక్కి యూనివర్సిటీ పేరు మారుస్తున్నాడు. మిమ్మల్ని మార్చటానికి ప్రజలున్నారు. పంచభూతాలున్నాయ్ తస్మాత్ జాగ్రత్త. అక్కడ ఎన్టీఆర్ పెట్టిన భిక్షతో బతుకుతున్న నేతలున్నారు.. పీతలున్నారు. విశ్వాసం లేని వాళ్లను చూసి కుక్కలు వెక్కిరిస్తున్నాయి. శునకాల ముందు తలవంచుకు బతికే సిగ్గులేని బతుకులు' అంటూ బాలకృష్ణ పరుష వ్యాఖ్యలు చేశారు.

బాలయ్య.. అప్పుడు నువ్వు ఎందుకు స్పందించలేదు?



సాక్షి, అమరావతి: ఎన్టీఆర్ మీద చెప్పులు వేసిన వారిపై బాలకృష్ణ స్పందించలేదని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ అన్నారు. ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకు పెట్టిన సీఎం జగన్‌ను ప్రశంసించడానికి కూడా ఆయనకు నోరు రాలేదని చెప్పారు. దీనికి బాలకృష్ణ జవాబు చెప్పగలరా.. అని ప్రశ్నించారు. హెల్త్ వర్సిటీకి వైఎస్సార్ పేరు పెడితే మాత్రం విమర్శించడానికి బాలకృష్ణకు నోరు ఆడుతోందన్నారు. గతంలో మెగా ఫ్యామిలీపై కూడా ఇలాగే బాలకృష్ణ నోరు పారేసుకుని అభాసుపాలయ్యారని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ ఆఖరి కోరిక తీర్చలేని సన్నాసులు మీరు

- బాలకృష్ణపై మంత్రి జోగి రమేష్ ధ్వజం
- ఆనాడు నీకు పునర్జన్మను ఇచ్చింది వైఎస్సార్ కాదా?
- జిల్లాకు మీ తండ్రి పేరు పెట్టి, శాశ్వతంగా నిలిచేలా చేసింది సీఎం జగన్
- అందుకు నీవు ఆ ఇద్దరికి రుణపడాలి.. దాన్ని తీర్చుకోవాలి
- చంద్రబాబు అనే శునకం విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడుతున్నారు
- ఎన్టీఆర్ నుంచి పార్టీని లాక్కున్న శునకం మీ బావ
- ఆ శునకాన్ని పదవిలో కూర్చోబెట్టింది నీవు, నీ కుటుంబ సభ్యులు



సాక్షి, అమరావతి: 'వృద్ధాప్యంలో తండ్రి ఎన్టీఆర్ కోరిన చివరి కోరిక కూడా తీర్చలేని సన్నాసులు, దద్దమ్మలు, చవటలు' అని నందమూరి బాలకృష్ణపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ విరుచుకుపడ్డారు. 'నందమూరి బాలకృష్ణ నిజంగా ఎన్టీఆర్ రక్తం పంచుకొని పుడితే, పౌరుషం ఉంటే సినిమాల్లో ఫైట్లు చేయడం కాదు. ఆయన తండ్రిని పైకి పంపించి, తండ్రి పార్టీని, గుర్తును, ట్రస్టును, ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కున్న నారా చంద్రబాబు మీద ఫైట్ చేయాలి. బాలకృష్ణకు నిజాయితీ ఉంటే ఆయనకు పునర్జన్మనిచ్చిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి, ఎన్టీఆర్ పేరు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయేలా కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టిన వైఎస్సార్ తనయుడు సీఎం జగన్‌కి రుణపడి ఉండాలి. దాన్ని తీర్చుకోవాలి' అని చెప్పారు. చంద్రబాబు అనే శునకం విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి ఆయన పంచన చేరారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి రమేష్ శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఎన్టీఆర్‌పై ప్రేమ ఉన్నట్లు బాలకృష్ణ మాట్లాడుతున్నారు. మూడు రోజుల తర్వాత స్పృహలోకి వచ్చారు. ఎన్టీ రామారావు పేరును ఎవరూ చెడగొట్టలేరని, జాతికి, సమాజానికి ఆయన్ని దూరం చేయరంటూ ట్వీట్ చేశారు. నిజానికి ఎన్టీఆర్‌ను జాతికి, సమాజానికి ఎవరు దూరం చేశారు? ఆయన స్థాపించిన పార్టీని, ట్రస్టును లాక్కున్న మీ బావ శునకాన్ని సీఎం పదవిలో కూర్చోబెట్టింది నీవు, నీ కుటుంబ సభ్యులు కాదా? పార్టీని లాక్కున్నప్పుడు నువ్వు నవ్వుతూ నిలబడలేదా? మీ కుటుంబంలో బాబు పెట్టిన చిచ్చు మర్చి పోయావా?' అని ప్రశ్నించారు.

బాలకృష్ణ తుపాకీ పేల్చాల్సింది ఎవరి మీద?

'అసలు ఆరోజు బాలకృష్ణ తుపాకీ పేల్చాల్సింది ఎవరి మీద? మీ నాన్నను చంపేసిన వాడి మీద కాదా? అతికించుకున్న మీసాల్ని గట్టిగా తిప్పితే, అవి ఊడిపోతాయి. ఆనాడు కేరాఫ్ నందమూరిగా చంద్రబాబు వచ్చారు. ఇవాళ మీరంతా కేరాఫ్ నారాగా బతుకుతున్నారు. సిగ్గు అనిపించడంలేదా?. ఇప్పుడన్నా తెలివి తెచ్చుకో. మిమ్మల్ని తెలుగుజాతి క్షమిస్తుంది. చంద్రబాబు అనే శునకం కొడుక్కి మహాలక్ష్మిలాంటి నీ బిడ్డను ఎలా ఇచ్చావు?' అంటూ నిలదీశారు. ఆరోగ్య వర్సిటీకి వైఎస్సార్ పేరు పెడతారని పది రోజులుగా ప్రచారం జరుగుతూనే ఉంది. నువ్వు కనీసం అసెంబ్లీకి కూడా ఎందుకు రాలేదు? ఎందుకు మాట్లాడలేదు' అని బాలకృష్ణను ప్రశ్నించారు.

అంతర్జాతీయ యవనికపై ఎగిరిన మన ఉద్యాన జెండా

ఉద్యాన శాస్త్రవేత్తలకు అవార్డుల పంట



అవార్డు అందుకుంటున్న కరుణశ్రీ

తాడేపల్లిగూడెం: అంతర్జాతీయ యవనికపై డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ శాస్త్రవేత్తలు జెండా ఎగురవేశారు. వ్యవసాయం, అటవీ, పర్యావరణ, ఆహార భద్రతపై ఈ నెల 17 నుంచి 19 వరకు నేపాల్‌లోని పోఖారాలో జరిగిన నాలుగో అంతర్జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు పరిశోధన పత్రాల సమర్పణ, ప్రజెంటేషన్లలో తమ సత్తా చాటి అవార్డులు పొందారు. నేపాల్ నుంచి తిరిగివచ్చిన శాస్త్రవేత్తలతో కలిసి ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ తోలేటి జానకీరామ్ పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శనివారం ఈ వివరాలను చెప్పారు. అటవీ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన విధానం, వాతావరణ మార్పు ప్రభావం తదితర అంశాలపై సదస్సులో చర్చ జరిగిందని చెప్పారు. ఉద్యాన రంగంలో నూతన సాంకేతికతను రైతులకు చేరవేసే విధానాన్ని వివరించిన వర్సిటీ విస్తరణ సంచాలకుడు డాక్టర్ బి.శ్రీనివాసులకు ఎక్స్‌లెన్స్ ఇన్ ఎక్స్‌టెన్షన్ అవార్డు వచ్చింది. పట్టణ ప్రాంతాల్లో పోషకాహార భద్రతపై చేపట్టాల్సిన చర్యలను వివరించిన వెంకట్రామన్నగూడెం కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఇ.కరుణశ్రీ బెస్ట్ కేవీకే సైంటిస్ట్ అవార్డు అందుకున్నారు. సేంద్రియ పంట నిర్వహణ పద్ధతుల గురించి వివరించిన వెంకట్రామన్నగూడెం కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వి.దీప్తికి యంగ్ సైంటిస్ట్ అవార్డు వరించింది. ఆక్వా కల్చర్ ఆధారిత సమీకృత వ్యవసాయ విధానాలపై వివరించిన వెంకట్రామన్నగూడెం కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఏ.దేవీవరప్రసాదరెడ్డి యువ శాస్త్రవేత్త అవార్డు పొందారు. పాడిపశువుల్లో పాల పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యల గురించి చెప్పిన వెంకట్రామన్నగూడెం కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ టి.వి జయనిర్మలకు యువ మహిళా శాస్త్రవేత్త అవార్డు వచ్చింది.

ప్రతిపక్షంగా టీడీపీ విఫలం

వైఎస్సార్ సీపీ నేత విజయసాయిరెడ్డి



సాక్షి, అమరావతి: ప్రధాన ప్రతిపక్షంగా తన బాధ్యత నిర్వర్తించడంలో టీడీపీ ఘోరంగా విఫలమవుతోందని వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీతో ప్రజాస్వామ్య పంథాలో టీడీపీ పోటీపడలేకపోతుందన్నారు. అధికార పక్షానికి దీటుగా ప్రజలకు మేలు చేయడంలో టీడీపీ తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి నానా తంటాలు పడుతోందన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఓవైపు చంద్రబాబు, మరోవైపు నారా లోకేశ్ రాష్ట్రంలో ఎక్కడికి పోయినా ప్రభుత్వాన్ని అర్థ రహితంగా విమర్శించడం మినహా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంగా ఉండడం టీడీపీకి కొత్తేమీ కాదన్నారు. 1989–94, 2004–2014 మధ్య టీడీపీ ప్రతిపక్షంగా ఉందని గుర్తుచేశారు. పదేళ్లు అసెంబ్లీలో విపక్ష నేతగా ఉన్నానని పదే పదే చెప్పుకునే చంద్రబాబు సైతం తన రాజకీయ అనుభవాన్ని విస్మరించారని మండిపడ్డారు. డైనమిక్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. తండ్రి దారిలోనే లోకేశ్ కూడా పయనిస్తున్నారని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే అధికారులను, పోలీసులను జైళ్లకు పంపిస్తామని హెచ్చరించడం దారుణమన్నారు.

పసుపు, కుంకుమ పేరుతో కేంద్ర నిధుల దుర్వినియోగం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



నెల్లూరు(బారకాసు): గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేంద్రం ఇచ్చిన నిధుల్లో పసుపు, కుంకుమ పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం అయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పును ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేయకుండా కేంద్రం ఇస్తున్న నిధులను సద్వినియోగపరచుకోవాలన్నారు. సముద్రతీర ప్రాంతాన్ని అభి వృద్ధి చేసేందుకు కేంద్రం 60 శాతం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, అయితే రాష్ట్రప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో తాము చేపట్టిన ప్రజా పోరు బస్సు యాత్ర కొనసాగుతుందని చెప్పారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేనతోనే తమ పొత్తు ఉంటుందని స్పష్టం చేశారు.

29న స్కిల్ హబ్స్ ప్రారంభం

- తొలి దశలో 66 హబ్స్‌ను ప్రారంభించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఈ ఏడాది చివరికి 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు
- స్థానిక పరిశ్రమలకు మానవవనరులు, యువతకు ఉపాధి లక్ష్యం

సాక్షి, అమరావతి: ఐటీఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ కోర్సులతో పాటు మధ్యలో చదువు మానేసిన వారిలో పారిశ్రామిక నైపుణ్యాలను పెంచడం ద్వారా ఉపాధి కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 175 స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేస్తోంది. తొలి దశలో 66 స్కిల్ హబ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వీటిని ఈ నెల 29న ప్రారంభించనుంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, కోడుమూరులో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్స్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభిస్తారని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈవో ఎం.సత్యనారాయణ 'సాక్షి'కి తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటైన పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయడమే కాకుండా అందుకు అనుగుణంగా మానవ వనరులను సిద్ధం చేస్తోంది. వీటి ద్వారా యువతకూ ఉపాధి లభిస్తుంది. ఇందుకోసం మూడు స్థాయిల్లో నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ప్రణాళికలను సిద్ధం చేసింది. హైఎండ్ టెక్నాలజీల్లో శిక్షణకు తిరుపతి, విశాఖల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తోంది. జిల్లాకు ఒకటి చొప్పున స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారు. డిప్లొమా వంటి లెవల్–1 నుంచి లెవల్–4 స్థాయి కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు 175 స్కిల్ హబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో స్థానికంగా ఉన్న పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య కోర్సులను అందించేలా 32 అంశాలను ఎంపిక చేశారు. ఈ స్కిల్ హబ్స్‌లో ల్యాబ్‌లు, తరగతి గదులు వంటి మౌలిక వసతులతో పాటు శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులను కూడా ఎంపిక చేసినట్లు సత్యనారాయణ తెలిపారు. అక్టోబర్ నుంచి శిక్షణ మొదలవుతుందన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది చివరికి వీటిని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

రైతుల ముసుగులో టీడీపీ నేతల హల్‌చల్

- గుడివాడలో అమరావతి రైతుల పాదయాత్ర సందర్భంగా కవ్వింపు చర్యలు
- కొడాలి నాని కటౌట్‌కు చెప్పు చూపించిన మాజీ ఎంపీ మాగంటి బాబు
- గుడివాడ వచ్చాం.. అంటూ తొడలు కొడుతూ మహిళల చిందులు



గుడివాడలో తొడలు కొట్టి చిందు వేస్తున్న మహిళలు

గుడివాడ: రైతుల ముసుగులో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. శనివారం సాయంత్రం అమరావతి రైతుల మహా పాదయాత్ర కృష్ణా జిల్లా గుడివాడకు చేరుకుంది. స్థానిక శరత్ థియేటర్ వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్దకు రాగానే టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. కవ్వింపుగా ఈలలు, కేకలు వేశారు. అదే సమయంలో ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు అక్కడికి చేరుకుని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు (నాని) కటౌట్‌కు చెప్పు చూపించటంతో వైఎస్సార్‌సీపీ కార్యాలయం లోపల ఉన్న పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చారు. ఇరువర్గాల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అంతలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలు వారిని విడదీసి.. రోప్ పార్టీతో అడ్డుగా నిలిచాయి. అయినప్పటికీ, పాదయాత్రలో పాల్గొన్న మహిళలు తొడలు కొడుతూ చిందులు వేశారు. వచ్చాం.. వచ్చాం.. గుడివాడకు వచ్చాం.. అంటూ నినాదాలు చేస్తూ చప్పట్లు కొడుతూ.. కేకలు వేస్తూ ముందుకు సాగారు. తాము ఎందుకు యాత్రగా వచ్చామో చెప్పకుండా గుడివాడ ప్రజలను రెచ్చగొట్టేలా మహిళలు గోల చేసిన తీరును చూసి ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. టీడీపీ గుడివాడ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు వర్గీయులు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి వర్గీయులు వేర్వేరుగా బల ప్రదర్శన చేస్తూ తమ ప్రాబల్యం చాటుకునేందుకు యత్నించారు. కాగా, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.. హౌస్ అరెస్ట్ నుంచి తప్పించుకుని గుడివాడ చేరుకున్నారు. మార్కెట్ యార్డ్ వద్ద పోలీసులు అడ్డుకోగా.. వారి కళ్లుగప్పి ఓ కార్యకర్త బైక్ ఎక్కి పాదయాత్ర ప్రాంతానికి వచ్చారు. ఈ తంతు మొత్తాన్ని ఆయన తన అనుచరుడి ద్వారా వీడియో తీయించుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయించారు.

కొడుకు ఒడికి చేరిన తల్లి

జవాన్ చొరవతో నాలుగేళ్ల తర్వాత ఇల్లు చేరిన వృద్ధురాలు



కర్లపాలెం (బాపట్ల): ఊరు కాని ఊరు.. భాష రాక, తిరిగొచ్చే దారి తెలీక నాలుగేళ్ల క్రితం తప్పిపోయి ఓ మారుమూల రాష్ట్రంలో నరకయాతన అనుభవిస్తున్న 62ఏళ్ల వృద్ధురాలికి బాపట్లకు చెందిన ఓ వ్యక్తి జవాను ఆదుకున్నాడు. ఆమెను తన కుమారుడి దగ్గరకు చేర్చాడు. తెలంగాణలోని గద్వాల్ జిల్లా కుర్తిరవాశ్ గ్రామానికి చెందిన సోంబార్ నాగేశమ్మ 2018లో తన ఇంటి నుంచి అదృశ్యమై అసోంలోని చకోర్ జిల్లా చిల్‌చార్ సిటీకి చేరుకుంది. అక్కడి భాష రాక మానసిక వేదనతో అక్కడే ఓ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందింది. అయిన వారు లేక నాగేశమ్మ రోజురోజుకీ మానసికంగా కుంగిపోతోంది. ఇంతలో ఓ రోజు అక్కడే జవానుగా పనిచేస్తున్న బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నక్కలవాని పాలెం గ్రామానికి చెందిన ఎస్. వెంకట నరేష్ తోటి జవాన్లతో కలిసి ఆ వృద్ధాశ్రమానికి ఈ నెల 21న వెళ్లాడు. అక్కడున్న వృద్ధ మహిళల మంచిచెడులు తెలుసుకుంటుండగా నాగేశమ్మ గురించి తెలిసింది. ఆమెను నరేష్ తెలుగులో పలకరించి ధైర్యం చెప్పాడు. ఆమె వివరాలు తెలుసుకుని తెలంగాణలోని ఓ న్యూస్ చానెల్ ప్రతినిధికి తెలియబర్చి వారిద్వారా ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశాడు. వీడియో కాల్ ద్వారా తన తల్లిని గుర్తించిన ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు హుటాహుటిన అసోం వెళ్లి తన తల్లిని తీసుకుని వచ్చాడు.

వెబ్‌సైట్‌లో పీజీ మెడికల్ మేనేజ్‌మెంట్ కోటా జాబితా



సాక్షి, అమరావతి: వైద్య విద్య పీజీ, ఎండీఎస్ కోర్సుల్లో 2022–23 విద్యా సంవత్సరానికి యాజమాన్య కోటా ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తుది మెరిట్ జాబితాను వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం విడుదల చేసింది. దీనిని వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

రాష్ట్రమంతా 'చేయూత' వేడుకలు

మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సమావేశాలు

- రెండ్రోజుల్లో 246 మండలాల్లో కార్యక్రమాలు
- ప్రభుత్వ లబ్ధితో మారిన తమ జీవితాలను వివరించిన లబ్ధిదారులు

సాక్షి, అమరావతి: వరుసగా మూడో ఏడాది కూడా వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750 చొప్పున ఆర్థిక సహాయం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా లబ్ధిదారులు రాష్ట్రమంతా పండుగలు జరుపుకుంటున్నారు. ఒక్క శనివారం రోజే 117 మండలాల్లో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లబ్ధిదారులతో ఈ వేడుకలు జరిగాయి. చిత్తూరు జిల్లా కుప్పంలో సీఎం వైఎస్ జగన్ ఈ మూడో విడత పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఈనెల 30 వరకు వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా 'వైఎస్సార్ చేయూత పండుగ' పేరుతో కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా శుక్రవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా 129 మండలాల్లో ఈ కార్యక్రమాలు కొనసాగాయి. వీటితో ఇప్పటివరకు మొత్తం 246 చోట్ల ఈ సమావేశాలు జరిగినట్లు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులు వెల్లడించారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఇప్పటికే మూడు విడతల్లో రూ.56,250 ల చొప్పున లబ్ధిపొందిన మహిళలు ఆ డబ్బులతో తమ కుటుంబ ఆదాయం పెరిగేందుకు ఎలా ఉపయోగించుకున్నారో సమావేశాల్లో వివరించారు. ఇక రాష్ట్రంలో శనివారం ఎక్కడెక్కడ ఈ కార్యక్రమాలు జరిగాయంటే..

- పుత్తూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో జరిగిన వైఎస్సార్ చేయూత 3వ విడత పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా 3,682 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.6.90 కోట్ల చెక్కును అందజేశారు.
- కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం పెదపారుపూడి మండలంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ 2,074 మంది లబ్ధిదారులకు రూ.3.88 కోట్ల చెక్కును అందించారు.
- శ్రీకాకుళం జిల్లా జలమూరు మండలంలో మాజీమంత్రి ధర్మాన కృష్ణదాసు పాల్గొనగా.. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మాజీమంత్రి పేర్ని నాని పాల్గొని లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.
- కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో చేయూత మూడవ విడత పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు.
- వైఎస్సార్ జిల్లా బద్వేలులో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డితోపాటు స్థానిక ఎమ్మెల్యే సుధ.. కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.
- మండపేట నియోజకవర్గం కపిలేశ్వరం మండలంలో స్థానిక ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.. రాజానగరం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హాజరయ్యారు.
- తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగలో మూడో విడత చెక్కుల పంపిణీలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు.

ఏపీఐఐసీ @ 50

- రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో ప్రత్యేక ముద్ర
- 1973 సెప్టెంబర్ 26న రూ.20 కోట్ల మూలధనంతో ఏర్పాటు
- ఇప్పటివరకు 450కి పైగా పారిశ్రామిక పార్కుల నిర్మాణం
- ఉమ్మడి రాష్ట్రంలో 1,25,000 ఎకరాల్లో 3,500కు పైగా యూనిట్ల ఏర్పాటు
- విభజన తర్వాత రాష్ట్రంలో 93 పారిశ్రామిక పార్కుల అభివృద్ధి
- రూ.1,708 కోట్ల వ్యయం.. 99,645 మందికి ఉపాధి
- మూడు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి చర్యలు
- రెండు మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధిపైనా దృష్టి





సాక్షి, అమరావతి: పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధికి మౌలిక వసతులు కీలకం. మౌలిక వసతులు సరిగా లేకపోతే పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు వెనకడుగు వేస్తారు. అందుకే ఎక్కడైనా పరిశ్రమల అభివృద్ధిలో స్థానిక పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థలు కీలక పాత్ర పోషిస్తుంటాయి. రాష్ట్రంలోనూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలికవసతుల సంస్థ (ఏపీఐఐసీ) అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక వాడల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ఏపీఐఐసీ 50వ వసంతంలోకి అడుగుపెడుతోంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1973 సెప్టెంబర్ 26న కేవలం రూ.20 కోట్ల అధీకృత మూలధనంతో ఏర్పాటైన ఏపీఐఐసీ అంచలంచెలుగా ఎదిగింది. ఇప్పుడే ఒకేసారి వేలల్లో ప్రాజెక్టులను చేపట్టే స్థాయికి చేరింది. రాష్ట్రం విడిపోక ముందు 1,25,000 ఎకరాల్లో 450కు పైగా పారిశ్రామిక పార్కులను నెలకొల్పింది. వాటి ద్వారా 3,500కు పైగా యూనిట్లు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్ పురోగతిలో కీలకమైన హైటెక్ సిటీ నుంచి విశాఖలోని రాంకీ ఫార్మా సెజ్ వరకు అనేక ప్రాజెక్టులను ఏపీఐఐసీ నిర్మించింది. రాష్ట్ర విభజన తర్వాత కూడా అదే దూకుడును కొనసాగిస్తోంది. ఈ ఎనిమిదేళ్లలో 1,708 కోట్లతో 93 పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేసింది. వీటి ద్వారా 99,645 మందికి ఉపాధి లభించింది. రాష్ట్ర ప్రగతిలో కీలకంగా ఉన్న శ్రీ సిటీ, అచ్యుతాపురం, నెల్లూరు మాంబట్టు , గంగవరం పోర్టు వంటి కీలక ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది ఏపీఐఐసీనే. ఇదే స్ఫూర్తితో మరింత వేగంగా పారిశ్రామిక పార్కులు, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది.

3 కారిడార్ల అభివృద్ధిపై దృష్టి

దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రం నుంచి మూడు పారిశ్రామిక కారిడార్లు వెళ్తున్నాయి. విశాఖపట్నం – చెన్నై, చెన్నై – బెంగళూరు, హైదరాబాద్ – బెంగళూరు కారిడార్లను వేల కోట్లతో అభివృద్ధి చేస్తోంది. ఒక్క విశాఖ – చెన్నై కారిడార్‌లోనే 33,000 ఎకరాలు ఉండగా అందులో తొలుత రూ.5,000 కోట్లతో రూ.10,000 ఎకరాలను ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) సహకారంతో అభివృద్ధి చేస్తోంది. చెన్నై – బెంగళూరు కారిడార్‌లో మొత్తం 12,000 ఎకరాలను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో తొలుత 2,500 ఎకరాల్లో క్రిస్ సిటీ పేరుతో పారిశ్రామిక నగరాన్ని ఏపీఐఐసీ నిర్మిస్తోంది. దీని కోసం రూ.2,200 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచింది. త్వరలోనే దీని పనులు ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ – బెంగళూరు కారిడార్‌లో కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద సుమారు 10,000 ఎకరాల్లో భారీ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తోంది. ఇవి కాకుండా వైఎస్సార్ జిల్లా కొప్పర్తి వద్ద 6,739 ఎకరాల్లో వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్, 800 ఎకరాల్లో వైఎస్సార్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్, కృష్ణా జిల్లా మల్లవల్లి వద్ద మెగా ఫుడ్ పార్క్, కాకినాడ సెజ్, తిరుపతి వద్ద ఈఎంసీ 1, ఈఎంసీ 2లను అభివృద్ధి చేస్తోంది. చిత్తూరు జిల్లా మన్నవరం వద్ద 225 ఎకరాల్లో విద్యుత్ ఉపకరణాల తయారీ యూనిట్, కొప్పర్తి వద్ద 1,000 ఎకరాల్లో పీఎం–మిత్రా పథకం కింద టెక్స్‌టైల్ పార్కును అభివృద్ధి చేయడానికి కేంద్రానికి ప్రతిపాదనలను పంపింది. ఇవి కాకుండా విశాఖ, అనంతపురంలలో రెండు మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించింది.

మౌలిక వసతులకు పెద్ద పీట

పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నాం. పరిశ్రమలకు ఎంతో కీలకమైన నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే కొప్పర్తికి 100 కోట్లతో, ఓర్వకల్లుకు రూ. 280 కోట్లతో ఒక టీఎంసీ నీటిని సరఫరా చేసే పనులను ప్రారంభించాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కేవలం పెద్ద పరిశ్రమలకే కాకుండా అత్యధిక మందికి ఉపాధి కల్పించే ఎంఎస్‌ఎంఈల కోసం ప్రత్యేకంగా పార్కులను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, పారదర్శక పారిశ్రామిక విధానం చూసి టాటా, బిర్లా, అదానీ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు.

–మెట్టు గోవింద రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్

దిగుబడులు ఆశాజనకం

గతేడాదికంటే ఎక్కువగా దిగుబడులు వచ్చే అవకాశం

- విడుదలైన మొదటి ముందస్తు అంచనా దిగుబడులు
- గతేడాది 94.17 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు
- వర్షాలు, వరదల ప్రభావంతో 155.29 లక్షల టన్నుల దిగుబడులు
- ప్రస్తుతం 91 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు
- 171.38 లక్షల టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా
- రెండో ముందస్తు అంచనాల్లో మరింత పెరిగే అవకాశం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఖరీఫ్ దిగుబడులు గతేడాదికంటే ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ ఏడాది 171.38 లక్షల టన్నులు వస్తాయని వ్యవసాయ శాఖ విడుదల చేసిన మొదటి ముందస్తు దిగుబడుల అంచనాల్లో పేర్కొంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇప్పటికే 91 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. అందువల్ల రెండో ముందస్తు అంచనాల్లో దిగుబడులు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. గతేడాది ఖరీఫ్‌లో 94.17 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, 165 లక్షల టన్నుల దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ ముందస్తు అంచనాల్లో తేలింది. అయితే, అకాల వర్షాలు, వైపరీత్యాల ప్రభావంతో 155.29 లక్షల టన్నుల దిగుబడులే వచ్చాయి.

శివారు భూములకూ సాగు నీరు

ఈ ఏడాది ముందస్తు ఖరీఫ్ సాగుకు ముందుగానే కాలువలకు నీరు విడుదల చేసినప్పటికీ, సీజన్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని ఐదు ప్రధాన నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. శివారు భూములకు సైతం సాగు నీరు అందుతోంది. వర్షాభావ పరిస్థితులు లేవు. తొలకరి మొదలైనప్పటి నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. సాధారణ వర్షపాతం 519 ఎంఎం కాగా, 545 ఎంఎం కురిసింది. దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతమే నమోదైంది. గతంతో పోల్చుకుంటే తెగుళ్ల బెడద కూడా



పెద్దగా కన్పించడం లేదని చెబుతున్నారు. వరుసగా పోటెత్తిన వరదలు ఉద్యాన, కూరగాయల పంటలపై ప్రభావం చూపినప్పటికీ, వరితో సహా వ్యవసాయ పంటలపై పెద్దగా కన్పించలేదు.

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి

గతేడాది 53.17 లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగవగా 77.21 లక్షల టన్నులు దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 51.65 లక్షల ఎకరాల్లోనే ఆహార పంటలు సాగవగా మొదటి ముందస్తు అంచనా ప్రకారం 83.62 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని అంచనా వేశారు. ప్రధానంగా గతేడాది 40.77 లక్షల ఎకరాల్లో వరి సాగవగా 70.96 లక్షల టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 39.6 లక్షల ఎకరాల్లో సాగవగా, 76.24 లక్షల టన్నులు దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. మొక్కజొన్న గతేడాది 3.25 లక్షల ఎకరాల్లో సాగవగా, 4.41లక్షల టన్నులు దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటికే 3 లక్షల ఎకరాల్లో సాగవగా 5.08 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని లెక్కలేస్తున్నారు. అపరాలు గతేడాది 7.57 లక్షల ఎకరాల్లో సాగవగా 1.06 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి. ఈ ఏడాది ఇప్పటికే 7.50 లక్షల ఎకరాల్లో సాగవగా 1.43 లక్షల టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. నూనె గింజలు గతేడాది 21.3 లక్షల ఎకరాల్లో సాగవగా 25.42 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 19.2 లక్షల ఎకరాల్లో సాగవగా 26.96 లక్షల టన్నుల దిగుబడులొస్తాయని అంచనా వేశారు.

- పత్తి గతేడాది 13.32 లక్షల ఎకరాల్లో సాగవగా 12.29 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటికే రికార్డు స్థాయిలో 16.17 లక్షల ఎకరాల్లో పత్తి సాగవగా 17.85 లక్షల టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు.
- మిరప గతేడాది 5.12 లక్షల ఎకరాల్లో సాగవగా అకాల వర్షాలు, వరదలతో పాటు నల్లతామర పురుగు ప్రభావంతో 3.68 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి. ఈ ఏడాది ఇప్పటికే 4.22 లక్షల ఎకరాల్లో సాగవగా ప్రస్తుతానికి నల్లతామర ప్రభావం పెద్దగా కన్పించకపోవడంతో 6.94 లక్షల టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు.

దిగుబడులకు ఢోకా ఉండదు

సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి వర్షాలకు కొదవ లేదు. ఇప్పటికే 90 శాతానికి పైగా పంటలు సాగయ్యాయి. గతేడాదితో పోలిస్తే మొదటి ముందస్తు అంచనా దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నాయి. వచ్చే నెల రోజుల్లో అకాల వర్షాలు, వైపరీత్యాల ప్రభావం లేకపోతే మూడేళ్లకంటే గరిష్టంగా దిగుబడులు వస్తాయని అంచనా వేస్తున్నాం.

– వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- ఉత్సవాలకు 14 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు నిర్వహించే దసరా ఉత్సవాల ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నగర పోలీస్ కమిషనర్ టీకే రాణా, ఆలయ ఈవో భ్రమరాంబలతో కలిసి కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 14 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు రోజుకు 60 వేల మంది భక్తుల చొప్పున 3.50 లక్షల మంది, అక్టోబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రోజుకు 1.50లక్షల మంది చొప్పున 6 లక్షల మంది, అక్టోబర్ 2వ తేదీ ఆదివారం మూలా నక్షత్రం రోజున దాదాపు 2 లక్షల వరకు, అనంతరం మిగతా రోజుల్లో 2.50 లక్షల మంది భక్తులు మొత్తంగా 14 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అంచనా వేశామని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వివరించారు.

క్యూలైన్లు...

వినాయకుడి గుడి నుంచి టోల్ గేటు ద్వారా కొండ పైకి ఓం టర్నింగ్ వరకు 3 క్యూ లైన్లు, ఓం టర్నింగ్ వద్ద అదనంగా ఉచిత దర్శనానికి, వీఐపీలకు ఒక్కొక్క క్యూలైన్ చొప్పున 5 క్యూ లైన్లు వాటర్ ప్రూఫ్ షామియానాలతో ఏర్పాటు చేశామన్నారు.



విలేకరులసమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు, చిత్రంలో సీపీ టీకే రాణా, ఈవో భ్రమరాంబ

ప్రసాదం కౌంటర్లు

ఉత్సవాలకు 20 లక్షల లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచామన్నారు. కొండదిగువన కనకదుర్గ నగర్ వద్ద 13 ప్రసాదం కౌంటర్లు, కొండ పైన ఓం టర్నింగ్, పున్నమి ఘాట్, బస్టాండ్, రైల్వేస్టేషన్, స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద ఒక్కొక్క కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.

షవర్ (జల్లు స్నానాలు) ఏర్పాట్లు

భక్తుల సౌకర్యార్థం మొత్తం 800 షవర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో సీతమ్మవారి పాదాల నుంచి దోబీ ఘాట్ వరకు 500, పున్నమి ఘాట్ వద్ద 200, భవానీ ఘాట్ వద్ద 100 షవర్లు ఏర్పాటు చేశామన్నారు.

కేశఖండన శాలలు

భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు సీతమ్మవారి పాదాల వద్ద తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి షిఫ్టుకు 200 మంది, భవానీ ఘాట్, పున్నమీ ఘాట్ వద్ద షిఫ్టుకు 50 మంది క్షురకులు అందుబాటులో ఉంటారన్నారు.

వైద్య ఆరోగ్య సేవలు

కొండపైన, దిగువన, ఘాట్ల వద్ద వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 15 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర మందులను, ఓం టర్నింగ్ వద్ద 6 బెడ్ల ఆసుపత్రులు అందుబాటులో ఉంచామన్నారు. భక్తులకు రూ.300, రూ.100 టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వీఐపీలకు రూ.500 టికెట్లు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం, కలెక్టరేట్, నగరపాలక సంస్థ, టూరిజం గెస్ట్‌హౌస్ ఎదురుగా, టోల్ గేటు, ఓం టర్నింగ్ వద్ద ఏర్పాటు చేశామన్నారు. అన్ని ఘాట్ల వద్ద స్విమ్మర్లను ఏర్పాటు చేశామన్నారు. 150 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. మూడు షిఫ్టులలో 800 మంది అధికారులకు విధులను కేటాయించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. వీఐపీ, వీవీఐపీలకు వివిధ ప్రాంతాల నుంచి 21 వాహనాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

పటిష్ట బందోబస్తు

నగర పోలీస్ కమిషనర్ టీకే రాణా మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఐదు వేల మంది వివిధ స్థాయి పోలీస్ అధికారులు విధులను నిర్వర్తిస్తారన్నారు. వాహనాల పార్కింగ్‌కు 12 ప్రదేశాలను ఎంపిక చేశామన్నారు. నిరంతర పర్యవేక్షణకు 400 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, మోడల్ గెస్ట్ హౌస్ వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నదిలో వరద ప్రవాహం ఎక్కువగా ఉందని, ప్రతి ఒక్కరూ షవర్ల వద్దే స్నానాలు చేయాలన్నారు. ఆలయ ఈఓ భ్రమరాంబ మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

అమరావతి కావాలా? సంక్షేమం కావాలా?

- చంద్రబాబు అంతటి మోసకారి లేడు
- మరో 25 ఏళ్ల పాటు రాష్ట్రానికి జగనన్నే సీఎం
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్



కృత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

కృత్తివెన్ను(పెడన): ''రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రమంతా అభివృద్ధి జరగాలన్న ఏకైక లక్ష్యంతో మూడు రాజధానులు చేస్తానంటున్నారు. మీకు అమరావతి కావాలా..? ప్రతి మనిషికి సంక్షేమం కావాలా..'' అని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ మహిళలను ప్రశ్నించారు. దీనికి మహిళలంతా ముక్త కంఠంతో అమరావతి మాకొద్దు సంక్షేమమే కావాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత మూడవ విడత పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జోగి రమేష్ శనివారం కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మోసకారితనాన్ని, రాజధాని విషయంలో కుయుక్తులను ఘాటుగా విమర్శించారు. కేవలం చంద్రబాబు తన కులం, తన చుట్టాలు తన పార్టీ వారి అభివృద్ధి కోసమే అమరావతిని రాజధానిగా చేయాలన్న దురుద్దేశంతో ఉన్నారని, అందుకోసమే పార్టీ ముసుగు వేసి అమరావతి పాదయాత్రలు చేయిస్తున్నారని విమర్శించారు. పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను నిలిపివేసి, డబ్బంతా అమరావతిలో పెట్టాలని చంద్రబాబు కోరుకోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. పిలిచి పిల్లనిచ్చిన మామనే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు కంటే మోసకారి ఈ భూమి మీద ఎవరూ ఉండరని ఆయన మోసపూరిత మాటలను ఎవ్వరూ నమ్మే పరిస్థితి లేదన్నారు.

ఇంగ్లిష్ మీడియం వారి పిల్లలకేనా?

నాడు–నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది, నాణ్యమైన విద్యను అందిస్తున్న ముఖ్యమంత్రి మనసున్న వాడని మంత్రి జోగి రమేష్ అన్నారు. పేదల పిల్లలకు ఇంగ్లిష్ విద్యను అందించాలని జగనన్న కోరుకుంటే చంద్రబాబు మాత్రం కోర్టుల కెళ్లి ఇంగ్లిష్ వద్దనడం ఆయన దుర్మార్గానికి నిదర్శనమన్నారు. అంటే పేదల పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదువుకోరాదా అంటూ ప్రశ్నించారు. కళ్లముందు కనిపించే దేవుడు జగనన్న అని, మరో 25 ఏళ్ల పాటు రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రిగా ఉంటారని అన్నారు.

రైతుల ముసుగులో చంద్రబాబు పాదయాత్ర

- చంద్రబాబు చనిపోయే వరకు ఎన్టీఆర్ ఆత్మ వెంటాడుతూనే ఉంటుంది
- మేము ఎన్టీఆర్ పేరు మాత్రమే తొలగించాం
- చంద్రబాబు ఎన్‌టీఆర్ మరణానికి కారకుడు
- మాజీ మంత్రి పేర్ని నాని



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని

మచిలీపట్నంటౌన్: రైతుల ముసుగులో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పాదయాత్ర చేయిస్తున్నారని, ఈ యాత్రలో బడా బాబులు తప్ప వ్యవసాయం చేసే రైతులు లేరని రాష్ట్ర మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. ఆయన శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికీ అమరావతిలోనే రాజధాని కొనసాగించాలనే డిమాండ్‌తో ప్రజల్లోకి వెళితే ఛీత్కారానికి గురికావాల్సి వస్తుందనే కారణంతో అమరావతిలో భూములు కొన్న ఇతర దేశాల్లోని బడా బాబులతో పాదయాత్ర చేయిస్తున్నారని ఆరోపించారు. వారికి మద్దతు పేరుతో టీడీపీ నాయకులు పాదయాత్రలో పాల్గొంటున్నారన్నారు. వారికి పసుపుపచ్చ కండువాలు వేసుకుని పాల్గొనే ధైర్యం లేక ఆకుపచ్చ కండువాలు వేసుకుని వెళుతున్నారని చెప్పారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపుపై నానా హంగామా చేస్తున్న టీడీపీ నాయకులు చంద్రబాబు చేసిన పాపాలన్నీ బయటకు తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్టీఆర్‌ను కుట్రలతో కూలదోసి అధికారాన్ని, పార్టీని లాక్కుని, పార్టీ నుంచి సస్పెండ్ చేసి, మానసికంగా కుంగదీసి, చివరి రోజున అసెంబ్లీలో మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరినా మార్షల్స్‌తో బయటకు పంపిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ కుట్రకు సూత్రధారి చంద్రబాబయితే, పాత్రదారి యనమల రామకృష్ణుడు అని చెప్పారు. ఎన్టీఆర్ చనిపోయే వరకు మహానాడులో ఆయన ఫొటో లేకుండానే చేశారన్నారు. ఎన్టీఆర్ విలువల్లేని నాయకుడని చంద్రబాబు అప్పట్లో స్టేట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. కేంద్రంలో చక్రం తిప్పాననే చంద్రబాబు ఎన్టీఆర్‌కు భారతరత్న ఇప్పించాడా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు దండలు వేసి, పేర్లు పెట్టి పాపాలు కడుక్కుందామంటే కుదరదన్నారు. ఎన్టీఆర్‌ను చంద్రబాబు ఎంతగా కుంగదీశాడో, అదే విధంగా చంద్రబాబును కూడా ఎన్టీఆర్ ఆత్మ వెంటాడుతుందని అన్నారు.

ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకోండి

ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి

బస్టాండ్(విజయవాడ పశ్చిమ): దసరా నవరాత్రుల సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ ఎన్టీఆర్ జిల్లా నుంచి వివిధ దూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్, బోర్డు డైరెక్టర్ తాతినేని పద్మావతి తెలిపారు. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది వివిధ ప్రాంతాలకు 2500 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామన్నారు. ఈ నెల 29 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ఈ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో అదనపు చార్జీలు చెల్లించాల్సిన పని లేదని సాధారణ చార్జీల తోనే బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ తేదీలలో హైదరాబాదు, చెన్నై, బెంగళూరు నుంచి విజయవాడకు వచ్చే బస్సులతో పాటు కృష్ణాజిల్లాలోని వివిధ ప్రాంతాలకు వచ్చే బస్సులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని తెలిపారు. విజయవాడ నుంచి విశాఖపట్నం, కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం, తిరుపతి, భద్రాచలం, రాయలసీమకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు. అవసరం అయితే అదనపు బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జక్కంపూడి గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- కార్పొరేషన్ కమిషనర్, వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాను మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలో మలేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా వైద్యాధికారులతో మలేరియా నివారణపై చేపట్టవలసిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జక్కంపూడిలో మలేరియా కేసులు నమోదవుతున్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నివారణకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సాధారణంగా జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాలు కురిసి వీధుల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. దోమల నిర్మూలనకు లార్వా పెరగకుండా చర్యలు చేపట్టాలని, ఇంటి కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఇళ్ల ప్రాంగణంలో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండే చోట పెరిగే గుర్రపు డెక్కను తొలగించి దోమల మందు పిచికారీ చేయాలన్నారు. గర్భిణులు మలేరియా వ్యాధి బారిన పడితే లివర్ సంబంధించిన వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి సెక్రటరీలు, వైద్యాధికారులు చురుగ్గా పనిచేసి మలేరియా వ్యాధి వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యవంతులుగా చేయాలని చెప్పారు. జిల్లాను పూర్తి మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపిచ్చారు. మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జక్కంపూడి గ్రామానికి మలేరియా నిర్మూలనకు కార్పొరేషన్ నుంచి అదనపు వైద్యాధికారులు, సిబ్బందిని నియమించామన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సమావేశంలో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఢిల్లీరావు ఈ సందర్భంగా విడుదల చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రత్నావల్లి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయ భారతి, డీపీవో జె.సునీత తదితరులు పాల్గొన్నారు.

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

ఏవోబీలో ఐఈడీ బాంబుల కలకలం

- కూంబింగ్ నిర్వహిస్తూ గుర్తించిన పోలీసులు
- బాంబులను నిర్వీర్యం చేసిన స్క్వాడ్



ఒడిశాలోని దొరపుట్టు వద్ద పోలీసులు నిర్వీర్యం చేసిన ప్రెజర్ ఐఈడీ బాంబు

ముంచంగిపుట్టు (అల్లూరి సీతా రామరాజు): ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన దొరపుట్టు గ్రామ సమీపంలో ఐఈడీ బాంబులు కనిపించడంతో కలకలం రేగింది. మావోయిస్టు పార్టీ 18వ వార్షికోత్సవం నేపథ్యంలో ఏవోబీ సరిహద్దులో జోలాపుట్టు 65 బీఎస్ఎఫ్ బలగాలు, కోబ్రా పోలీసు బలగాలు శనివారం ఏరియా డామినేషన్ నిర్వహించాయి. ఒడిశాలోని దొరపుట్టు గ్రామ సమీపంలో డాగ్, బాంబు స్క్వాడ్‌లతో కూంబింగ్ నిర్వహిస్తుండగా, జాగిలం ఒక ప్రదేశంలో మట్టి తవ్వుతూ అరుస్తూ ఉండటంతో బీఎస్ఎఫ్ పోలీసులకు అనుమానం వచ్చి పరిశీలించారు. అక్కడ ఇనుప వైర్లు భూమిలోకి వెళ్లి ఉండటంతో ప్రెజర్ ఐఈడీ బాంబు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా ఎస్పీ కార్యాలయానికి సమాచారం అందించగా, బాంబులను నిర్వీర్యం చేసేందుకు ప్రత్యేక టీంను పంపించారు. దొరపుట్టు అటవీ ప్రాంతానికి చేరుకున్న టీం, బీఎస్ఎఫ్ పోలీసుల సహకారంతో రెండు ప్రెజర్ ఐఈడీ బాంబులను నిర్వీర్యం చేశారు. కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులను లక్ష్యంగా చేసుకుని ప్రెజర్ చేసే పేలే ఐఈడీ బాంబులను ఏర్పాటు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు. కూంబింగ్ చేసే పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉండాలని కోరాపుట్టు ఎస్పీ వరుణ్ సూచించారు.

సమాజ సేవతోనే సంతృప్తి

- ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ రామ్మోహన్‌రావు
- కృష్ణా వర్సిటీలో ఘనంగా ఎన్ఎస్ఎస్ అవార్డుల వేడుక
- రాష్ట్రంలోని 32 మందికి అవార్డుల ప్రదానం





2020-21 అవార్డు గ్రహీతలతో అతిథులు. (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ రామ్మోహన్‌రావు

మచిలీపట్నం: సమాజ సేవతోనే మానవ జీవితానికి సంతృప్తి ఉంటుందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ రామ్మోహన్‌రావు అన్నారు. జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవ వేడుక శనివారం కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2019-20, 2021-22 విద్యా సంవత్సరాలకు గానూ, రాష్ట్రంలోని 36 యూనివర్సిటీల పరిధిలో ఉన్న కాలేజీల్లో జాతీయ సేవా పథకం ద్వారా కార్యక్రమాలు చేపడుతున్న వారిలో మంచి పనితీరు కనబరిచిన 32 మందికి సేవా అవార్డులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రామ్మోహన్‌రావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంటర్న్‌షిప్‌తో కూడిన చదువులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆర్థిక అసమానతలు రూపుమాపేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మెరుగైన ఫలితాలు వచ్చేలా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కృషి చేయాలని సూచించారు. దీనిని మరింత ఉన్నతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఉన్నత విద్యా శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య కేబీ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి.అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2,321 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో 2,32,100 మంది వలంటీర్లతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి ముగ్గురు జాతీయ స్థాయి సేవా పథకాలు కైవసం చేసుకోవడం అందరికీ గర్వకారణమన్నారు. ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బాబురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.రామిరెడ్డి, రెక్టార్ ఆచార్య దారపు రెడ్డి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు



పార్వతీపురం మన్యం జిల్లా బీజే పురంలో వృద్ధురాలికి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



ఏలూరు జిల్లా బుట్టాయగూడెంలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రతి ఇంటివద్దా ప్రజలు ఆనందంతో స్వాగతం పలుకుతున్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇంటింటా సంతోషం వెల్లివిరుస్తోందని చెబుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు.



ఆళ్లగడ్డ పదో వార్డులో మహిళకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

‘నైరుతి’ నిష్క్రమణ

- ఈ ఏడాది మూడురోజులు ఆలస్యంగా ప్రారంభం
- రాజస్థాన్, కచ్‌ల నుంచి మొదలైన తిరోగమనం
- అక్టోబర్ 15 వరకు రాష్ట్రంలో కొనసాగనున్న వర్షాలు

సాక్షి, విశాఖపట్నం: నైరుతి రుతుపవనాల నిష్క్రమణ మొదలైంది. ఈ ఏడాది నిర్ణీత సమయంకంటే మూడురోజులు ఆలస్యంగా వీటి ఉపసంహరణ ప్రారంభమైంది. జూన్ ఒకటికల్లా కేరళలోకి ప్రవేశించి క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. ఫలితంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయి. ఇలా సెప్టెంబర్ వరకు ఈ రుతుపవనాల ప్రభావం ఉంటుంది. అనంతరం రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల నుంచి వీటి తిరోగమనం మొదలవుతుంది. సాధారణంగా సెప్టెంబర్ 17 నుంచి నిష్క్రమణ మొదలై అక్టోబర్ 15 నాటికి దేశవ్యాప్తంగా పూర్తవుతుంది. ఆ తర్వాత నుంచి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయి. కానీ ఈ ఏడాది నైరుతి రుతుపవనాల నిష్క్రమణ నిర్ణీత సమయంకంటే నాలుగు రోజులు ఆలస్యంగా ఈనెల 20న వాయవ్య భారతదేశంలోని రాజస్థాన్, గుజరాత్‌లోని కచ్ ప్రాంతం నుంచి ప్రారంభమైనట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ సమయంలోను వానలు కురుస్తాయి. అందువల్ల రుతుపవనాల తిరోగమనం మొదలైనా వచ్చేనెల 15 వరకు రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత రాష్ట్రంలోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణశాఖ రిటైర్డ్ అధికారి రాళ్లపల్లి మురళీకృష్ణ ‘సాక్షి’తో చెప్పారు. నైరుతి రుతుపవనాలు రాజస్థాన్‌లో నాలుగు రోజులు ఆలస్యంగా నిష్క్రమించినా ఆ ప్రభావం ఈశాన్య రుతుపవనాల రాకపై ఉండదని తెలిపారు.

2016లో నిర్ణీత సమయానికి..

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళలోకి మూడు రోజులు ముందుగా ప్రవేశించాయి. జూలై 2వ తేదీకల్లా దేశమంతా విస్తరించాయి. సాధారణంగా జూన్ ఒకటిన కేరళను తాకాల్సి ఉండగా మే 29నే తాకాయి. అయితే ఈ రుతుపవనాల నిష్క్రమణ మాత్రం మూడురోజులు ఆలస్యంగా ప్రారంభమైంది. గడచిన పదేళ్లలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ఒక్క 2016లో మాత్రమే దాదాపు నిర్ణీత సమయానికి అంటే సెప్టెంబర్ 15న ప్రారంభమైంది. మిగిలిన సంవత్సరాల్లో వారం పదిరోజులు ముందుగాను, గరిష్టంగా (2019లో అక్టోబర్ 9న) 25 రోజుల ఆలస్యంగాను వీటి తిరోగమనం మొదలైంది.

పదేళ్లుగా నైరుతి రుతుపవనాల తిరోగమనం మొదలైన తేదీల వివరాలు



సంవత్సరం	తిరోగమనం మొదలైన తేదీ
2012	సెప్టెంబర్ 24
2013	సెప్టెంబర్ 09
2014	సెప్టెంబర్ 23
2015	సెప్టెంబర్ 04
2016	సెప్టెంబర్ 15
2017	సెప్టెంబర్ 27
2018	సెప్టెంబర్ 29
2019	అక్టోబర్ 09
2020	సెప్టెంబర్ 28
2021	అక్టోబర్ 06
2022	సెప్టెంబర్ 20

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.

ఆర్బీకేల్లో విజిలెన్స్ తనిఖీలు

తిరుపతి క్రైం: తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో శనివారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆకస్మిక తనిఖీ చేపట్టింది. తిరుపతి, చిత్తూరు విజిలెన్స్ అధికారి ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఏ విధంగా పంపిణీ అవుతున్నాయి, పంటలు ఈ–క్రాప్ బుకింగ్, పొలంబడి, తోటబడి, పశు విజ్ఞానానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.

పచిరా... వెరీ స్పెషల్ !



ఏపీ గ్రీనింగ్ కార్పొరేషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా పచిరా

సాక్షి, అమరావతి: మొక్క బతికేందుకు తనకు కావాల్సిన ఆహారాన్ని సూర్యరశ్మి నుంచి కిరణజన్య సంయోగక్రియ ద్వారా సంపాదించుకుంటుంది. ఒకవేళ నీడలో ఉండే మొక్కలైనా సరే అప్పుడప్పుడూ ఎండలో పెడితేనే బతుకుతాయి. లేదంటే ఆకులు పాలిపోయి, కాండం ఎండిపోయి మొక్క చనిపోతుంది. కానీ 'పచిరా'గా పిలిచే ఓ మొక్క నీడలో కూడా ఏపుగా పెరుగుతుంది. పచ్చని ఆకులతో కళకళలాడుతుంది. అంతేకాదు... ఏసీల నుంచి వచ్చే ప్రమాదకర వాయువులు, గదిలోని కార్బన్ డైఆక్సైడ్‌ను పీల్చుకుని ఆక్సిజన్‌ను విడుదల చేయడం దీని ప్రత్యేకత. విజయవాడలోని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్న పచేరా మొక్క దాదాపు ఏడడుగులు పెరిగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎయిర్ కండిషనింగ్ చేసిన ఎండీ చాంబర్‌లోని కుండీలో ఉన్న పచిరా మొక్క వయసు ఆరేళ్లు. అప్పుడప్పుడు కిటికీ తెరిస్తే కనిపించే వెలుతురు మినహా సూర్యరశ్మి ఎంతమాత్రం పడని ఆ గదిలో పచ్చని ఆకులతో నిగనిగలాడుతూ కనిపిస్తోంది. చాలా దేశాల్లో మనీ ట్రీ, గుడ్‌లక్ ట్రీగా కూడా గుర్తింపు పొందిన ఈ మొక్క దక్షిణ అమెరికాలోని మెక్సికో ప్రాంతానికి చెందింది. ఈ మొక్కను బయట మట్టిలో నాటితే 60 అడుగులకు పైగా పెరుగుతుంది. కడియం నర్సరీ రైతు ఈ మొక్కను ఆరేళ్ల పాటు పెంచి, కాండాన్ని తాడులా అల్లినట్లు ఎండీ రాజశేఖరరెడ్డి తెలిపారు.

రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్‌ఎస్‌ఎస్ అవార్డుల ప్రదానం

ఏపీకి ప్రోగ్రామ్ ఆఫీసర్, వలంటీర్ కేటగిరిలో 3 అవార్డులు



రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పార్థసారథి

సాక్షి, న్యూఢిల్లీ/వెంకటాచలం (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా): జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్–2020–21) అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు మూడు, తెలంగాణకు రెండు అవార్డులు లభించాయి. ప్రోగ్రామ్ ఆఫీసర్ కేటగిరీలో జేఎన్‌టీయూ అనంతపురానికి చెందిన జితేంద్రగౌడ్, వలంటీర్ కేటగిరీలో నెల్లూరులోని కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజీకి చెందిన చుక్కల పార్థసారథి, అనంతపురానికి చెందిన దేవనపల్లి సిరి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

సాక్షి
ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 25-9-2022



శైలజాపంతులు

స్వరాల పుస్తకం

అది బెంగళూరు నగరం జయనగర్...
నిత్యం సప్తస్వరాలు పలికే ఓ రాగాలయం...
ఆ గాననిలయం గాయని శైలజాపంతులు నివాసం.
కిత్తూరు రాణి చెన్నమ్మ పురస్కారం...
ప్రసిద్ధగాయని ఎంఎస్ సుబ్బులక్ష్మి అవార్డు...
లెక్కకు మించిన సత్కారాలు...
కన్నడనాట తెలుగు గాయనికి అందుతున్న గౌరవం.
గాత్రసేవలో తరిస్తున్న స్వరాల పుస్తకం ఆమె.
ఆమె సంగీత ప్రస్థానం... ఆమె మాటల్లోనే...

''మా ఇంటికి వచ్చిన వాళ్లు 'ఇంట్లో సప్తస్వరాలతోపాటు త్రిమూర్తులు కూడా వెలిశారు' అనీ, 'ఇల్లు దశావతారాలకు ప్రతిబింబంగా ఉంది' అనీ జోకులేసేవారు. ముగ్గురు అబ్బాయిలు. ఏడుగురు అమ్మాయిల్లో నేను చిన్నదాన్ని. నాకు మా మేనత్త పోలికలతోపాటు ఆమె స్వరం కూడా వచ్చిందని గుర్తు చేసుకునే వారు నాన్న. స్కూల్లో ప్రార్థనాగీతాలు, బృందగానాలు ఇష్టంగా పాడేదాన్ని. నా ఆసక్తిని గమనించిన నాన్న నాకు, చిన్నక్క రమాదేవికి సంగీతంలో శిక్షణ ఇప్పించడానికి తనవంతుగా మంచి ప్రయత్నమే చేశారు. మా ఊరు చిత్తూరు జిల్లా బీరంగి కొత్తకోట. బెంగళూరు నుంచి మాస్టారు వారాంతాల్లో మా ఊరికి వచ్చి సంగీతం నేర్పించే ఏర్పాటు చేశారు. వెంకటేశ్ భాగవతార్ మాస్టారు ప్రతివారం రెండు వందల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి పాఠాలు చెప్పేవారు. కానీ ఎక్కువ కాలం కొనసాగడం కష్టమైంది.

తొలుత ఏకలవ్య శిష్యరికం

నేను ప్రఖ్యాత గాయని ఎమ్ ఎల్ వసంతకుమారి శిష్యురాలిని, ఏడేళ్లు ఆమె దగ్గరే ఉండి శుశ్రూష చేసి చదువుకుంటూ సంగీతం నేర్చుకున్నాను. ఆడపిల్లలు ఇంటి ఆవరణ దాటడానికి కూడా ఇష్టపడని సంప్రదాయ కుటుంబం మాది. అలాంటి రోజుల్లో అన్నయ్య నరేంద్రరావు చొరవ తీసుకుని నాన్నని ఒప్పిస్తూ ఒక్కో అడుగూ ముందుకు వేయించాడు. అక్క, నేను ఎమ్ఎల్ వసంతకుమారి గారికి ఏకలవ్య శిష్యులం. ఇంట్లో రోజూ ఆమె పాటల క్యాసెట్ పెట్టుకుని సంగీత సాధన చేసేవాళ్లం. అలాంటిది ఆ గాయని ఓ రోజు రిషివ్యాలీ స్కూల్‌కి వస్తున్నట్లు సమాచారం తెలిసి అన్నయ్య మమ్మల్ని తీసుకువెళ్లి ఆమెను చూపించాడు. అప్పుడు ఆమె దగ్గర సంగీతం నేర్చుకోగలననే ఆలోచన నా ఊహకు కూడా అందలేదు. దేవుడు సంకల్పించినట్లుగా ఆమె ఓ రోజు వైద్యం కోసం మా మేనమామ క్లినిక్‌కి వచ్చారు. అప్పుడు మా మామ ఆమెను రిక్వెస్ట్ చేయడం, ఆమె వెంటనే రిషి వ్యాలీ స్కూల్‌లో చేర్పించమని చెప్పడం జరిగిపోయాయి. చేరడం వరకు సులువుగానే జరిగింది. కానీ అక్కడికి వెళ్లి రావడం చాలా కష్టమయ్యేది. వారాంతాల్లో క్లాసులు. మా ఊరి నుంచి 'అంగళ్లు' అనే ఊరి వరకు బస్‌లో వెళ్లి, అక్కడి నుంచి మూడు కిలోమీటర్లు నడిచి రిషివ్యాలీ చేరేవాళ్లం. ఆ స్కూల్‌లో తెలుగు మాస్టారు రామచంద్రరావు గారు మా దూరపుబంధువు. వారింట్లో ఉండి సంగీతం నేర్చుకోవడం, సోమవారం ఉదయాన్నే బయలుదేరి మా ఊరికి రావడం. ధర్మవరం కాలేజ్‌లో ఇంటర్ చదువు... ఈ దశలో చదువు సరిగ్గా సాగలేదు. ఇదిలా ఉండగా అక్కకు పెళ్లయి బెంగుళూరుకు వెళ్లిపోయింది. ఇక నాది ఒంటరి పోరాటమే అయింది. ఇంట్లో వాళ్లు చదువు లేదా సంగీతం ఏదో ఒకటి మానిపించాలనే ఆలోచనలోకి వచ్చేశారు. అప్పుడు నేను 'ప్రైవేట్‌గా చదువుకుంటూ సంగీతం నేర్చుకుంటాను' అని మొండిగా పట్టుపట్టాను.



ఎంఎస్ సుబ్బులక్ష్మి అవార్డు అందుకుంటున్న శైలజాపంతులు (ఫైల్ ఫొటో)

సరిగమల గ్రాఫ్

సంగీతంలో జూనియర్, సీనియర్ విద్వత్తు కోర్సు చేశాను. సంగీత సాధన కోసమే ఇంట్లో ఒక గదిని కేటాయించుకుని చాలా తీవ్రంగా సాధన చేసి గ్రాఫో టెక్నాలజీకి రూపకల్పన చేశాను. నాకు డాక్టరేట్ వచ్చింది ఈ సర్వీస్‌కే. సంగీతం నేర్చుకునే వారికి సులువుగా ఉండే విధానం అది. నా మనుమరాలు నాలుగేళ్ల 'పూర్వి' కూడా గ్రాఫ్ చూస్తూ పాడేస్తుంది. గ్రాఫో టెక్నాలజీతో సంగీత పాఠాల పుస్తకాలు రాయడం మొదలుపెట్టాను. సంగీతం కోసం తీవ్రంగా పనిచేయాలనే నిర్ణయానికి వచ్చి 2001లో ... అత్తమామల పేర్లు, తిరుమల బాలాజీ పేరు వచ్చేటట్లు శ్రీవెంకట్ మ్యూజిక్ అకాడమీ స్థాపించాను. ఒక్క స్టూడెంట్‌తో మొదలైన అకాడమీలో ఇప్పుడు మూడు వందలకు పైగా విద్యార్థులు సంగీత సాధన చేస్తున్నారు. వాళ్లకు నేర్పించడం కోసం రోజుకు ఐదారు గంటల సేపు నేను కూడా పాడతాను.

– డాక్టర్ శైలజాపంతులు,
ప్రసిద్ధగాయని, బెంగళూరు

అలా మా గురువుగారు వసంతకుమారి గారింటికి చేరాను. ఏడేళ్లు అక్కడే ఉండి గురు శుశ్రూష చేశాను. ఆమె శిష్యరికంలో సంగీత సాధన చేస్తూ ఆమె జతతో కచేరీల్లో పాల్గొంటూ, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ నుంచి తెలుగు సాహిత్యంలో పీజీ చేశాను.

వరుడి కోసం వేట

మా అన్న మద్దతు అక్కడితో ఆగిపోలేదు. నాకు వరుడిని వెతికే పనిని ఒక యజ్ఞంలా చేశాడు. నా పెళ్లి నాటికి నాన్న లేరు, బాధ్యతంతా అన్నయ్య దే. సంగీతం విలువ తెలిసిన కుటుంబం అయితేనే నా సాధన కొనసాగుతుందనే ఉద్దేశ్యంతో సంగీతం వచ్చిన వరుడి కోసం గాలించాడు. అలా... బెంగళూరులో స్థిరపడిన తెలుగు కుటుంబంలో మృదంగవాద్యకారుడికిచ్చి పెళ్లి చేశారు. మా వారు రఘుపంతులుకి సొంత వ్యాపారం ఉంది. కానీ సంగీతం పట్ల ఆయనకు అపారమైన ఇష్టం, గౌరవం. అలా పెద్ద సంగీత కుటుంబంలోకి కోడలిగా వెళ్లాను. అన్నిరకాల సౌకర్యాలూ ఉన్నప్పటికీ ముగ్గురు పిల్లల పెంపకంతో నాకు సంగీత కచేరీలకు పదేళ్లు విరామం వచ్చేసింది. అప్పుడు మావారు పిల్లల పనులకు సహాయకులను నియమించుకుని సంగీత సాధనకు వెసులుబాటు చేసుకోమని సూచించారు.

రాగాల పరిశోధన

సంగీతం ఆహ్లాదకారకం మాత్రమే కాదు, దివ్యమైన ఔషధం కూడా. ఇది నిరూపణ అయిన వాస్తవమే, కానీ ఏ రాగంతో ఏ అనారోగ్యం నుంచి సాంత్వన కలుగుతుందోనని స్వయంగా శోధించి తెలుసుకున్నాను. బీపీ, డయాబెటిస్, ఒత్తిడి, ఊపిరితిత్తుల సమస్యల నుంచి చక్కటి ఉపశమనం లభిస్తుంది. నేచర్ క్యాంపులు పెట్టి ప్రకృతి ఒడిలో రాగాలాపన చేస్తాం. మెంటల్ హెల్త్ విభాగానికి మానసిక సమస్యలకు సాంత్వన కలిగించే మ్యూజిక్ థెరపీ ప్రాజెక్టు సిద్ధం చేసిచ్చాను. ప్రఖ్యాత వాగ్గేయకారుడు పురందరదాసు చెప్పినట్లు సంగీతజ్ఞానం ప్రతి ఇంట్లో ఉండాలనేదే నా ఆకాంక్ష. సంగీతం అనే ఔషధసేవనం చేసే వాళ్లకు అనేక అనారోగ్యాలు దూరంగా ఉంటాయి. లెక్కకు మించిన అవార్డులు అందుకున్నప్పటికీ ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎంఎస్ సుబ్బులక్ష్మి అవార్డు అందుకోవడంతో నా జన్మధన్యం అయింది. సంగీతం కోసం ఇంకా ఇంకా సేవ చేయాల్సిన బాధ్యత కూడా పెరిగింది. గురుకులాన్ని ప్రారంభించాలనేది తదుపరి లక్ష్యం. నేను మొదలుపెడితే మరొకరు అందిపుచ్చుకుని కొనసాగిస్తారు'' అన్నారు శైలజాపంతులు.

– వాకా మంజులారెడ్డి
ఫొటోలు : మోర్ల అనిల్ కుమార్



అంతరా నంది



సండే సినిమా

బాల్కనీ నుంచి ఏ.ఆర్.రెహమాన్ స్టుడియో వరకూ

అంతరా నందికి పాడటం ఇష్టం. లాక్‌డౌన్‌లో ఇంటి బాల్కనీలో నిలబడి కచ్చేరీలు ఇచ్చి వాటిని రీల్స్ ద్వారా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేది. విపరీతంగా అభిమానులు ఏర్పడ్డారు. ఈ సంగతి రెహమాన్ వరకూ వెళ్లింది. రెహమాన్ ఆమెతో కొన్ని జింగిల్స్ పాడించాడు. కాని ఆ గుర్తింపు కాదు ఆమె కోరుకున్నది. ఆఖరుకు అసలైన పిలుపు వచ్చింది. మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లో పాటలు రికార్డు చేయడం ద్వారా ఆమెకు అతి పెద్ద బ్రేక్ ఇచ్చాడు రెహమాన్. కళ పట్ల నిజమైన తపన ఉంటే చేరవలసిన గమ్యానికి చేరతామని అంటోంది అంతరా.

'జల సఖినై నేనే నిలిచా నెలరాజా ఏలే ఏలేలో'... పొన్నియన్ సెల్వన్ – 1 (పి.ఎస్.1)లో ఈ పాట యూ ట్యూబ్‌లో వినండి ఆ గొంతులో స్వచ్ఛమైన నీటి ధార ఉన్నట్టుంటుంది. అంతరా నంది స్వరం అది. ఏ.ఆర్. రెహమాన్ సంగీతంలో పాడాలని ప్రతి గాయనికి ఉంటుంది. అందరికీ ఆ అవకాశం రాదు. మణిరత్నం సినిమాకు పాడాలని ప్రతి గాయనికి ఉంటుంది. అందరికీ ఆ అవకాశం రాదు. మణిరత్నం సినిమా కోసం ఏ.ఆర్. రెహమాన్ చేసిన పాటను పాడే అవకాశం రావడం? నిజంగా అదృష్టమే. అదృష్టం కంటే కూడా ప్రతిభకు ఒక పతకాన్ని ఇవ్వడం. ఆ పతకంతో ఇక లోకాన ఎక్కడైనా పాడొచ్చు. కాని ఇక్కడ వరకూ రావడానికి 23 ఏళ్ల అంతరా నందీ ఎవరినీ నమ్ముకోలేదు. తనను తాను తప్ప.

పాటను కనిపెట్టి

నాలుగేళ్ల వయసులోనే పాడటం మొదలెట్టింది అంతరా. వాళ్లది అస్సామ్. తల్లిదండ్రులిద్దరూ ఇంజనీర్లు. కోలకటా షిఫ్ట్ అయ్యారు. ఇప్పుడు పూణెలో ఉన్నారు. కోల్‌కటాలో సంగీతంలో శిక్షణ ఇప్పించారు అంతరాకు. దాంతో 9 ఏళ్ల వయసులో 'స రి గ మ ప... లిటిల్ చాంప్స్'లో పాడి టాప్ 3 స్థాయికి వచ్చింది. దాంతో పేరు వచ్చింది. సెలబ్రిటీ హోదా వచ్చింది. ఇక తనకు తిరుగులేదనుకుంది.

టీనేజ్ సమస్య

టీనేజ్ వచ్చేసరికి గొంతులో మార్పులొచ్చాయి. అంతరా పాడుతుంటే అందరూ ఆశ్చర్యంగా చూసేవారు. పాట ఏ మాత్రం శ్రావ్యంగా ఉండేది కాదు. స్నేహితులు ఆమెతో 'ఇక ఎప్పటికీ పాడకు... మీ అమ్మా నాన్నల్లా ఇంజనీరువికా' అని కూడా చెప్పేశారు. కాని అంతరా వినలేదు. పట్టుదలగా మళ్లీ సాధన చేసింది. గొంతును అదుపులోకి తెచ్చుకుంది. తన పాట కోకిల పాట అని నిరూపించుకుంది.

సోషల్ మీడియాతో

మన దగ్గర ప్రతిభ ఉన్నంత మాత్రాన మన దగ్గరకు అవకాశం రావాలని లేదు. అంతరా దగ్గర మంచి గొంతు ఉన్నా అది లోకానికి తెలిసేది ఎలా? నాకు నేను చెప్పుకుంటాను అనుకుంది అంతరా. తన చెల్లెలు అంకితాతో కలిసి 'నంది సిస్టర్స్' పేరుతో రీల్స్ మొదలెట్టింది. ఇద్దరూ కలిసి మంచి మంచి సినిమా పాటలు పాడుతూ ఇన్‌స్టా ద్వారా లక్షలాది అభిమానులను పొందారు. కేవలం సోషల్ మీడియా ద్వారానే అంతరా ప్రతిభ ఏ.ఆర్. రెహమాన్‌కు చేరింది. ఆ సమయంలో యూ ట్యూబ్‌లో వస్తున్న 'అరైవ్' అనే సింగింగ్ కాంపిటీషన్‌లో ఏఆర్ రెహమాన్ ఆమెకు అవకాశం ఇచ్చాడు. ఆమె గొంతును మెచ్చుకున్నాడు. అయితే ఆ తర్వాత అడపాదడపా ఏవైనా జింగిల్స్‌కు సినిమాతో సంబంధం లేని ప్రాజెక్ట్స్‌కు అంతరా చేత పాడించాడు. కాని ఆమె ఓర్పు, కష్టం వృథా కాలేదు. ఇన్నాళ్లకు పిఎస్–1లో మంచి హిట్ పాట ఇచ్చాడు. 'మా అమ్మా నాన్నలు నా పాట విని కన్నీళ్లు కార్చారు' అంటుంది అంతరా.

'మీ దగ్గర ప్రతిభ ఉంటే సోషల్ మీడియా ద్వారా అరిచి చెప్పండి. సిగ్గు పడకండి. మరో మార్గం లేదు' అంటుంది అంతరా. ఆమె మాట వింటే ఫలితం ఎలా ఉంటుందో ఆమే ఉదాహరణ.

హెల్త్

యూరిక్ యాసిడ్ మీద ఓ కన్నేయండి!



శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ... తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నది చాలామందికి తెలిసిన విషయమే. ఇలా వచ్చే కీళ్లనొప్పుల్ని 'గౌట్' అని పేర్కొంటారు. ఈ గౌట్ మీద చాలామందికి అవగాహన ఉంటుంది. కానీ యూరిక్ యాసిడ్ పెరగడం మరికొన్ని అనర్థాలకు దారితీస్తుందనీ, ఆ సమస్యలు చాలా మందికి పెద్దగా తెలియవని అంటున్నారు డాక్టర్లు. ఇలా యూరిక్ యాసిడ్ పెరగడం అన్నది గుండె, మూత్రపిండాలు, కాలేయం లాంటి కీలక అవయవాలపై దుష్ప్రభావం చూపుతుందనీ, కాబట్టి వాటి విషయంలోనూ అవగాహన అవసరమని చెబుతున్నారు.

మనం అనేక రకాల ఆహారాలు తీసుకుంటూ ఉంటాం. అందులో మాంసకృత్తులు (ప్రోటీన్లు) ఎంతో అవసరం. మనం తీసుకునే ఆహారాలు జీర్ణమయ్యే సమయంలో కొన్ని వ్యర్థాలూ విడుదలవుతాయి. వాటిని బయటకు పంపే బాధ్యత మూత్రపిండాలు నిర్వహిస్తాయి. ఒకవేళ ఆ బాధ్యతను అవి సరిగా నిర్వహించలేకపోతే రక్తంలో 'యూరిక్ యాసిడ్' మోతాదులు పెరుగుతాయి. ఇలా పెరిగాయంటే ఆరోగ్య సమస్యలు తప్పవు. ఆరోగ్యకరమైన వ్యక్తుల్లో యూరిక్ యాసిడ్ ప్రమాణాలు 3.5 నుంచి 7.2 ఉండాలి. స్త్రీల విషయంలోనైతే గరిష్ఠ మోతాదు 6.2 వరకే ఉండాలి. ఈ మోతాదులు మించితే కిడ్నీలపై దుష్ప్రభావాలు, గాల్ బ్లాడర్‌లో రాళ్లు వంటి అనర్థాలు చోటు చేసుకుంటాయి. ఇవి కొన్ని లక్షణాల రూపంలో వ్యక్తమవుతాయి.

చికిత్స: ఈ సమస్యకు అందించే చికిత్స కొంత తేలికైనదే. ఓ చిన్న రక్తపరీక్ష ద్వారా రక్తంలో పెరిగిన యూరిక్ యాసిడ్ మోతాదులను తేలిగ్గా గుర్తించవచ్చు. ఒకవేళ ఆ మోతాదు పెరిగితే, దాన్ని సరిచేసేందుకు డాక్టర్లు నోటి ద్వారా తీసుకునే మందులు సూచిస్తారు. వాటిని వాడుతూ, మరోసారి మోతాదులను పరీక్షించి, అవి అదుపులోకి వస్తే, మందుల్ని ఆపేయవచ్చు. అయితే పుట్టుకతో వచ్చే ఎంజైమ్ లోపం కారణంగా ఈ సమస్య వస్తే... ఇలాంటి వారు తమ జీవితాంతం మందులు వాడాల్సి ఉంటుంది.

లక్షణాలు:
- ఒళ్లునొప్పులు
- తేలికపాటి జ్వరం
- పిక్కల్లో నొప్పులు
- పాదాలు, మోకాళ్లలో నొప్పులు

ముప్పు ఎవరెవరిలో ఎక్కువ...?

యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగే అవకాశాలు కొందరిలో మరీ ఎక్కువ. వారెవరంటే...
- మద్యం తీసుకునేవారు
- మధుమేహం (డయాబెటిస్)తో బాధపడేవారు
- అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారు
- రక్తాన్ని పలుచబార్చే మందులు వాడేవారిలో... ముప్పు ఎక్కువ.

మోతాదులు పెరిగితే కీలక అవయవాలపై దుష్ప్రభావం

యూరిక్ యాసిడ్ మోతాదు పెరుగుదల దేహంలో ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్‌ను సృష్టించి, అన్ని అవయవాలనూ ప్రభావితం చేయగలదు. అలాంటప్పుడు చిన్న చిన్న సమస్యలే కాకుండా కొన్ని సందర్భాల్లో తీవ్ర రుగ్మతలూ తలెత్తుతాయి. మరీ ముఖ్యంగా యూరిక్ యాసిడ్ పెరుగుదలకూ, మూత్రపిండాల సమస్యకూ సంబంధం ఉంటుంది. రక్తంలో ఉండే యూరిక్ యాసిడ్ మోతాదు పెరిగితే, తొలుత స్ఫటికాల్లా మారి, తర్వాత రాళ్ల రూపం దాల్చేందుకు అవకాశం ఉంది. ఏ అవయవంలో ఈ యాసిడ్ ఎక్కువగా చేరుకుంటే, అది తీవ్రంగా ప్రభావితమవుతుంది. యూరిక్ యాసిడ్ పెరుగుదల ప్రభావం గుండె మీద కూడా పడే అవకాశం లేకపోలేదు. అలాగే మూత్రపిండాల పనితీరు, కాలేయం, గాల్ బ్లాడర్ పనితీరు కూడా దెబ్బతినవచ్చు. కీళ్లతోపాటు మన కండరాలు, ఎముకల (మస్క్యులో–స్కెలెటల్) వ్యవస్థ ప్రభావితం కావచ్చు. అలాగే కొంతమందిలో ఇలా పెరిగే యూరిక్ యాసిడ్ మోతాదు మధుమేహానికి కూడా దారితీయవచ్చు.

కారణాలు: రక్తంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరగడానికి అనేక అంశాలు దోహదపడతాయి. చాలా అరుదుగా కొందరిలో పుట్టుకతో వచ్చే ఎంజైమ్ లోపాల కారణంగా కూడా అవి పెరగవచ్చు. ఇది నివారించలేని సమస్య. ఇక నివారించగలిగే కొన్ని కారణాలూ ఉంటాయి. అవి...

- **నీళ్లు :** కొంతమంది చాలా తక్కువ నీళ్లు తాగుతుంటారు. రోజూ సరిపడా నీరు తాగనివారిలో యూరిక్ యాసిడ్ పెరిగిపోయే అవకాశముంది.
- **హై ప్రోటీన్ ఆహారం :** మన దేహ నిర్వహణకు ప్రోటీన్లు చాలా అవసరం. కానీ కొంతమంది చాలా ఎక్కువగా ప్రోటీన్ డైట్... అందునా రోజూ వేటమాంసాల (రెడ్ మీట్) వంటివి తీసుకునేవారిలో ఈ ముప్పు మరింత ఎక్కువ.
- **మూత్రపిండాల సమస్య :** కిడ్నీలు తమ పూర్తి సామర్థ్యంతో పని చేయని సందర్భాల్లోనూ యూరిక్ యాసిడ్ మోతాదులు పెరగవచ్చు.




- **గుండె జబ్బుకు మందులు వాడటం :** ఈ సమస్య కోసం మందులు వాడేవారిలో... వాటి దుష్ప్రభావాల (సైడ్ ఎఫెక్ట్స్) కారణంగా ఈ సమస్య కనిపించే అవకాశముంది.
- **క్యాన్సర్లు :** కొన్ని రకాల క్యాన్సర్లు సోకినప్పుడు ఈ సమస్య కనిపించవచ్చు.

తమకు తామే గ్రహించేందుకు అవకాశం...

ఇక్కడ పేర్కొన్న కారణాలు గలవారు, ముప్పు ఉన్నవారిలో సమస్య పెరిగే అవకాశమున్నందున, వాళ్లలో ఒళ్లునొప్పులు, జ్వరం, కీళ్లనొప్పులు కనిపించినప్పుడు... దానికి యూరిక్ యాసిడ్ కారణం కావచ్చేమో అని అనుమానించి, జాగ్రత్తగా గమనించుకోవాలి. డయాబెటిస్‌ను, హైబీపీని అదుపు చేసే మందులు సక్రమంగా వాడుతున్నప్పటికీ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే, తగిన పరీక్షలు చేయించి, వాటి మోతాదు పెంచుకోవాల్సిన (డోస్ అడ్జస్ట్ చేసుకోవాల్సిన) అవసరముందేమో చూడాలి. మద్యపానం తర్వాత కీళ్లనొప్పులు తరచూ కనిపిస్తుంటే... ఆ అలవాటుకు దూరంగా ఉండాలి. అలాగే రక్తాన్ని పలుచబార్చే 'ఎకోస్ప్రిన్' వంటి మందుల వాడకం తర్వాత ఈ సమస్య కనిపిస్తే, తమ డాక్టర్‌తో చర్చించి, ప్రత్యామ్నాయ మందులు వాడుకోవాలి. ఏ కారణమూ లేకుండా లక్షణాలు కనిపిస్తుంటే, రోజూ తాగే నీళ్ల మోతాదు పెంచి చూడాలి. మాంసకృత్తులు మరింత ఎక్కువగా తీసుకుంటున్నారేమో గమనించుకోవాలి. ఇలా ఎవరికి వారే కారణాలు గ్రహించి, కొంతమేరకు జాగ్రత్తపడేందుకు అవకాశం ఉంది.

ప్రత్యామ్నాయాలు ప్రయత్నించాలి... యూరిక్ యాసిడ్ పెరుగుదల ఎకోస్ప్రిన్ మందులు వాడకం వల్ల జరుగుతుందని గ్రహిస్తే... అప్పుడా మందులకు ప్రత్యామ్నాయాలను ; అలాగే తీసుకునే ఆహారంలో ప్రోటీన్ డైట్ ఎక్కువగా ఉండటం వల్ల అని తెలిస్తే... అప్పుడు మాంసకృత్తుల కోసం పాలు, గుడ్లు, అవకాడో వంటి తేలికపాటి ప్రత్యామ్నాయ ప్రోటీన్ వనరులను ప్రయత్నించవచ్చు.





డాక్టర్ రాజేశ్ ఉక్కాల
సీనియర్ కన్సల్టెంట్
జనరల్ ఫిజీషియన్

3డీ మామోగ్రామ్ (టోమోసింథసిస్)

బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల్లో సందేహాలకు చెక్

మనలో చాలామందికి హెల్త్ చెకప్స్ చేయించుకోవాలంటేనే భయం. ఎక్కడ ఆ రిపోర్ట్‌లలో తప్పుడు రిజల్ట్స్ వచ్చి అనవసర భయాలకు గురిచేస్తాయేమోనని ఓ ఆందోళన. అంతేకాకుండా ఏ రెండు లాబ్స్‌లోనూ ఒకేలాంటి రిపోర్ట్స్ రావనే అభిప్రాయం మరింత ఎక్కువ అనుమానాలకు తావిస్తుంటుంది.

టెస్ట్ చేయించుకునేటప్పుడు మంచి ప్రమాణాలతో కూడిన అధునాతన ల్యాబ్‌ను ఎంపిక చేసుకోవడమే కాకుండా, వారు నిర్ధారణ చేసే పద్ధతులను కూడా తెలుసుకుంటే ఈ తేడాలు అంతగా ఉండకపోవచ్చు. ఇక మరీ ముఖ్యంగా క్యాన్సర్‌ను తొలిదశలోనే పసిగట్టే స్క్రీనింగ్ టెస్ట్‌లంటే మనలో చాలామందికి భయం, అనుమానం.



నేటి స్త్రీని ఎక్కువగా బాధిస్తున్న రొమ్ముక్యాన్సర్‌ను ముందే పసిగట్టడానికి స్క్రీనింగ్ టెస్టుల్లో ఎన్నో ఆధునికతలు చోటు చేసుకున్నాయి. వీటిలో ఖచ్చితత్వం మరింతగా పెరిగింది. కాబట్టి స్త్రీలు అనవసర భయాందోళనకు గురికావాల్సిన అవసరం అస్సలు లేదు.

రొమ్ముక్యాన్సర్ నిర్ధారణ పరీక్షల్లో... సాంకేతిక విప్లవం... టోమోసింథసిస్ 3డి మామోగ్రఫీ రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలోనే పసిగడితే కణితి వరకు మాత్రమే తొలగించగలిగే లంపెక్టమీతో పూర్తిగా నయం చేయడం సాధ్యమే. రొమ్ములను స్వయంగా పరీక్షించుకోవడంతో పాటు డాక్టర్ సలహా మేరకు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం మంచిది. వాటిల్లో ఇప్పటివరకు ఉన్న 2డి డిజిటల్ మామోగ్రామ్ స్థానంలో ఇప్పుడు 3డి మామోగ్రామ్ అందుబాటులోకి రావడం స్త్రీలకు ఒక వరం అనేది నిస్సందేహం.

2డి మామోగ్రామ్ వర్సెస్ 3డి మామోగ్రామ్...

- 3డి మామోగ్రామ్‌లో రొమ్ముక్యాన్సర్ నిర్ధారణ... 2డి మామోగ్రామ్‌తో పోలిస్తే 40% మరింత ఖచ్చితంగా జరుగుతుంది
- క్యాన్సర్ కాని కణుతులను క్యాన్సర్‌గా చూపించడం, క్యాన్సర్ కణుతులను పసిగట్టలేకపోవడం 3డి మామోగ్రామ్‌లో జరగవు
- 2డి మామోగ్రామ్‌తో పోలిస్తే ఫాల్స్ నెగెటివ్, పాజిటివ్‌లకు అవకాశం తక్కువ
- 2డి మామోగ్రామ్ రొమ్ము పై నుంచి / పక్క నుంచి పరీక్షిస్తే... 3డి మామోగ్రామ్‌లో రొమ్మును పుస్తకంలోని పేజీల మాదిరిగా ఒక మిల్లీమీటరు స్లైస్‌గా విభజించి, పరిశీలించి ఇమేజీలు పంపుతుంది
- 2డి లో మామూలు కణితి వెనక ఉండే క్యాన్సర్ కణితిని పసిగట్టలేకపోవచ్చు. కానీ 3డి మామోగ్రామ్‌లో అలాంటి పొరపాట్లకు తావు లేదు
- రొమ్ము కణజాలం గట్టిగా (డెన్స్‌గా) ఉన్నవారికి, చిన్నవయసు స్త్రీలకు 3డి మామోగ్రామ్‌తో నిర్ధారణ సాధ్యం. 2డి లో 40 ఏళ్లు పైబడిన స్త్రీలను మాత్రమే పరీక్షించగలం
- 3డి మామోగ్రామ్ ఏ వయసు స్త్రీలైనా చేయించుకోవచ్చు. రేడియేషన్ కూడా చాలా తక్కువ
- 3డి మామోగ్రామ్ యూఎస్ఎఫ్‌డిఏ ఆమోదం పొందింది
- క్యాన్సర్ కణితిని మామూలు కణితిగా చూపించడం... దాంతో రొమ్ముక్యాన్సర్ లేటు దశకు చేరుకోవడం; మామూలు కణితిని క్యాన్సర్‌గా చూపించడం... దాంతో బయాప్సీ చేయాల్సిరావడం, ఆందోళన–అనుమానం ఎక్కువకావడం లాంటి సందర్భాలు 3డి మామోగ్రామ్‌లో గణనీయంగా తగ్గుతాయి
- క్యాన్సర్ నిర్ధారణ ఖచ్చితంగా జరగడం వల్ల 2డి మామోగ్రామ్‌తో పోలిస్తే 3డి మామోగ్రామ్‌లో బయాప్సీ చేయాల్సిన సందర్భాలు గణనీయంగా తగ్గుతాయి
- స్క్రీనింగ్ టెస్ట్ సమయం 2డి మామోగ్రామ్ కంటే... 3డిలో కొంచెం ఎక్కువ
- రొమ్ముని నొక్కి (కంప్రెస్) పరీక్షించాల్సిన అవసరం లేదు కాబట్టి 2డి మామోగ్రామ్‌లోలా స్త్రీలకు అసౌకర్యం, నొప్పి వంటివి 3డి మామోగ్రామ్‌లో ఉండవు.

ఎవరికి అవసరం ఈ 3డి మామోగ్రామ్ (టోమోసింథసిస్)

రొమ్ములో కణితి చేతికి తగలడం, చనుమొన, రొమ్ముసైజు, చర్మంలో మార్పులు, రొమ్ముమీద నయం కాని పుండు, చనుమొన నుంచి రక్తం కారడం వంటి లక్షణాలు కనిపించేసరికి రొమ్ముక్యాన్సర్ లేటు దశకు చేరుతుందని అర్థం. ఎలాంటి లక్షణాలు కనిపించినా, కనిపించకపోయినా, రిస్క్‌ఫ్యాక్టర్స్ ఉన్నా, లేకపోయినా ప్రతి స్త్రీ 40 ఏళ్లు పైబడ్డాక పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. అందునా... ● అవివాహిత మహిళలు, పిల్లలు కలగని స్త్రీలు ● దీర్ఘకాలం పాటు సంతానలేమికి మందులు వాడినవారు ● తల్లిపాలు ఇవ్వని స్త్రీలు ● పదేళ్లలోపు రజస్వల అయినవారు ● యాభైఏదేళ్ల తర్వాత కూడా నెలసర్లు వచ్చేవారు ● దీర్ఘకాలం పాటు హార్మోన్ల మీద ప్రభావం చూపే మందులు వాడినవారు ● గర్భాశయం, అండాశయాల క్యాన్సర్ ట్రీట్‌మెంట్ తీసుకున్న స్త్రీలు ● స్మోకింగ్, ఆల్కహాల్ అలవాట్లు ఉన్నవారు ● సాధారణ మహిళలతో పోలిస్తే... దగ్గర బంధువులు, రక్తసంబంధీకుల్లో బ్రెస్ట్‌క్యాన్సర్ ఉన్న స్త్రీలలో ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ కాబట్టి డాక్టర్ సలహా మేరకు వీరు ముందుగానే స్క్రీనింగ్ టెస్ట్‌లు చేయించుకుంటే మంచిది. తమకు ఎలాంటి లక్షణాలూ, ఇబ్బందీ లేవు కాబట్టి ఎక్కడో టెస్ట్‌లో తప్పుడు నిర్ధారణ జరిగి తమలో అనవసర ఆందోళన కలుగుతుందేమో అని భయపడి స్క్రీనింగ్ టెస్ట్‌లకు దూరంగా ఉండే మహిళలకు ఖచ్చితమైన రిపోర్టును ఇచ్చే 3డి మామోగ్రామ్ ఓ మంచి ప్రత్యామ్నాయం.



డా. సీహెచ్. మోహన వంశీ, చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్. ఫోన్ నంబరు 98490 22121